గరికపాటి ముక్తకాలు

రచన

గరికపాటి

నవరత్న బుక్ సెంటర్
ఏలూరు రోడ్ * విజయవాడ-2.

ప్రథమ ముద్రణ : ఏప్రిల్ 70

వెల: 11-00

ముద్రణ :

గ్రామ స్వరాజ్య, విజయవాడ-2

చాకలి తిమ్మడు

[బుర్రమీసాలు - గిరజాల జుట్టుమీద తలగుడ్డ - మెడలో కంటె - చేతుల బన్నీను - ఎగదోసిన పంచకట్టు - భుజమ్మీద వేళ్లాడుతున్న చిన్న మూట - తిమ్మడు ఆలంకరణలు - వెక్కి వెక్కి ఏడుస్తూ... అయోధ్యానగరంలో రామచంద్రుని అంతఃపురద్వారముదాకా వచ్చాడు ... ముక్కు చీదేశాడు]

తిమ్మడు :- తల్లిలాంటి సీతమ్మోరు - ప్రజల్ని కన్న బిడ్డలకన్నా ప్రేమగా చూసే మహాపతివ్రత... సీతమ్మోరు - ఎల్లిపోయారు ... అన్యాయం వుత్త అన్యాయం - నువ్వేడయ్యా నన్నడడానికి? [ముక్కు చీదేస్తూ కొంచం లోపలకు వెళ్ళాడు] పాపం...నిండు చూలాలు — ఇయ్యాలలో రేపో

చాకలి తిమ్మడు

[బుర్రమీసాలు - గిరజాల జుట్టుమీద తలగుడ్డ - మెడలో కంటె - చేతుల బన్నీను - ఎగదోసిన పంచకట్టు - భుజమ్మీద వేల్రాడుతున్న చిన్న మూట - తిమ్మడు అలంకరణాలు - వెక్కి వెక్కి ఏడుస్తూ... అయోధ్యానగరంలో రామచంద్రుని అంతఃపుర ద్వారముదాకా వచ్చాడు ... ముక్కు చీదేశాడు]

తిమ్మడు :- తల్లిలాంటి సీతమ్మోరు - ప్రజల్ని కన్న బిడ్డలకన్నా ప్రేమగా చూసే మహా పతివ్రత... సీతమ్మోరు - ఎల్లిపోయారు ... అన్యాయం పుత్త అన్యాయం - సువ్వోడయ్యా నన్నాపడానికి ? [ముక్కు చీదేస్తూ కొంచం లోపలకు వెళ్ళాడు] పాపం... నిండు చూలాలు - ఇయ్యాల్లో రేపో

వండంటి బిడ్డలికనే కన్నతల్లి సీతమ్మను... కారడవు కంపి... సంపిచటం ... పాపం గదటయ్యా? మహాపాపం! అహా! వుండవయ్యా సెబుతాను చాకలి తిమ్మణ్ని... ఎరుగరా యేటి? గొప్పోరి మురికిని కడిగేవాణ్ని! గుడ్డలు పట్టలా? ఆహా. యాదకంటా వేంది నోకయా? రామయ్య తండ్రి కాడికే- ఎందు కంటా...? ఒరిసీతల్లి సిగతరగా! తెలుసుకుంటే... కడుపు తరుక్కుపోతావుంది గదాంట - అన్యాయమయ్యా! అన్యాయం. అంటే ఆమాయిన అమ్మగోరిని అడివికిపంపెయ్యటమే నాంట రాజనీతి? మంచీ సెబ్బర సూడకుండా ... పాపం పున్నెం యిచారించకుండా సంపెయ్యడమేనాంట. రాజాలు చేసేదని? అందుకే ... పోతున్నా ... రామయ్య తండ్రి కాడికి. అడిగేత్తానో- కొరిగేత్తానో... ఇంటావుగా... [కొంత దూరం వెళ్ళి, భవనమంతా పరికించి చూస్తాడు]

తల్లిముండమొయ్యా! నోకయా? రాజభవనాలు ఆకాశం మటుకు పెరిగాయిగాని. బుద్ధులు ఎదగలేదయ్యా! అసలీ గోడల్లో కూకున్న ప్రతి యిటికీ బిళ్ళకూ. సీతమ్మోరి బతుకు తెలుసయ్యా! ఆ తల్లి కన్నీటికతలు ఎరిగిన యిటికలు... కన్నీళ్ళెట్లు కున్నాయ్ నోకయా! ఊకొండర్రా! వూకొండి - అగ్గదేవతతో వచ్చినకావు; వూకోమంటే- వూకోరు. గోడలూ యేడిసి- గోపురాలు యేడిసి - పసువులూ యేడిసి - వచ్చె

జాతులూ యేడిసి- వస్తున్నా యేడిపిత్తున్నారుగందా! కాళ్ళాటం లేదు. కడుపు సెఱ్ఱువైపోతంది. వూరుకోండరా! ఏడుస్తూ ముక్కు చీదేశాడు. గడ్డంతో తుడుచుకున్నాడు] అరవరే... మీరూ యేడుత్తున్నారా? సెట్టుసీమలూ - వూలూ పుట్రా మాతల్లి కోసం బెంగెట్టుకుంటే మారాజుకి మటుకు సీమకుట్టినంత బాధ లేకపోయె నే- ఇద్దూరంగాపోతే- యింత దారుణానికి వూనుకున్న ఆ పెద్ద మడిసికి జాలిమటుకుంటదా యేటి? [ముందుకు వెళ్ళాడు]

ఆయ్ బాబోయ్! రామయ్యతండ్రి చూస్తున్నాడు. తల పట్టుకొని... కాళ్ళా సేతులూ ముడేసుకుని చూస్తున్నాడు- దండాలు బాబయ్యా! [చేతులు జోడించాడు. యెదుటపడి నా పేరు తిమ్మడు బాబయ్యా! నేనేం ఎర్రిరావుణిగాను. ఏలుకోటానికి అన్న తిమ్మణ్ణి బాబయ్యా! తప్పయిపోయింది. (చెంపలేసుకున్నాడు) ఓ మాట అడిగిపోదామని వచ్చాను. అసలా మహాతల్లి చేసిన తప్పేంటో... యిని పోదామని వచ్చాను బాబయ్యా! తమరు శాంతమూరితులు- అవతార పురుషులు - తండ్రిమాట పాటించటానికి, పద్దాలుగేళ్ళు అరణ్యవాసంలో ఉండారుగందా! తొందరపడ్డారండి బాబూ! ఆమాట అనమాకండి. కడుపు మండిపోతుంది- ఎందుకంటా

ఏంది రామయ్యతండ్రీ? తాళిగట్టారుగందా! కలంబాలు పోశారుగందా! అత్తోరింటో తిని కూకోవలసిన సీతమ్మోరు మీతో బాటు. పద్నాలుగేళ్ళు అడవుల్లో గడపాల్సిన కర్మేంది బాబూ? అనువంటి మంచిమడిసిని అనుమానించటానికి మన సెట్టాఒప్పింది రాబూ? అవమానం మొయ్యలేక నేగంద. అగ్గిలో దూకి. ది. మొణుసుకుదుటపళ్ళేదా బాబూ?నిప్పవంటి సీతమ్మోరి మీన సీలాపనిందలు మోపితే కట్టాలు తప్పవు. బాబయ్యా!

ఏం శేత్తారు? పేణం తీత్తారు. అంతేగా మావని? ఆడేగా తవరికి తెలిసినవని? ఆసత్తే పిచ్చి జనమంతా రావుడు దేవుడంటున్నారుగాని. బాబూ అనువంటి మంచిబుద్ధులు తవరికి మచ్చుకైనా లెవ్వేంది బాబూ? సల్లకొచ్చి ముంత దాచేయవ్వారం... ఈ తిమ్మడికి గిట్టదు. రామయ్యతండ్రీ! మంచిగానీ...సెడుగానీ... మొఖాన పగలగొట్టటమే నాకు తెలుసు- యదవనాయాళ్ళంతా రాంరాజ్యం అంటన్నారు గానీ కాదు బాబూ ఇది. రావణరాజ్యం కానే కాదు. [ఎవరో కొట్టినట్లు, బాధగా చెంపచేత్తో బట్టుకుని "అబ్బా!" అని కేక బెట్టాడు.

కొట్టారా బాబయ్యా! నిజం మాట్లాడినందుకు నిట్టారం

నా సెంపమీద అంటుకుంటదని నాకు ముందే తెలును. రామయ్య తండ్రీ! కొట్టండి. ఇదిగో రెండో దంప సూత్తారేం? ఏదో గొప్పోరనీ... బిడాబిక్కి జనాన్ని తండ్రిలా సూత్తారనీ... ఇంతకాలం మీ తప్పులన్నీ యీ గుప్పెట్లో కప్పెట్టి వుంచానుగా బాబూ! యెందుకు సెయ్యాలేదంటే? ఒకటా? రెండా? వందా? లెక్కెయ్యటానికి! అవును రామయ్య తండ్రీ! జాతి తక్కువే - అందుకని... మన రాజ్జంలో ఎవుడూ నిజం మాట్లాడకూడదాంట? అసలు నిజం మాట్లాడకపోతే మడిసి బతుకేందుకు బాబయ్యా! తగలెయ్యటానికి కాపోతే? [చంకన వున్న మూట కింద పెట్టాడు. మరోసారి తలగుడ్డ సరిగా చుట్టి. మీసాలు సవరించుకున్నాడు] ఇయ్యాల పత్తేకంగా మీ యెవ్వారం తేల్చటానికే పనిగట్టుకుని వచ్చాను బాబయ్యా!

మనలో మనమాట సీతమ్మోరు చేసిన తప్పేంటి బాబూ? రావణాసురుడెత్తుకెళ్ళాడనీ రాసి రంపాన పెడితే... అగ్గిలో దూకి పతిత్తనం రుజువు సేసుకుందే మహాతల్లి- మల్లా అనుమానం యెందుకొచ్చింది బాబూ "అవిగోరిమీన" అకరకే... ఆడసంటే ఎంత అలుసైపోయింది? ఎంతపలచనైపోయ్యారి? మొగుడైపోయ్యారు గనక తపంచు బెట్టిన ఆరళ్ళన్నీ పడ్డవిగానీ... ఇంకో తల్లయితే మరాన్నైసా కూడా

కాపరం సెయ్యాదుబాబూ యినువంటే మొగోళ్ళతో అమ్మ తవంర్ని కట్టుకున్నాక జానకమ్మ ఏం సుఖపడ్డది సెప్పండి? తప్పులు సెయ్యటం సాజమే రావయ్య తండ్రీ! దాన్ని దిద్దుకుని. తోణుకూ బెణుకూ లేకుండా కాపరం నెట్టుకెత్తానే మడిసి బాబూ! ఆ మడిసిలోనే మహాత్ముటని, బాబూ! ఆ మడిసే ఎదుగుతాడు బాబూ! ఆకాశంలో ఎలుగుతాడు.

భరతయ్యగోంకి...కట్టం గడతన్నారని తెలిసి - కన్నీళ్ళెట్టుకోలేదా తవంరు? పద్దాలుగేళ్ళు రాజ్జం తమ్ముడయ్య సేతిలో వుంటే...కల్లా మీనేతి కొత్తకోరాదోనని... బెంగట్టుకోలేదా? కనోస్సరి కూడా అలిగి - అరిణ్యం ఎల్లామగానీ.. కన్నయ్యమాట కాపాట్టానికెల్లారంట? మాటలురాటం లేదుగా బాబూ! సవతల్లి కొడుకు...రాజై పోతన్నాడని - యీసుతో... కసూయతో మరిసిపోతానికి ... మత్తుపానీయాలు తాగితాగి ... మంచితనం మరిచి పోయ్యారుగా బాబూ! నిను లేపోతే...ముద్దెత్తారా? అవులూ - దూడవి పండులూ - జింకలూ - లేడిపిల్లలూ - బతికాయా బాబూ మీబాణాల తాకిడికి? వద్దన్నా...కద్దన్నా యినిపించుకోకుండ...పాపం.. నీకమ్మోరికి తింసించ లేదా కాలినముక్కలు? మాట్టాడరేంబాబూ? ఇయ్యన్ని అబద్దాలేనా?

కట్టుకున్న నేరానికి...నారచీరలే కట్టుకుని...నానా అగ చాట్లుపడింది - చిత్రకూటపర్వతం కాడికి ... పాదుకలకోసం భరతయ్యొత్తే...ఏమన్నారు? పాదుకలకోసం ... ఇక్కడి దాకా వచ్చావా తమ్ముడూ! అక్కడే అడిగితే...పాదుకల తోబాటు - ప్రాణసఖి...సీతను గూడ యిచ్చి వుందును. అన్లేదా రామయ్యతండ్రీ! [మళ్ళీ బొంగ చేత్తో పట్టుకున్నాడు అశ్రుపూరిత నయనాలతో]

రామయ్యతండ్రీ! తమరు నన్ను సెంకమీనే కొట్ట గలిగారు...కాని...ఆయేల...సీతమ్మ... మీగుండెలమీన కొట్టిందిగా బాబూ ఒక్కమాటతో! గుదిగుచ్చుతు లేదా మీకు? తమరు మగయేశంలోవున్న ఆడమనిసి" అని...ఆతల్లి కోపగించుకోలేదా!" చిన్నమాటలు వినేసెడ్డ అలవాటు తమరికి సిన్నప్పట్నుంచీ వుండనే వుంది...సెట్టుసాటున దాగి...వాలిని సంపారు. ఇశ్వామిత్రుడు యాగ్గం కాపాడ్డానికి ఎంతమందినో హాత్తెచేశారు - ఇంకెంత మందినో మట్టుబెట్టా రుగా...మాట్టాడితే..."దుష్టశిక్షణ- శిష్టరచ్చణ" అంటారు- ఆ రొంటికోసం పెణాంతియ్యాల రామయ్యతండ్రీ! మాత్తులేదాంట? [సెత్తిమీద కరచేత్తో బాదుకున్నాడు] నా తెలివి మండిపోను...తమరికాడ మాత్ గసక వుంటే...

సీతమ్మ జాడకోసం...హనుమంతుణ్ని ఎందుకు పంపుతారు?
ఆవేంగోరు ఎల్లినదారే తెలవకపాయె - తెచ్చుకునేదారి
తెలకపాయె...తవరి మాత్తు యింకేంది బాబా?

అదికాదుబాబూ! నావుద్దేశం అదికాదు...అపమా
నించటానికి అయితే...పేణాలెందుకు తీత్తాను రామయ్య
బాబూ! కావాలంటే తీసుకోండి — కాని...బాబూ! మా
తల్లి సీతమ్మను మల్లా యింటికి తీసుకురండయ్యా! జానకమ్మ
కంటినీరుకు... ఈగడ్డ తడిత్తే కరిగి ... వొయ్యాలై పోద్ది
బాబూ! రొండుగా చీలిపోద్ది - ఆయమ్మ కడుపుమంట
రగిలితే...పట్టణమంతా అంటుకుంటది రామయ్యతండ్రీ!

"ఏమన్నారు? ఆతల్లి తప్పుచేసిందా? సాజా-కి
దేవమ్మా నిప్పుగుండా బాబూ! నిండు చూలాలు విరా
సిలాపనిందలు మోపటం...నిజంగా పాపం బాబూ! ఆదే
మన రాజ్యానికి శాపం...అన్నాను బాబూ! అన్నాను- అంత
మాత్రాన ఇటాంటి సెట్టచ్యుటమేనా? నాయాన్యాయాలు
సూడక్కర్లేదా? మంచో - సెడ్డో యిసక్కర్లేదా? ఆడది
గందాని...అలుసుగా పడుంది గంవాని ... నేరంమోపు

తారా? నన్ను సీలెట్టాలంటే కొట్టేయ్యండి. చంపేతే... వూళ్ళోంచి దూరంగా తరిమెయ్యండి. కాని... కాని... తి మ్మను సంపకండి బాబూ! సంపితే పున్నామనరకం తప్పదు రావయ్యతండ్రీ! తప్పక తప్పదు.

సెబుతాను రావయ్యా బాబూ! ఎందుకన్నానో యివ రంగా సెబుతాను. ఆయేల... పూరంతా పండగ నూ ఆడ దానికీ నాకూ మటుకు తగాదా. తమరిక్కీ తెలుసుగా బాబూ" మాలచ్చిమి. దాన్ని ఎంత ప్రేమగా కట్టుకున్నానో ఎరికేగా బాబూ నగరానికి? ఒకరిమీన ఒకరికి మనసు కరిగింది మోజా పెరిగింది. సరేనంటే సరే అనుకు న్నాం. కాని... మానయ్య ఇదే బాబూ. మాలచ్చిమి. అయ్యో. మూడేళ్ళు ముల్లెనూపంటే... పిల్లలయ్యాలని పట్టుబడితే తల తాకట్టుబెట్టి తాళిగట్టి ఆలినే చేసుకున్నాను. రావయ్య తండ్రీ! మాలచ్చిమికి ఏమవసేదో తెలుసా బాబూ? "ఒరే తిమ్మయ్య మాంవా! నువ్వెందుకే ఇల్లు మూకరా! ఎత్తే సెంపం కూడా పడలి వుండబుద్దేవ్వదు. నిద్దరట్టదు ముద్దెత్త బుద్ది కాదు. ఎల్ల మాకరా" అయ్యో యేడిసేది బాబయ్యా మాలచ్చిమి! అనువంటి మాలచ్చిమికి మొగుడు మారింది. పక్కింటి పోలిగాడితో పరాశకాలకు దిగింది. ఆయేలరేత్తిరి. మాం

చ్చివీ ఆడి గుడిసిలో దూరింది. బాబయ్యా! రెండు కళ్ళతో చూశాను.–గుండె కెలికినట్లు కడుపు రెండుగా చీలినట్టు..." ఒసెయ్ మాలచ్చివీఁ! రాయే బేటికి... బేటికి రాయే... నాబతుకు బజారున పడకముందే... బేటికి రాయే" అని పెద్దగా అరవలేక...అరిస్తే పలుగురూ యినుకుంటారనీ. నాలో నేను...కుళ్ళి కుళ్ళి ఏడిశాను, బాబూ! "నన్ను అన్నాయం సెయ్యమాకే - నా గొంతుకొయ్యమాకే...నా బతుకిట్టా యెడారిసెయ్యమాకే" అని బతిమాలుకున్నాను బాబూ! కాని... అదేవన్నదో ఎరికేనా రామయ్య తండ్రీ! [రాలడానికి సిద్ధమైన కన్నీళ్ళు... తుడుచుకున్నాడు–గద్గద కంఠంతో నిట్టూర్పు విడిచాడు.]

"సివరాకర ఆజా తగ్గింది మావాఁ! కొన్నాళ్ళపాటు సుఖపడి పోన్. చూసీ చూడనట్టే వూరుకో, అంది అంతే బాబూ! ఒగ్గేశాను. మాలచ్చివిఁ సుఖవేఁ మహాభాగ్గెం అను కుని– గుండెల్లో సితుకు పేరుసుకుని అగ్గిరగిలించుకుని నిలువునా కాలిపోతూ. పేణంతోవున్న శవంలాగ బతుకును యీడూ త్తున్నాను. రామయ్య తండ్రీ! వలవలా యేడుత్తున్నాను కూడా.

కాని... బాబూ! సాటుమాటుగా సాగే మాలచ్చివిఁ ప్రేమఁ కలాపం... బేటికడిపోయింది. పోలిగాడు దాన్ని తప్పకెల్లాడు అంతే బాబూ! గొంతులో కత్తిబడ్డ వచ్చి లాగ...ఇంటో నేపడి వున్నాను. ఆడి మాజా తీరాక దాన్ని నెట్టేశాడు. బాబూ! అది నా కాళ్ళమీాన పడ్డది. అప్పుడు నేనేం సెయ్యాలను సెప్పండి? ఏం సెప్పను బాబూ? యెట్టా ఆ మంటను ఆర్పుకోను? మాలచ్చివిఁ కన్నీళ్ళు తుడవటానికి... మనసెట్టా ఒప్పద్ది బాబూ! నేయం సెప్పండి రావఁయ్యేతండి! అన్నీ తెలిసిన తమఁరే నేయం సెప్పండి.

అప్పుడే...అప్పుడే...అప్పుడే అన్నాను బాబూ మాట వరసగా అన్నాను. "ఎవరో యెత్తుకుపోయిన సీతమ్మను" ఎర్రి రావుఁడు గామట్టి ఏలుకుంటున్నాడు, అని...అన్లేదని అంటం లేదు బాబూ నేను. అన్నాను. మాలచ్చివిఁ తప్పు చేసింది గనక. దాన్నిడిసిపెట్టడం నేయమేగా బాబూ! మరి తమఁరు...సీతమ్మోరిని యిడిసి పెడితే లోకం ఏ వంటది? ఏమిఁ తప్పు లేపోతే...యెందుకు బాబూ! సంపటానికి పంపారు?

మనతో మాటేగా రావఁయ్యేతండి! ఈ సెవిలో పూదండి. నాకు తెలవకడుగుతాను బాబూ మన రాజ్జంలో ఆ మహాతల్లి పేణం తియ్యటానికి లచ్చువఁయ్యా తప్పు...

నూరోజులకడిని దొరికేదా బాబూ! నేతాశతులూ-రాజ భటులూ కనపడాళ్ళు మన నగరంలో కరువయ్యారాని?

నిప్పులేందే పొగ రాదంటారు. నిరు పల్లెటూరుగా-నిజం చెప్పడానికి, అంటారు. తనంతట చెప్పుకొచ్చి- రావయ్యా తండ్రీ! నిజం తెలుపదలుచుకొంది- చెప్పవయ్యా నే సందేహానికి తంప ఉంలో ఏది అనుమానం ఏంది బాబూ! నా బుద్ది చెడదు. తలపైకెత్తలేదు- గుండె నిబ్బరం చేసుకోలేదు- సెణం సెణం సిటికి, సిటిలాపుండే గుండెపూటుకు తగవుతోంది. నా మను మానసేం ఏది అంగీకారం- అంటేనా రావయ్యా తండ్రీ! అంతేగా! అంతేనా బాబూ అంతే—

నిప్పు ముట్టుకుంటే సెయ్యి కాలుద్ది- నీళ్ళు ముట్టుకుంటే ద్రైవరం తేలుద్ది- ఇప్పుడదే జరిగింది. జరిగింది గనక అదే అయితే... మరి మాతల్లి సీతమ్మగూడ... నాలుగ్గళ్ళలాగే (ఊపలుపేసుకున్నాడు) తప్పులేదయ్యా తండ్రీ! బేతి కన గూడదు అంటే వలుగుతూ ఉంటారు- ఉంటే...నడి బజార్లో నొక్కేసుకుంటారు. నొక్కితే దేవుడన్నాల్సిన రాజ్యం... ఇలాగే అయిపోతాదు- అయిపోతే...తొందరపడ్డావు. ఓ సెప్పినా నం ఒచ్చి వయ్యా బాబూ. దేనినప్పుడే అనుకున్నాను

బాబూ ! ఏదో కిటుకుందని- లోగుట్టు పెరుమాళ్ళకే ఎరక రావయ్యా తండ్రీ—

అసలు విూనాన్నగోరు...ముగ్గురుతో సరిపెట్టుకుంటే ముచ్చటగానే వుండేది- కాని మూడొందల యాభయిమందిని కట్టుకున్నాడు - అట్టుడికినట్టు వుడికిపోయ్యింది అయోధ్య నగరం - ఇకేతవయ ? ఎంతవుంది లేదు ? సీతమ్మగాక ... గడపదాటలేదు గనక... సరిపోయింది ... అదే నగరంలో పొక్కితే - అదే వాడవాడలా యొక్కితే ... పరువేంగాను? రాచరికపు మరేదలేంగాను ? సెప్పండి బాబూ ! సెప్పండి -

అదేరామయ్య తండ్రీ ! అదే మనరాజ్యంలో ప్రతి మడిసి గుండెలో రగిలేమంట - అదే కడుపు మంట - పసుపు బట్టలై నా మాణకపోయే - పెళ్ళిముచ్చటన్నా తీరకపాయే- లచ్చువయ్య సీటుకున్న పరుపునమయ్యాడే రాటానికి - ఓ మాట పెళ్ళాన్ని అడిగే దాంట! సెప్పదా బాబూ! ఎంత యిదిలే పోతే...వెంటబడి వత్తాడు ? అంతమా ం యెందుకలే రావయ్యతండ్రీ ? తవయ సీతమ్మోరిని సంపి రమ్మని పంపారుగందా ? మరిసంపలేదేం !

అయ్యో నా సావిరంగా ! అదీ తెలవదా రామయ్య గోరూ ! మరి ఏంతెలుసు బాబూ తమరికి ? కన్నతండ్రి

మాట...తవరన్నా కాపాడుతన్నారుగానీ... మరి ... అన్న సెప్పినమాట...యిన్నాడా లచ్చువయ్యా? వదిన్నిడిసిపెట్టి వచ్చేశాడు — పిచ్చిమారాజులు గాబట్టి నమ్మారు - అసలు ఎవుడే మాటసెబితే... ఆమాటినటం - ఆళ్ళుసెప్పినట్టు సెయ్యటం మీాకు అలవాటు బాబూ!

ఇంకోమాట అడిగి యెల్తాను రావయ్యతండ్రి! ఆయాల తవరు గుర్రాన్ని వదిలితే... దాన్ని కట్టేసింది ఎవురని? బుడతలు - ఆతల్లి కొడుకులు - లచ్చువయ్య యిద్దానికల్లి - ఇద్దరికీ తగలకండా బాణాలేత్తంటే... బుడతలు లచ్చువయ్య సేవన్నారు బాబూ? గుడ్డోడన్నారు - కుల్లకన్నులోడు అన్నారు - వయినుముసిరి - మసకొచ్చిందని ఎగతాళి సేశారు - ఇంతింతబుడతలు పడగొడితే - గమ్మున నేలకొరిగాడుగాని...ఆళ్ళ వంటిమీాద ... యీాగవాలకండా చూశాడుగా బాబూ లచ్చువయ్యా! ఇదంతా ఏవంటారు? కన్నప్రేమ కాదంటారా? కడుపులో నుంచి పొంగుతున్న మమకారం కాదంటారా? ఇదంతా యిదికాదంటారా?

ఇదంతా...యిదే కాదంటారా?

అవును బాబయ్యా! ఏది ఏమైనా చేటికంటానికి...ఈ తిమ్మడెవుడు? జాతితక్కువోడు - నీతిమాలినోడు - నిజం

మాట్లాడే యధవ - అంతేగా రామయ్యతండ్రీ! గొప్పోరి బతుకులు యెంత అడ్డదిడ్డంగా వున్నా - దేవుళ్ళయిపోతారు బాబూ సిటికెలో - కాని... మేవుఁ? అన్నింటికీ కరువుపడే వోళ్ళం... మంచితసంతో బతుకుల్ని యీడుసుకపొయ్యే వోళ్ళం - లోకం దృష్టిలో రాళ్ళలాగనే మిగిలిపోతాం. బాబూ! దేవుళ్ళ పేరుమీాన సెలామణి అయ్యే మిూబోటి వోరికాళ్ళకింద నలిగిపోతానే వుంటాం - కాని... రావఁయ్య తండ్రీ! ఇప్పుడు గాపోయినా - ఎప్పుడైనా... ఈనిజం బేటి పడితే - దేవుళ్ళా - రాళ్ళా ఒక్కటేలే అని ... ముందు తరాలవారు గురుతుంబడితే - మన పేరులు సెరిగిపోతయ్ బాబూ! మన కతలు మారిపోతయ్ - మనగురుతులు మాసి పోతయ్ - [క్రిందకు వంగి మూట ముల్లి చంకన తగిలించు కున్నాడు.]

నేనంటం లేదు రావఁయ్యతండ్రీ! లోకం అంటుంది - నీతమ్ముడు బేటికెళ్లగానే - మనింటో ఎలుగు ఆరిపోయింది. మొగుడూ పెళ్ళాల మద్దెన... యెన్నోతగాదాలు వత్తాయ్ బాబూ! వాటిని గుప్పెట్లో బెట్టుకుని... గుండెల్లో దాసుకో పోతే... ఎలితైపోతాం. కుడితిలో బడ్డ ఎలకలా కొట్టుకులాడ తాం - అంతే బాబూ! కట్టాల్లోనూ- సుఖాల్లోనూ తోడూ

నీడగా వుంటానని... బాస చేసి... బాసికం కట్టిన... మొగుడూ ఆడదాన్ని నీరకంగా సూత్తే... ఆడు తరతరాలకూ మడిసి కానే కాడని... ఈ లోకం అంటాది రామయ్యతండ్రీ! అప్పుడు ... సత్తె నోయా బాడుకున్నా... పోయిన పెళ్ళాంగానీ- పోగొట్టుకున్న పరువుగానీ... తిరిగి రానేరావు బాబూ! వత్తా!

[అంటూ రెండుచేతులు కలిపి...నమస్కరించి ... చరచరా బయటికి వెళ్ళి పోయాడు.]

—: సమాప్తం :—

విచిత్ర యముడు

[ప్రాంతం ఏదైనా కావచ్చు- సూటూ- బూటూ- హేటూ- నల్లని కళ్ళద్దాలు- చేతిలో హేండ్ స్టిక్- విచిత్ర యముడు ఆభరణాలు- అప్పుడప్పుడూ హేటుతీసి వుంగరాల జుట్టు పైకి ఎగురవేసే అలవాటుమాత్రం వుంది. అతని ముఖంలో ఆనందచ్ఛాయలు కన్పిస్తున్నాయ్- ప్రకృతి సౌందర్యాలు చూస్తుంటే...ఆపారవశ్యంలో ఒక్కచోట ఆగిపోయాడు]

[3]

యముడు:- ఆహా! భూలోకమెంత రామణీయకముగా నున్నది. సుందరనందన వనమ్ములు! ఆకాశమున కంటు అవు తూపు సౌధమ్ములు- ముత్యాలసరములబోలు సరోవరమ్ములు నిండుచందమామ సైతము చిన్నబోవు చందమ్మున వింతవింత కాంతులు - శుకపికా రావములు- ఆహ్లాదముగొల్పుచున్నవి, జన్మతరించినది- అమందానంద పారవశ్యమున డెందముయ్యాల వూయలలూగుచున్నది- ధన్యుండనైతిని- ధన్యుండనైతిని...
[కొంతదూరమునడిచి- చేయి కళ్ళకు అడ్డం పెట్టుకుని, పరికించి- ఆశ్చర్యంగా నిలబడిపోయాడు.] ఆకానవచ్చు- ఎర్రనికాంతులు ఏమైయుండును? అరుణ కిరణములు కాదుగదా!
[దగ్గరకు నడిచాడు] ఆహా! నేనెంత పొరపడితిని గులాబీ పుష్పములు గాంచి- అరుణ కిరణముల గణములని వూహించితిని. కాదుకాదు ఇవి గులాబీ గుచ్ఛములే- ఆహా! అరవిరసిన మల్లెలు కాబోలు- ముగ్ధమోహన లావణ్యవతుల నీలికురులలో కొలువు దీరుటకై తహతహలాడుచున్నవి! ఇవి సంపెంగలూ- అవి సన్నజాజులూ! అక్కడ పూచినవి మందారములు. బంతులూ- చామంతులూ. ఆహా... గుబాళించు సరికొత్త సౌరభాలు- యమలోకమునే మరిపించుచున్నవి. మురి

పించుచున్నవి. నేనెంత ధన్యుడను- [పాలుండాగా- విరానం కొలిపెడుతూ మరో నాలుగడుగులు వేశాడు]

అహో! పైటజారిన నవయౌవన ప్రౌఢలా ప్రకృతి కన్య పార్థివ కుంతి ప్రశంస నీయముగానున్నది! సిగ్గుబరువుతో తలలు వంచినవి- పచ్చని పైరుపొలాలుకాబోలు. ధవళ వస్త్రములతో శిరోజములు కప్పుకున్న ముగ్ధమోహన రూపసిలా మెరయుచున్న ఈ తెల్లని పువ్వులు తెమ్మెయుండును! (ఆలోచిస్తూ అటూ యిటూ తిరిగాడు] ముద్దు ముద్దుగానున్న చందమామబుగ్గలు కాదుగదా! ఏమి నావెర్రి వెన్నెల కలిసిన వెన్నముద్దలను చూసి- ఏమేమో అనుకుంటి [దగ్గరకువెళ్ళి పరిశీలనచేశాడు]

కాదుకాదు ఇవి వెన్నెల కన్నెలుగావు- వెన్నముద్దలూగావు... ప్రకృతికన్య పసిడిబుగ్గలూ కావు. ప్రత్తిపువ్వులు- పాటినవ్వులు- భరతజాతిని- నీతిని- సంస్కృతినీ- సిగ్గులూ- ఎగ్గులూ- మానాభిమానములు కడుపులో పెట్టుకుని కాపాడుతున్న ప్రత్తిపంట- ఇందుకే కాబోలు...గర్వాంధులై- కామాంధులై- క్రిందూ మీదూ ఎరగకున్నారీ భూలోకవాసులు- తనకవక వస్తువాహనాల దానులు- అధికారపు పేదకుర్చీల్లో పురుగుల్లా పెరుగుతున్నారు- పెదధా

దులు బట్టి- పరుగులు తీయుచున్నారు. [ఇంకా కొంతదూరం నడిచాడు- తీగె కాలికి తగిలినట్లు ఆగిపోయాడు]

ఆహా! నదీనదముల సమూహము! సమైక్యత లేని గ్రామసీమల నేకముచేయు ప్రవాహము- అగాధములు పొంగినవా? సముద్రములు ఉప్పొంగినవా? ఏమిటా... జలచరములు- అంతా జలమయము! ప్రళయము (ఒక్క నిముషం పరీక్షించాడు) అయ్యారే! ఇక్కడ ప్రకృతి ప్రకోపించినది. పల్లెలనూ- ప్రజలనూ. పశుగణములనూ... నీటముంచినది! సందేహము లేదు. ఈ ఘోరవిపత్తుకు హేతువేమైయుండునో... ఈ గుట్టలనెక్కి- తరంగములపై- మృదంగముల ధ్వనుల తారణమువలోకించెదగాక... (అంటూ- ఎత్తుగావున్న ప్రదేశము మీద కాలుమోపి- కంగారుపడి... "అయ్యారే" అని పెద్దగా అరిచి ప్రక్కకు తొలిగాడు] అయ్యారే- ఇవి శవముల గుట్టయని... ఎరుంగకయే... కాలుబెట్టి కంగారుపడిపోయితిని... నా అసమర్థతను- అజ్ఞతను శిక్షించిన పాటివారలు నవ్వకుందురా?

ఆఁ... నవ్విన నవ్వనిమ్ము... పరిహసించిన పరిహసించనిమ్ము- ప్రాణములన్న వ్యామోహితునికైననూ సుంతభయము లేకుండునా? రవ్వంత గగుర్పాటు కలుగకుండునా?

ఆహా! బిడ్డలకు దూరమైన తల్లులూ- తల్లుల గానని పిల్లలు అక్కలను పోగొట్టుకున్న తమ్ముళ్ళు- చెల్లెళ్ళు-సతులకు దూరమైన పతులూ- పసుపుకుంకాలు కరువైన సతులు పసుపు బట్టలే మాయని నూతనదంపతులు. ముద్దు ముచ్చటలుతీరని కొత్త పెళ్ళికొడుకులూ- చక్కరలే తీరని నవయౌవ్వన ప్రాయులూ- ఎందరో ఇంకెందరో. మరెందరో- మరణించినారు అయ్యారే ఈ జలప్రళయ విలయతాండవంలో పల్లెలకు పల్లెలే విధ్వంసమైనవి- శోకతప్తమూ- శోచనీయము-

దహన సంస్కారములకైననూ నోచుకోనని యీ మృతకళేబరమ్ముల...భూమాతసైతము గర్భమున దాచుకొన సాహసించలేదు...ఎంతటి లజ్జాకారము! ఎంతటి అప్రతిష్ఠాకరము! [అక్కడనుంచి పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ మరో చోటికి చేరాడు. కళ్ళకు చేయి అడ్డం పెట్టుకుని ... నిశితంగా చూశాడు.] ఓయీ! నీవు ఎవ్వడవు? ఏకతంబున ఒంటరివై చెట్టుకొమ్మల వ్రేలాడు చుంటివి! మారుపలుకని... యీతని మౌన వ్రతధనము కూడ...మరణించినవాడిలా గోచరించు చున్నాడు! ఓయీ! మాట్లాడవేమి? ఆహా! ఈ మంద భాగ్యుండేదరినుండి...యీ దరికి కొట్టుకవచ్చినాడో గదా!

[మరికొంత దూరం నడిచాడు] ఏమిటీ ఆశ్చర్యము! పట్టనడి సముద్రాన...కొట్టుకువచ్చిన ఒక్కటే...సదనము - ఆసదనము పైభాగాన...నడినెత్తిమీద...రక్తసిక్తమైన ఒక్కడే మనిషి...ఈ శవాలగుట్టలకు పట్టముగట్టుకొన కొలువుదీరెనా ఏమి? అయిననూ...పోయి పలుకరించెదగాక ... [తటపటాయిస్తూ - భయకంపితుడై నడిచాడు.]

ఓయీ! నీవు నూజీవించి యుంటివా? లేక జీవములకై వేచి యుంటివా? అయ్యారే...ఈతడు కదలాడుచునే యున్నాడు...కథనమెంత శోకతప్తమైయుండునో! ఓయీ పలుకవేమి? ఏమనుచుంటివి? భార్యాబిడ్డలను కాపాడుకునే యత్నము విఫలమై...వారు పోగా...మిగిలియున్న జీవచ్ఛవానివా నీవు? సహాయము చేయువారలుగానీ - సానుభూతి చూపు వారలుగానీ...ఎవ్వరూ రానే లేదా? అహో... ఎంతటి విడ్డూరము! ఎంతటి విచిత్రము! నన్నే ఎరుంగవా? ఓరీ పాంధుడా! యమపురమ్మునకు ఏకైక రాజాండను - యముండను నామధేయుండను. తెలిసినదా? ఏమిటా వెకిలి నవ్వులు? ఏమిటా పరిహాసలాస్యములు? ఓరీ దురహంకారీ!

సువర్ణమణిమయ మకుటములు లేకుండి నంత మాత్రమున - వజ్రవైఢూర్యాది భూషణములు ధరించనంత మాత్రమున - దక్షిణ హస్తంబున గదాదండము లోపించినంత మాత్రమున మహిష వాహనుండను కానంత మాత్రమున - నిరాడంబరుండనై - నిరాధారుండనై న యీ యముండు - యముండు గాకుండునా ? అగ్గి నిప్పయిననూ - నిప్పు అగ్గయిననూ... భగ్గుమనక పోదురా ధూర్తుడా ! [నవ్వుకుంటూ ... మరో నాలుగడుగులు వేశాడు]

ఓహో ! మారువేషధారినై ... భూలోకమున కేతెంచిన కారణ మూహించుచుంటివా ? అట్లయిన సావధాన చిత్తుండవై - ఆలకింపుము - సిరులతో - గిరులతో - అమృత ఝరులతో భూలోకము స్వర్గతుల్యమై శోభాయమానమై విలసిల్లుచున్నదని యమదూతలు చెప్పగా విన్నవాడనై - కన్నుల పండుగ చేసుకొన... మహిష వాహనుండనై - గదాదండ ధారుండనై - సర్వాలంకార భూషితుండనై - యమలోకము విడిచి - భూలోకము పయనమైతిని, కొంతదూరము చేరిన పిదప... విశ్రమించవలెనన్న యూరటకలిగి - మహిషమును

వస్త్రపూడలను కట్టివేసి - మణిమయ మకుట భూషణాదులను మూటగట్టి...తలక్రింద దిండుగా బెట్టుకుని ప్రయాణ బడలిక చేత కనులు మూసితిని ... అంతియే ... మెళకువ వచ్చిన తోడనే - లేచి చూసితినిగదా! మహిమము మాయమైనది - వస్త్ర శస్త్రములదృశ్యము లైనవి. మున్నెరు లెవరో తస్క-రింపకుండిన యెడల...ఏమైయుండునో! వాయువు నోటకరచుకుని...ఆకాశమున కేగునా యేమి? ముల్లోకంబులు సైతము-మదీయ ప్రజ్ఞా ప్రాభవాలకూ...యమపాశబంధాలకూ...బానిసలై - బందీలై...పాదచరణములే శరణ్యములని ... పడి యుందురుగదా! అంతటి ఘనుండైన యీ యముండు...నేడు ...వస్త్రహీనుడై - అస్త్రహీనుడై - దీనుడై - దిక్కులు లెక్కపెట్టు సమయమ్మున ... ఎవ్వడో మహానీయుడు ... కాదు కాదు...మానవుండు...మదీయ అవమాన భారంబు గ్రహించి - అభిమానము చూపినాడు - మానము కాపాడినాడు - ఇప్పటికైననూ తేటతెల్లమయినదా... మదీయ ప్రజ్ఞా ప్రాభవ మెట్టిదో! [అంటూ మీసము మెలిపెట్టబోయి - చేతికందక...నాలుక కొరుక్కొన్నాడు - జుట్టు ఎగురవేసె]

[illegible] కుచు మించు [illegible] లకు గ్రామ [illegible] నదా? [illegible]

[illegible] నృత్యము [illegible] పంటలనూ [illegible] చీ... తునా [illegible] రగిలినది [illegible] జల [illegible] గర్భము [illegible] ... అయినను .. [illegible] తెలీకుండ ... అ[illegible] .. అ[illegible] [illegible] ఎవడిచ్చాడీ [illegible], మిత్ర[illegible], పొంగిన [illegible]... పొగ [illegible]... [illegible]... యిట్టి ఆ[illegible] [illegible] — గిలిగిం[illegible] లాడినను విలవిల లాడినను ... [illegible] రాజా ప్రాణములైనను యిట్టే తీసికొను [illegible] భక్తము [illegible] ... పరిపాలించిన [illegible] ప్రాణము [illegible] జీవించియుంటే ..

దుర్లభము! దుస్సహము! [మరోచోటికి భారంగా నడిచాడు]

ఓయీ! వీరంతెవ్వరు? శవగణముల విభజన చేయువారెవ్వరు? ఓహో! ఖననము చేయ ప్రభుత్వము పంపగా వచ్చిన భటులా వీరు? అయ్యారే... ఎంతటి సాహసవంతులు! ఎంతటి నవీన సంకల్పములు. ఆ మృతకళేబరముల వేరుచేయుచుంటిరేల? అహో! ఏమీ వైపరీత్యము! ఏమీ వింత విడ్డూరము భారతదేశచరిత్ర- సంస్కృతి- యింత దిగజారినదా? ఇంతటి దౌర్భాగ్యము పేరుకుపోయినదా. యీ బంగరుగడ్డలో? అగ్రవర్ణములనీ... అంత్య వర్ణములనీ- ఎవరు తెల్పినారు? గొప్పవారికి గోరీలు- పేదవారికి సమాధులు కట్టుకున్న పైవారు బలిచేయుదురా? అయ్యారే... దుర్దినములు సంభవించకుండిన... యిట్టి విపరీతబుద్ధులు పుట్టనే పుట్టవు- ఎంతటి నిరంకుశత్వం! ఎంతటి నియంతృత్వం! ఎంతటి నీచమై ఆధిపత్యం!

మట్టిలో జనియించిన వీరంతా... మట్టిలో కలిసి పోవుటేగద... యుగధర్మము! అంటరానితనము అదృశ్యము కావలెననిగదా... మా బోసినవ్వుల తాత... పంచ పైకెగగట్టి స్వాతంత్ర్యము తెచ్చినది? వెలి- అంటరానితనము సంఘ బహిష్కారము- క్షమించరాని నేరములని గదా ప్రభుత్వం

ఉత్తర్వులు? ఏమనుచుంటిరి? (పకపకా నవ్వాడు- హాస్యం ధ్వనించేలా] అవియన్నియూ వృత్త ప్రగల్భములేనా? వృత్త పరిచ్ఛన్న ప్రవచనములేనా? అహో! కాలమెంత వక్రించినది!

కులమూ- కులమూ- కులమూ అని కఠిన శిలాశాసనములు సృష్టించిన ప్రభువు లెంత దుర్నీతిపరులో ఇప్పటికైననూ బోధపడిందా? ఓరీ అమానుషులారా! ముందు తరాలవారికైనా యింత న్యాయం పంచిపెట్టే బాధ్యత మీకు లేదా? భావితరాల పౌరులకైనా గుక్కెడు చైతన్యం గుప్పెడు సానుభూతి- గొంతులోపోసి- మానవతా జ్యోతులు వెలిగించే దక్షత మీకు లేదా? కులమతాల కుటిలనీతిని - కూకటి వ్రేళ్ళతో పెకలించగలిగే శక్తి-సామర్థ్యం భరతఖండంలో ఒక్కడికీ లేదా? శక్తి శౌర్యాలు- ఆవేశావేశాలు- అదృశ్యములా? మానవజాతి సమస్తమూ నిర్వీర్యమైపోయిందా?

అహో! మీరెవ్వరు? మంత్రిపుంగవులా? అట్లయిన కన్నీటి లోతు తెలియని మీకు... ఈ కడలిలోతు లేమి తెలియును? మేఘముల ముసుగులు తొలగించుకొని తొంగిచూసే మీకు ఇక్కడ ప్రాణములు విడిచిన మానవతా గుండెల లోతు ఏమి తెలియును? చెప్పితినిగదా! యముండను నామధే

[illegible]

రాజ్యం చసే స్వార్థ— [illegible] యుద్ధరంగంలో సింహనాదం చేసి జవిజృంభించిన వింగీక [illegible] [illegible] మహాతత్త్వం మూల మతంగాగల [illegible] [illegible] వ్రాబిక్రో మూయక పోవడం ... [illegible] అ[illegible]ము— [illegible] స్యము— [illegible]—

ఎందుల [illegible] [illegible] పట్టలేదా? నైజము నై[illegible] [illegible] ఛి[illegible]భిన్నం కాలేదా? పర్వ[illegible] [illegible] చీంలేదా? అవును... [illegible]ము— [illegible] నశిత్వుంది. మసితవుంది— [illegible] అందులకే యింకనూ. [illegible]... వెలుగొందుచున్నది వెల[illegible] కీర్తి [illegible].

[illegible] లేవు. మతములు లేవు — [illegible] బేధములు లేవు — కుచేలుడు లే[illegible] — [illegible] ... [illegible] ... పేర వ్యక్తిలో [illegible] — [illegible] చిట్టాముందు తలలు వ వచలించే [illegible] .. [illegible] పెద్దగా నవ్వండి దిక్కులు పిక్కటిల్లే[illegible] — [illegible] కరంబున వ్రారదించ[illegible] . [illegible] మేకమక్కర వచ్చె... [illegible] ఒక్క

పారి చేయిసాపి – యమపాశములు విసిరితిచో – వలలో చిక్కిన మత్స్యముల చందమ్మున – వీరలు బంధీలు కాకుందురా? నాలోకము రాకుందురా? అహో! ఉపేక్షించిన కొలదీ...మరీ ఉన్మత్తులై ...పేట్రిలుచున్నారే పరిహాసవచనమ్ములతో మదీయ ప్రాణములను గాయములు చేయుచున్నారే! వికటాట్టహాసములతో డెందమ్మును కుందుచున్నారే అయ్యారే...ఎంతటి అవాంఛనీయము! ఎంతటి అకృత్యము!

ఇంతటి ఘోరవిపత్తునకు కించిత్తు భయము నొందక... దర్పములు పలుకు వీరాంగలను సర్పముల చేత కరిపించకుండిన ఉత్తముండగు యముండు వ్యర్థుడే...అసమర్థుడే – [చరచరా కొంతదూరం నడిచాడు.] అహో! కుడిచి కూర్చుండగాలేక భూలోక సందర్శనాభిలాషినై ... ఏల రావలె? వచ్చితిని పో...ఒక్కనిమిషంబు విశ్రాంతి కుపక్రమించి – మహిమంబునూ – మదీయ శస్త్రాస్త్రములను – ఏల విడనాడవలె? విడనాడితిని పో...ఘనుండైన యముండు...దీనుండై నిరాడంబరుండై – నిరాధారుండై – భూలోకమునకు ఏల చేరవలె? చేరితినిపో – ఉప్పెనవాతబడిన దివిసీమకేల నరుగవలె? అరిగితినిపో...ఇచ్చట ఘోరపరాజయము నొందుట – కుందుట...సిగ్గుచేటు – సిగ్గుచేటు – సిగ్గుచేటు

చిత్తము వేయివ్రక్కలై – ముక్కలై ప్రాణహీనుండైన యీ యముండు జీవించి యుంటే దుర్లభము!

ఓయీ! మానవులారా! మదీయ ప్రజ్ఞాప్రాభావాలకే... అప్రతిష్ఠ కలిగించిన మీ అహంకారములు నేటితో అంతము కావలె? ఎందులకో ఎరుంగరా? అయ్యారే! ఎంతటి నయవంచకులు! ఎంతటి నిర్భీతిపరులు! చదువులేదు - సంస్కృతి లేదు...సమత లేదు...సాహిత్యపస లేదు-- కనీసము సానుభూతి చూపుటకైననూ...సరిజాలని చిన్నిహృదయములు మీవి- ఇంకనూ మీరు...అధికారపు పీటలమీద కూర్చుంటే అగద్దెల నుండి...విమానపు గద్దలనుండి క్రిందికి దిగకపోతే.,. దించడానికీ...గద్దించడానికీ ప్రజలు సిద్ధమవుచున్నారు... సంసిద్ధులవుతున్నారు - మీ దౌష్ట్యములు విరిచి - మీ దురంతాలను...దిగంతాలకు తరిమివేసే తరుణమాసన్నమయినది! పదవుల చదరంగములో ప్రజలను పావులనుగాచేసి ... యింత కాలం ఆడుకున్న మీకు నేటితో ఆయువు తీరినది...

నేనిప్పుడే యమపురంబున కరిగి ఒక్క కాటిపై నడువ నిచ్చగింపని మిమ్ములను పట్టి బంధించుటకు యమదూతలను పంపెదను - అప్పుడు...అసువులు అరచేత బట్టుకొని ... నా పాదముల చెంత ప్రణమిల్లెదరు - పాపపుణ్యములు... కుల గోత్రములు లెక్కలు కక్కించు సమయమున...ఏడ్చినా - ఏమార్చినా ... నవ్వినా...పచ్చకాగితములు రువ్వినా ... కాపాడగల మహానీయుడు ఒక్కడూ లేక ... కానరాక ... విలవిలా ఏడ్చెదరు - కాగుతున్న నూనెలో వేపుతున్నప్పుడు

గానుగలో పడవేసి...గిరగిర త్రిప్పుచున్నప్పుడు.. శూలలచేత., గ్రద్దలచేత వళ్ళంతా పొట్లు చేయించుకున్నప్పుడు - కసిదీరా సర్పములు కరిచి...కరిచి...విషాన్ని నరనరాన వ్యాపింపగా నింపుతున్నప్పుడు - అహంకారముతో చేసి - అధికారములు గాని.. అవాంఛనీయ ప్రవృత్తులు గాని... పాపి... పాపి... మరేవి ... వీరా మొర ఆలకించవు - ఇప్పుడు యజ్ఞముండదే ఒక్కడి ... పాదములపై వాలితే - పరిపూజనముండదు - సమకూరిన దేశము సర్వనాశనమొనరించుతే...యజ్ఞముండదగు - నేను - చేయవలసిన తక్షణ కర్తవ్యము - ఇప్పుడే... [illegible] గారు...(అంటూ వడివడిగా అంగలు వేసుకుంటూ దూరంగా వెళ్ళిపోయాడు - సన్నని సంగీత ధ్వనులతో తెర మెల్లిగా జారిపడింది)

—: సమాప్తం :—

నవీనరావణ

[లాల్చీ - పైజామా - సన్నమీసం - కళ్ళద్దాలు - వుంగ
రాలజుట్టు - లావుకు తగినపొడుగు - నవీన రావణ ఆభరణ
ములు - అలంకరణలు - పూతావుల పరిమళాసౌరభాలు మత్తు
గా ఆస్వాదిస్తూ - అశోకవనంలోకి - ప్రవేశించాడు - మెడలో
వ్రేలాడుతున్న పులిగోరును చేత్తో బట్టుకుని... గట్టిగా నిట్టూ
ర్చి... కళ్ళకద్దుకున్నాడు - ఒక పూపొదచెంత నిలిచి - విరబూ
సిన - మల్లెనుగోసి వాసన పీల్చాడు - దానిని విసిరి...మా [illegible]
పారవేశాడు]

రావణః - ఆహా! డెందమెంత అమందానందంబును పొం
దుచున్నది! వివిధరక ఫలపుష్పాములతో అశో[illegible]మ్ము
శోభాకృతమై - ఈదశకంఠునికి సుస్వాగతంబులు

పలుకుచున్నదిగదా! పరిమళా ప్రసూనంబులు ప్రణామిల్లవలెనను పరవశంతో - ముచ్చటలాడుకొనుచున్నవి. నేనెంతటి అదృష్టవంతుడను. ఎదుటి అదృష్టవంతుడను! [అనుకుంటూ ముందుకు నడిచాడు. పెదవులపై చిరునవ్వులు ఒలకపోశాడు.]

కలలు పండవలసిన— ఆకన్నుల్లో కన్నీళ్ళా? వెన్నెల నిండవలసిన యీ అశోకవనంబు- కలతలతో కాలిపోవడమా? [వకవకానవ్వాడుగాని... ఆ నవ్వులో గాంభీరత లేదు-అపహాస్యధ్వనులు తప్ప] ఇంద్రజాలకుడు-మంత్రగాడు-మాయలమారి- మోసగాడు- వేషగాడు- కపటి- కసాయివాడు- దుష్టుడు- ధూర్తుడు- దుర్నీతిపరుడు- [మళ్ళీ గలగలా నవ్వేశాడు] భళా! భళా జానకి! ఎంతటి నీచమైన బిరుదములు ప్రసాదించుచుంటివి! ఎంతటి ఘనసత్కారము గావించుచుంటివి! దుర్దినములుగాకున్న నీకిట్టి దుర్బుద్ధి పుట్టునా? చాలించు నీ వ్యర్థప్రలాపములు- చాలించు యిక నిరంతర- నిరర్థక విలాపములు—

నవరత్నఖచిత సింహాసనాధీశుండైన యీ రావణుండు- సువర్ణమణిమయ మకుట తట- ఘట- గణీభూతమానధనుండైన యీ రావణుండు- అధిక బలసంపన్నులు- అత్యంత ప్రియమైన భ్రాతృసమానులు- మైరావణ- కుంభకర్ణాది ఉద్దండులకు- పెద్దవాడైన యీ రావణుండు-ఇంద్రా

దులను సైతము క్రిందుమీదూ చేసి- మునిపుంగవులను ముప్పతిప్పలుపెట్టి- గరళకంఠుని పాదపీఠంబైన కైలాసపర్వతమునే భుజస్కంధములపై మోపి- మోసి- ఆత్మలింగమునే హస్తగతముచేసుకున్న - యీ దశకంఠుడైన రావణుండు నేటికి నీనోటి దూషణములు భూషణములుగా ధరించవలసి వచ్చినందులకు- ఖిన్నుడై - దుఃఖసంపన్నుడై - గుండెతడి యారి... విలపించుచున్నాడు జానకీ! విలవిల్లాడు చున్నాడు- (ఆర్భాటంగా నవ్వడానికి ప్రయత్నించాడు. కాని...ఏదో జీర గొంతును మూసివేసింది- రెండడుగులు వెనక్కి వేశాడు]

సీతా! నీపల్కులు అప్రస్తుతములు. నీచేతలు అసందర్భములు- నీ ఆలోచనలు అవాంఛనీయములు- నిన్ను తాళవలెనన్న తలంపునాకు కలిగిన...నిన్ను కాపాడువాడెవ్వడు? నీతో క్రీడించగల వాంఛ నాలో జనించిన- నిన్ను కాచువాడెవ్వడు? ముట్టవలెనని...ముచ్చట తీర్చుకోవలెననీ-ఇచ్ఛయే నాకువచ్చిన- నిన్ను లంకాపురంబున అంతఃపురంబులో పట్టు జలతారులు పొదిగిన పసిడి మంచములమీద పరుండబెట్టక ఇచ్చట తపశ్ఛాయల నీడలు నీకు నివాసము చేయుదునా? నూమదశాల సహవాసము చేయుదునా? [మళ్ళీ వికాసహాస్యాద చేయువేసి...ముందుకు నాలుగడుగులు వేశాడు- మళ్ళీ పులిగోరు...కళ్ళకద్దుకున్నాడు- ఏదో గుర్తొచ్చింది- గబాలున... వెనక్కి తిరిగాడు]

అంతయేల జానకీ? నాడు... నీ స్వయంవరం ప్రకటించిననాడు- అందరి మహారాజుల ముందర ధనుర్భంగము గావించి- ముత్యాల తలంబ్రాలు కుమ్మరించి- ఆలినిచేసుకుని... లంకాపుర వైభోగాలకు నిన్నా మహారాణిని చేసియుందును గదా? ఆ కారణమున సేనక్కడికి రానేలేదు- ధనుర్భంగము గావించలేని అసమర్థుండనే యనుకొమ్ము- నిన్ను భూగర్భతో సహా పెకలించి- అరచేత బెట్టుకుని- ఆకాశమార్గమున

అవలీలగా యిచ్చటకు చేరిన అదృష్టవంతుడను గానా? అధిక బలసంపన్నుడను గానా? [వికటంగా నవ్వి... మరోసారి మీసాలు మెలితిప్పాడు - గర్వం పుట్టిపడేలా] ఇంకనూ ... మదీయబలదర్పములూ - సకలవిద్యా చతురతలూ ... తేట తెల్లముకాలేదా జానకీ?

అబద్ధము! అయ్యది నూటికి నూరుపాళ్ళు అబద్ధము, బలవంతుడైన హనుమంతుడు...లంకాదహనము గావించినన్నమాట...ముమ్మాటికీ అబద్ధము- చెట్టుకొమ్మలమీద... గుట్టమిట్టలమీద - కుప్పిగంతులు వేయగలడేమో గాని... లంకాపురంబు ప్రవేశించగలడా ఆంజనేయుండు? ప్రవేశించిన...మాత్రమ్ములు - రాక్షస బృందములు అక్రోశించబట్టి - తుదముట్టించి - ఒక ఆట పట్టించి యుందురే! కోతులకూ - నాతులకూ - చుప్పనాతులకూ ... భీతిచెందువాడు కాడీ దశకంఠుడు- [ఆకాశం బద్దలయ్యేంత పెద్దగా నవ్వాడు]

అతడు రామభక్తుడే అగుగాక! రామనామసారమే ఆతని జీవనాధారము అగుగాక - వాయుపుత్రుండైననూ - వాలాయుధాధరుండైననూ అగుగాక - ఆతని భక్తి ప్రపత్తులూ - యుక్తి చమత్కృతులూ - మాశక్తి సామర్థ్యముల ముందు... సాగిల పడవలసినదే - గిలగిలలాడవలసినదే సీతా! అహో! అదియా నీ సందేహము? అదియా నీ సంతాపము! సద్గుణ సంపన్నుడైన రావణుండు అన్యమనస్కుండు కానిచో నిన్నేల గొనివచ్చునంటయా నీ మనోగత అభిప్రాయము? (తమాషాగా నవ్వాడు ఆనవ్వు కొండంగా - హుందాగా వినిపించిందీసారి] నీకు కాబోయే మగండు... ఎంతటి ధీరుండో - కార్యశూరుడో... మాతమన్న కోరికయే గాక... మరొండు కారణము కాదు... కానేరదు. కాగూడదు జానకీ! శ్రీ రాముడే సీతామనోరథుడై, అయోధ్యానగర ప్రజాంతరంగాలు... ఆనందతరంగాలు చేయునని, ఆశపడితివే గాని ... విచారచ్ఛాయలు - విషాద నీడలు నిండించి... విఫలుడవుతాడని ... కలలో గూడ వూహించలేదు జానకీ! వూహించనే లేదు-

అతడు కార్యదక్షత కలవాడే కావచ్చు - నీ రాముడు నీలమేఘశ్యాముడే కావచ్చు... దేవుడే కావచ్చు - కాని ... చరిత్ర ప్రసిద్ధికీ... పవిత్ర ప్రతిష్ఠకూ - అర్హతలు లేనివాడు- అవసరాలు తీర్చలేనివాడు - దారిద్ర్యపువాడనీ - దరిజేర్చు దైవమనీ.. దేవుడనీ... నమ్మి... అయోధ్యానగర వాసులు -

మోసపోయారు - బలానికీ ... అమృతజలానికీ ... మొఖంవాచిపోయాక - (చరచరా మరో చెట్టు క్రిందికి చేరి...చేయి ఆనించి - తీవగా ఆమెవంక...తల ప్రక్కకు త్రిప్పి - నిలబడ్డాడు.]

నిన్ను పుట్టింటికే తీసుకువచ్చితిని - [పెదాలమీద నవ్వాడు...శ్వాసపీల్చాడు - భారంగా వెనక్కినడిచాడు] అవును సీతా! పుట్టింటికే తీసుకవచ్చితిని - ఆశ్చర్యముగా నున్నదిగదూ? నమ్మ బుద్ధి కావడం లేదుగదూ? జనకుండే జనకుడని...మనసును కప్పిన మత్తు మంచుతెనుండి ... విముక్తురాలివి...కాలేక పోతున్నావుకదూ? జనకుడు ప్రకటించిన స్వయంవరం నాడు...నేనక్కడికి వచ్చినది... నా అల్లుణ్ని చూసుకుందామనే గాని...జనకుడికి అల్లుణ్ని కావడానికి గాదు సీతా! కానే కాదు - కట్టుబట్టలతో కారడవుల పాల్ జేసిన ఆ రాముడు - కట్టుకున్న నేరానికి ... నిన్నేం కనికరించాడు? ఒకపూట...ఒక్కనాడు...మురిపించాడా? జీవితాన్ని మరిపించాడా? శక్తిహీనుడు - పౌరుషహీనుడైన శ్రీరాముడు.. నీకేం చేశాడు? నిన్నేం ఆదరించాడు?

అవమానించడం కాదు జానకీ! పొగడ్తలకు వుబ్బి - అగడ్తలు దాటి ... అడ్డమైన పనులు చేయడానికి నేను రాముణ్ని కాను - రా...వ...ణు...ణ్ని - [సింహాసనం పట్టి ... కళ్ళు వురిమి... దువ్వాడు] వేట...అతని క్రీడ. మత్తు పానీయం

ములు అతని ఆశ - మాంసభక్ష్యాదులు అతని యిష్టభోజన
ములు - కాదంటావా సీతా? ఈమాటలు నిజముకాదం
దువా? నగ్న సత్యములు అబద్ధములందువా అనలేవు...
మహారాజైన వాడు - మగవాడు ... చేయవలసినపని కాదు
సీతా! అగ్నిసాక్షిగా పవిత్ర మాంగల్యాన్ని మూడు ముళ్ళు
వేసి - ఏడడుగులు నడిచి - అర్ధాంగిని చేసుకున్నాడుకదా!
తిరిగి అనాథను చేస్తాడా? అంతరంగమునే కోస్తాడా!
సిగ్గుచేటు...సిగ్గుచేటు.

పర్ణశాల మీకు పసిడిమేడ అయ్యింది- పట్టుపీతాంబ
రాలు అదృశ్యములై - నారబట్టలే మానాభి మానములను
కప్పినవి-పర్ణశాలయందు పడతిని ఒంటరిగా విడిచి-యావ్వనం
డైన తమ్ముణ్ని అంగరక్షకుడుగా నియమించడం పురుషత్వ
మేనా సీతా? మానవత్వమేనా? ఆ యిద్దరి అన్నదమ్ముల
అనుమానాలు- నీచుట్టూ ఏడుగీతలై... నిన్ను బందీని చేస్తే
...ఇంకా క్షమిస్తున్నావా?

అందుకే సీతా! అందుకే — శూర్పణఖనుపంపాను_
ఆమె నా చెల్లెలు- నీకు మేనత్త- స్వయాన మేనత్త. సుఖం
పెంచిపెట్టమని అడిగిన నేరానికి- ముక్కూ చెవులూ కోశారు
పరాభవం చేశారు- అయినా నేను క్షమించాను. యెన్నో
మారులు క్షమించాను. పాపి పనుస లేనివాడు కాదీరావ

ణుడు- అరుణోదయము గాకముందే- నిత్యకృత్యములాచరించి...కోటి లింగాలకు పూజా పుష్పాలు అందజేసే నిష్టాగరిష్ఠుడు రావణుడు - నిశ్చలమనస్కుడు నిర్మలప్రేమికుడు జానకీ! కాముకుడు కాడు- కాలేదు-

నీ మాంగల్యాన్ని- సౌశీల్యాన్ని రక్షించడానికి నిన్నిచ్చటికి తెచ్చితిని, అన్యమనస్కురాలవై- అవనిందలపాలవుతావనే భీతిచేత...ప్రీతిచేత... నిన్ను అశోకవనంబునకు- తెచ్చితిని-హాలాహలము మ్రింగిన ఆశూలాధరుడే...ఈ రావణ భక్తిశ్రద్ధలకు ముగ్ధుడై స్తబ్ధుడై- పాదచరణముల చెంత ప్రణమిల్ల వలసినదే గాని... రావణుండెప్పుడూ... దైన్యవిలోలుండు కాలేదు- కాడు- అసురగణాధిపతికి...అధముల సాయమా? ఆగర్భ శ్రీమంతుడైన లంకాపుర సార్వభౌమునకు- మారీచునితో సహవాసమా? ఈదశకంఠునకు యింకనూ- దరిద్రమావరించలేదు. (మళ్ళీ మెడలో వ్రేలాడుతున్న పులిగోరును తీసి... కళ్ళకద్దుకున్నాడు- ఏదో జ్ఞాపకం వచ్చింది- ముందుకు నడిచాడు)

నీ జన్మవృత్తాంతమే విచిత్రము- పురిటినొప్పులు పడకుండనే పుట్టిన... నీ పుట్టుక విడ్డూరము సీతా! అస్ఖలితంగా జన్మించినదానవు నీవు - ఎన్నడూ అన్యమనస్కుడు గాని...యీ రావణుడు... నయగారాలు ఒలికించే శృం

గారకన్య సౌందర్యానికి ముగ్ధుడై... మోహితుడై - కాముక ప్రవృత్తితో- కావులించుకున్నాడు జానకీ! ఆమె నీకు జన్మనిచ్చిన మాతృమూర్తి- రూపమిచ్చిన ధన్యురాలు- జరగ కలసినది- జరుగకముందే... అస్ఖలితముగా నీవు అవనిపై బడితివి- ఆ మహాసాధ్వి అవనతయైనది- కొంచము కలవరపాటుతో- కలతపడి అంతఃపుర ప్రముఖులనూ... వేదవిద్యా ప్రవీణులనూ... రాజపురోహితులనూ- హితులనూ- స్నేహితులనూ పిలిపించి- సభాప్రాంగణమున... నీ జాతకఫలము కనుగొంటిని - కన్నుల నీరునింపుకొంటిని జానకీ! ఎందులకా? అస్ఖలితంగా జనించిన ఈబిడ్డ- మనగడ్డను మట్టిచేయునని- పండితులుచ్చరించిరి. ఈ పాపలంకనుదగ్ధము చేయునని- మాలో దుగ్ధరగిలించిరి- దుఃఖము కలిగించిరి. అప్పుడే సీతా! నిన్ను మందసమునపెట్టి- జనకుని పొలిమేరలలో పారవేయించితిని.

లేదు సీతా! జరిగినదే యిది ... పొత్తిగుడ్డలతోనే.....పొలిమేరలు దాటించవలసినకర్మ దశకంఠునకి పట్టినది. యుక్త వయస్కురాలయిన పిదప - లంకకు చేటు వచ్చుననే- వేదపండితుల శాస్త్రీయ శాసనములు పాటించిన పిమ్మట... నిన్ను దూరముచేసుకుంటిని- ధర్మము నాలుగు

పాదాల పడుపు జనకుడు నిన్ను పెంచినాడు- పెద్దచేసినాడు- సంతులేని కొరత తీరిన కతమున నిన్ను కనులకద్దుకుని- కంటికి రెప్పలా సాకినాడు- ఈమాటలు నీకు రుచించకున్న... రేవటి చరిత్రలు ఘోషించకుండునా? సువర్ణాక్షరములతో లిఖించ బడే ఈ రావణ జీవిత పవిత్రకథనము ప్రస్ఫుటము కాకుం డునా? మమతలతో గుండెలు తరించుకున్నవాడు. మనసులో మంచితనం నింపుకున్నవాడు... మన చరిత్రవినీ- కన్నీరుపొంగి పిడికెడు సానుభూతి- విసిరివేయకపోదు సీతా! నిప్పులాంటి యీ నిజాన్ని నిర్దుష్టంగా చెప్పకపోదు—

అప్పుడీ దశకంఠుడే కన్నతండ్రియని- కంటతడి పెట్టి నప్పుడు- గుండె తడియారినప్పుడు- తుడవడానికైనా రావ ణుండు బ్రతికియుండడు- అందుకే ఒక్కసారి... తృప్తిగా ఆ కన్నీళ్ళు తుడవనీ-! ఆ కన్నీటిధారలతో నా చేతులు తడవనీ! సీతా! సీతా! సీత...అంత కఠినంగా దూషించకు- అంత కృతజ్ఞతలేకుండా... నన్ను ద్వేషించకు శపించకు—

అహో! రాముడా- రాముడా- రాముడు- ఏడీ రాముడు? ఎక్కడున్నాడా శ్రీరాముడు? దైవసంపన్నుడూ- దైవసమానుడూ అయితే... నీబాధ తెలియడానికి తెలుసు కోవడానికి... మానవతుణ్ణి పంపినాడేమి? మహాత్ములన్ని

ఏ తాయెత్తులో వుంచినాడు? శక్తిసామర్థ్యములన్నీ ఏగంగలో ముంచినాడు? ఆకడొట్టి పిరికివాడు- భయస్థుడు- సమరానికి వరిజాలని అసమర్థుడు-(మళ్ళీ గలగలా నవ్వాడు) వెర్రివాడు ...ఆరాముడు- శ్రీరాముడు—

నా వంశక్షయము గావించుటే... అతని లక్ష్యమని... ప్రగల్భములు పలుకుచున్న ఆ రాముడు... ఎంతటి నీచప్రవృత్తిగలవాడో - నేనెరుంగుదును- చెప్పుచుంటినా జానకీ! నీ రాముడొనర్చిన ఘనకార్యములు ఒక్కొక్కటే విప్పమందునా? తాటకిని దునుమాడలేదా? ఖరదూషణాదులంతటి వాణ్ణి తెగటార్చలేదా? శూర్పణఖను ఛిత్రవధచేసి పరాభవాగ్ని రగిలించలేదా? తలెత్తకుండా చేయలేదా? ఇంకేమి చేయవలెనో? మాయావుడు- అభిమానధనుడు- మహాత్తు కలిగినవాడు- మునుడు మేలమాడిన మేనత్తను ముక్కూచెవులూ కోసినే సమర్థించుచుంటివా జానకీ! ఛీ! ఛీ! అతని నామస్మరణం చేయుచుంటివా—

అప్పుడు- భిక్ష అడుగుటకే వచ్చితిని- అష్టైశ్వర్యములతో అధికబల సంపన్నులతో వైభవోపేతమైన లంకాపురమ్మునకు ఏకైక చక్రవర్తి... యీ రావణ సార్వభౌముడు భిక్ష అర్థించుటకే వచ్చినాడు - నీ ముంగిటకు- ముప్పిరిగొరడు

కాదు సీతా! ముసిముసి నవ్వులకోసం- భిక్షఅడిగితిని- పొత్తు లతోనే సాగనంపిన నిన్ను పుట్టింటికి తీసుకువెళ్ళి- చీని చీనాం బరాలతో- అత్తవారింటి కంపుదమని వెర్రి ఆశతో చేయి జాచితిని- పట్టు పీతాంబరములు ధరించవలసిన నీవు... నార వస్త్రంబులతో తరుచ్ఛాయల నీడన- తలదాచుకొంటివిగదా కట్టుకరువులమీద పవళించవలసిన నీవు - దండచేతులను దిండుచేసుకుని- పాదధూళిలో పరుంటివిగదా! అట్టి నిన్ను చూచుటకు - నాకు ధవళవస్త్రంబులు కావలయునా? ఆస్త్ర శస్త్రంబులు అవుసరములా? మణిమయ మకుటంబులు అవ ధార్యములా?

అందులకే... నిరాడంబరుండనై—నిష్కపటినై నిశ్చల మనస్కుండనై— బావడనై పసిపాపడనై - వచ్చితిని- తెచ్చి తిని- నీకిప్పుడు బోధపడదులే జానకీ! నీకిప్పుడు గోచరము కాదు- రేపు రామరావణ సంగ్రామము జరిగి నీభర్త పరా జితుడై వళ్ళంతా గాయములతో నిస్సహాయుడై - నీయెదుట బడినప్పుడు- నీకు తెలియును- [పెద్దగా... నవ్వాడు- దర్పమూ- ఆర్భాటమూ... బయటపడ్డాయి ఆనవ్వులో]

ఈ దశకంఠుని తెగటార్చుటకు ... ఆ దశరధతన

యుదేపాటివాడు సీతా ? ఈ రావణబ్రహ్మను కయ్యమున ఓడించడానికి - ఆరాముడెంతటివాడు ? మదీయశక్తియుక్తుల స్రవంతిలో జలగబెండులా కొట్టుకుపోగలడు - నీ రాముడు- అటులనా? అదియా నీధైర్యము ? కూతురి పసువు కుంకు మలు నిలబెట్టదననియా నీ గర్వము ? అల్లునిపై యీగవాల నివ్వననియా నీనీల్గుడు? భళా! సీతా నీవెంత తెలివైనదానవు ఎంత చురుకైనదానివి!

కన్నవారు... పెంచుకున్నవారు- ఏ గంగలో కలిసి పోయినా- నీకు బెంగలేదుగదా? పురుడుపోసినవారు- బూడి దలో కలిసినా... పుస్తెకట్టినవాడు- పన్నీరులో మునిగియుండ వలెనా ? అహో! ఎంతటి ఘటికురాలివి సీతా! ఎంతటి ఘటు నాఘటన సమర్ధురాలివి! అందులకే "స్త్రీ బుద్ధిః ప్రళయాంతకం అన్నారు పెద్దలు-జానకీ! లంకాపుర వినాశనానికే" నీవు జన్మించితివేమోగానీ... లక్షణంగా జీవించుటకు నీ మగం డగు శ్రీరామచంద్రుడు- కడుంగడు సమర్థుడు మాత్రము కాడు జానకీ! కానేకాడు- [ఆమె అన్నమాటలకు వికటంగా నవ్వకుండా వుండలేకపోయాడు]

రెప్పపాటులో రాముణ్ణి బందీకృతుడిని చేయగలను సీతా ! తృటిలో నీమగండను ... సభామందిర మధ్యంబున

నిలబెట్టగలను - చూసెదవు గాక - [అంటూ తలాంచుకుని.. చరచరా కొంతదూరం నడిచి — ఎందుకో కలాలుక ఆగి పోయాడు ఎవరో యెదురొచ్చినట్లు.]

భళా! భళా రామచంద్రా! రానేవచ్చితివా? విడవ బోయిన తీగ కాలికే తగిలినది. రమ్ము రమ్ము — నేటితో నీ ఆయుష్షు చెల్లినది ఈ నాటితో బత్తెపుగింజలు నిండినవి - రమ్ము- [పెద్దగా నవ్వుతూ...వికట్టాట్టహాసం చేసి] పిచ్చి రాముడా! ఎంతటి వెర్రిదేవుడవు! దేవ - గంధర్వ - యక్ష - కిన్నెర- కింపురుషాది మునిగణములంతా...భళా రావణా! అని ... వేనోళ్ళ కీర్తింపుచుండ నీవా నన్ను గెల్చువాడవు? నీవా నాముందు నిల్చువాడవు?

భర్తచే సమ్మతించుకున్న పరపురుషుని పర్ణశాలకు రావడం నీకు అవమానముగా నున్నదా? అవమానముగా నున్నదా? అట్లయిన ... ప్రతినిముషమూ పర్ణశాలయందే పడియున్న పడతికి ... పరపురుషుని పేరావటా బెట్టితివి? కాదందువేమి? అలాగే నీకు తమ్ముడే అగుగాక - సీతకు పరాయివాడు కాడా? ఈ దైనవాడు - ఇంటిదగ్గరతే వుండ వలసినవాడు - క్రొత్తగా పెళ్ళయినవాడు - పసువు బట్టలే

యాడినవాడు - భార్యను వదిలేసి- సుఖసౌఖ్యాలకు జలాను పచాటుచేసి ... సీతతో అరణ్యవాసమునకు రావలసిన త్యమేమున్నది రామచంద్రా? విడ్డూరముగాకున్న - వైపరీత్యముగాకున్న దీనిని బుధులు శంకించకుందురా? శాలా ప్రాంగణంలో పరాచికాలాడుకోవలసిన అలూ లమధ్య అతడెందులకు? నీకీవేట లెందులకు?

అందులకే రామ చంద్రా! ఈ అవనీ పుత్రికను తెచ్చి - అశోకవనమ్మున బెట్టితిని - అష్టైశ్వర్యములతో తులతూగవలసిన యీ భూజాని... కొండగరబులు తిని - కటికి వాసము చేయుట సహించలేక; పుట్టింటికే తెచ్చితిని - మర్ధుడైన శ్రీరాముడు... లంకాధీశుండైన దశకంఠునికే పడని చెప్పకొనుటకు వెగటుగా వుండిగదా! యింతకాలము హాస్యము దాచినది!

తండ్రీ కూతుళ్ళ మధ్య అక్రమసంబంధం అంటగట్టే లుక వేయుచిలికలుగాకపోదు రామచంద్రా! ఈ నిజం రావణ అయిన నాడు - సీ ప్రేలాపనలూ - ఆరోపణలూ - కృత్యములయిననాడు... రావణుడెంత విశాల హృదయుము

మాయావి వాడు - భార్యను వదిలేసి - సుఖసౌఖ్యాలకు తనను యెడబాటుచేసి ... నీతో అరణ్యవాసమునకు రావలసిన అగత్యమేమున్నది రామచంద్రా ? విడ్డూరముగా కున్నా - విధివైపరీత్యముగా కున్నా దీనిని బుధులు శంకించకుందురా ? పర్ణశాలా ప్రాంగణంలో ఖరాది కాలాంతకోవలసిన ఆలూ మగలమధ్య ఆతడెందులకు ? నీకీపేటు లెందులకు ?

అందులకే రామచంద్రా! ఈ అవనీ పుత్రికను తెచ్చితిని - అశోకవనమ్మున బెట్టితిని - అష్టైశ్వర్యములతో తులతూగవలసిన యీ భూజాని... కాయగసరులు తిని - కటికి వుపవాసములు చేయుట సహించలేక; పుట్టింటికే తెచ్చితిని - అసమర్థుడైన శ్రీరాముడు... లంకాధీశుండైన దశకంఠునికి అల్లుడని చెప్పుకొనుటకు వెగటుగా వుండెగదా! యింతకాలము ఆరహస్యము దాచినది!

తండ్రీ కూతుళ్ళ మధ్య అక్రమసంబంధం అంటగట్టే నీనాలుక వేయిచీలికలుగాకపోదు రామచంద్రా! ఈ నిజం నిరూపణ అయిన నాడు - నీ ప్రేలాపనలూ - ఆరోపణలూ - అదృశ్యములయిన నాడు... రావణుడెంత విశాల హృదయము

గలవాడో - ఎంతటి ఉదారస్వభావుడో... నీకూ లోకము నకూ ప్రస్ఫుటము కాగలదు -

అల్లుడా ! ఇవి నీనోటినుండి రావలసినమాటలు- కావు వ్యర్థ ప్రలాపంబులతో ... నిస్వార్థపరుడు ... నిష్టాగరిష్ఠుడైన రావణబ్రహ్మను రెచ్చగొడితే...కత్తి కడితే ... నిలువునా దహించుకుపోగలవు - ఓహో ! అవతార పురుషుడవా నీవు? అయోధ్యా నగర ప్రజలకు దేవుడవా ? అట్లయిన... నీమతి భ్రమణము తొలగింపకున్న - ఈ దశకంఠుడికి మనలేను అల్లుడా ! గాఢాంధకారము కమ్ముకున్న నీగుండెల లోతుల్లో వెన్నెల వెలుగులు ప్రసరింపచేయకుండిన ... నీవు ఉన్మత్తుడవై ...నిజముగా చితిమంటలలో దగ్ధముకాకపోవు - ఆలోచించుకొనుము - దేవుడవో - రాముడవో నాకెరుకలేదు గానీ...ఈ సమయమ్మున నాకు అల్లుడివైతివి - నా కూతురి నుదుట తిలకమైతివి - దానిని తుడిచివేయుట - చెరిపివేయుట నాకిష్టములేదు - ఆలోచించుకొనుము -

అహో ! ఈతని మనోవైఖరి చూడ - యుద్ధమని వార్యమని సంకల్పసిద్ధుడైనట్లు గోచరించుచున్నదే - ఎంతటి చపలచిత్తుడు ! కానిమ్ము...క్షాత్రకుల సంభవుడైన రామ

చంద్రి నుక్కడించి ... విజయఘంటా మ్రోగించడానిక -
[ఆలోచనా పరంపరలతో అటూ యిటూ తిరిగాడు] ఓహో
నా వెర్రి! రాముడు...భోగలాలసుడు కావచ్చు - క్షు
మాంసాదులకు లొనికావచ్చు - కాని...భూజాకి నాథుడు
గదా! భూతల నాథుడైన రావణ పట్టిక... [illegible]
ముగించుగదా! నాకు అల్లుండుగదా! ఎటుల సంహరించుట!
ఎటుల పరిష్కరింతును? [చేతిలో మరో టుయు [illegible]
గుద్ది...తివ్రి సంక్షోభం చెందాడు.]

ఎంతటి ధర్మసంకటము ప్రాప్తించినది! ఎంతటి ధర్మ సందియము సంభవించినది! ఏమిచేయుదును? ఊరకుందమన్న...యీతడు నన్ను వుడికించుచున్నాడే - తెగటార్చెదమన్న...కన్నకూతురు మెడలోని పసుపుతాడు తెంచిన కసాయివాడి నగుదునే - ఇప్పుడేమి చేయవలె? ఓయీ అల్లుడా! నిన్ను చంపుటకంటే...ముందుగా నాలో జ్వాలా జ్వలితమైన కోపోద్రేకములను...చంపుకొనుట మంచిది. అందులకే నిన్ను విడిచిపెట్టుచున్నాను - పోయిరమ్ము - [అంటూ గబగబా వెనక్కితిరిగి వెళ్తుంటాడు- ఏవో నవ్వులు విని...ఆగిపోయాడు.]

[7]

నీవు చెప్పు - శీలవతివి ... పుణ్యవతివి... నిజం నీవే చెప్పు - కళ్ళుమూసుకుపోయిన ఆ రాముణ్ని - ఒక్కసారి కళ్ళుతెరిచి తడిసిన గుండెల్లో - పొంగి - పొరలి - పారే మమతానురాగాలను చూడమని - నీవైనా చెప్పు జానకీ!

ఆహా! బుధులుచెప్పిన వాక్యములు వ్యర్థములు కావుగదా! సీతపుట్టినది. లంకకు చేటువచ్చునని - నిక్కమే కాబోలు - చావు అనివార్యమే కాబోలు. మృత్యువాసన్నమైనది కాబోలు-ఈ సర్వసౌభాగ్యాల కతీతుండైన... సార్వభౌముడు - రావణుడు ... నేటితో కాలగర్భప్రవాహంబులో కలిసిపోవును కాబోలు -

సీతా! ఏ తపనిచేసితివి! కన్నతండ్రివిూద కాలు దువ్వుతున్న భర్తను - ఒక్కమాట అనలేకపోవుచుంటివి! మామను మారణహోమం గావిస్తానని- శపథంతో-చపలుడై ముందుకొచ్చే మగణ్ని - వారించ లేకపోవుచుంటివే - ఎంత నిర్దయ! ఎంత నిరంకుశత్వం! నేను తలచుకున్న - నీ మగడు - నిముషంలో నేలగలిసిపోవునే - నేను గదాదండము ఝుళిపించిన - శ్రీరాముడు గడగడలాడి...వారధి దాటి పారిపోవునే- నీ పసుపుకుంకుమలు పదిలంగా నూరేళ్ళు పచ్చగా వుండవలయునంతలంచిన నన్ను మృత్యువు కప్పగించ నిచ్చవడే_

నీకు సుఖంలేదు సీతా! శాంతిలేదు... నన్ను నీవే నిలువునా దహింపచేసుకునే తరుణమాసన్నమైనది - క్షమాపణలేని నీ పాపములు- నన్ను అవనిలో కలవకమానవు- అనుభవించు- రామచంద్రా! సన్నద్ధుడవుకమ్ము రమ్ము- రామరావణ సంగ్రామంబున విజయులెవ్వరో—లోకము తీర్పు చెప్పాలి-రమ్ము-కాచుకొమ్ము— [అంటూ మళ్ళీ ఫెలిగోను...తీసి ఒక్కసారి కళ్ళకద్దుకుని... ఒక్కదూకున వెళ్ళిపోయాడు- గలగల ధ్వనులతో తెర మెల్లిగా జారిపడింది]

—: సమాప్తం :—

నవగ్రహా! నవ్వు ... ఇంకా పెద్దగా నవ్వు - ఆకాశం బ్రద్దలయ్యేలా... భూదేవి దగ్ధమయ్యేలా నవ్వు - విన్నావుగా సీతా! నీ మగని మాటలు? వింటున్నావుగా ... నీ పిచ్చి రాముని ప్రవృత్తి ప్రలాపంబులు - మృత్యుపాసన్నమైన నీ భర్తను కాపాడటానికి ... ముక్కోటిదేవతలకూ శక్తిలేదు జానకీ! మహాస్త్రము నిర్ణయించి - మృత్యుగర్భంబులో దాచిదగాక - [అంటూ నాలుగడుగులు వీరోచితంగా నడిచాడు.]

ముందుకుపోతే నుయ్యి ... వెనక గొయ్యిలావుండే జీవితము- ఏమిచేయుదును? ఆడది కన్నీరుపెట్టిన - అచ్చిరా దంటారే - సీత పుట్టినప్పుడు - నేలమీదపడి కెవ్వున అరిచి నప్పుడే ... లంకకు ముప్పువాటిల్లినది - ఈమె యింకనూ - ఏడిస్తే ... ఆ కన్నీటిసెగలకూ - పొగలకూ ... యింకేమి జరుగునో - సీతా విలపించకు - ధనకనక - వస్త్రవాహనాదులతో నిన్ను అత్తవారింటి కంపుదును - కన్నుమరులు తీరని నిన్ను కడగండ్లపాలుచేసి...నాలో నేను- దహించుకు పోవుచున్నాను సీతా! కానీ ... కాని... నీరాముడు...నీలమేఘశ్యాముడు...అయోధ్యానగర దేవుడు... ప్రేలుతున్నాడు - మాటలు తూలుతున్నాడు- చెప్పుసీతా! నీవు చెప్పు! సత్యం-

గాజుల గాలిబు

బూరు - నాలుగు రోడ్లు కలిసేచోటు -
చేరాడు - పిలిగడ్డం - ఊచ్చుటోపి - ళ్
లీ - కళ్ళకు తెల్లటికళ్ళద్దాలు - చేతిలో
తమాషా పడక - గాజుల గాలిబు అరుపులు

గాజులోయ్ - గాజుల్! అందాల
ద గాజుల్! చిట్టితల్లి గాజుల్ పిల్లతల్లి
, సవితితల్లి గాజుల్ - సౌభాగ్యవతి జుల్
- పుణ్యవతి గాజుల్, దేవత గాజుల్
- సంసారం గాజుల్ - సంతానం గాజుల్ -
జుల్ - కల్పన గాజుల్ కళ్యాణి గాజుల్ - సంసార
శివరంజని గాజులోయ్ - గాజుల్ - ఊ
ను - ఎవరో పిల్చినట్లు ... కళ్ళద్దాలు పైకి
జాడు గాజులోయ్ ... గాజుల్ - చిత్రి
మాలిని గాజుల్ - వాణిశ్రీ గాజుల్ - ప

గాజుల గాలిబు

[ఆడిపల్లెబజారు - నాలుగు రోడ్లు కలిసేచోటు —
గాజుల గాలిబు చేరాడు - పిలకడ్డం - టిప్పుటోపి - కళ్ళ
లుంగీ — కళ్ళజోళ్ళు - కళ్ళకు తెల్లనికళ్ళద్దాలు — చేతిలో
చిన్న సంచీ - తమాషా నడక - గాజుల గాలిబు ఘోషణ
ములు]

గాలిబు: గాజులోయ్ - గాజుల్! అక్కచెల్లెళ్ళ
గాజుల్! ఆడబిడ్డ గాజుల్! చిట్టిచెల్లి గాజుల్ పిల్లకోడళ్ళ
ఓట్టిప్పు గాజుల్, సవితితల్లి గాజుల్ - సౌభాగ్యవతి గాజుల్
ఆడపడ్డ గాజుల్ - పుణ్యవతి గాజుల్, దేవత గాజుల్ - ...
దేవత గాజుల్ - సంసారం గాజుల్ - సంతానం గాజుల్ -
సంక్రాంతి గాజుల్ - కల్పన గాజుల్ కల్యాణి గాజుల్ - సిరిసిరి
మువ్వ గాజుల్ శివరంజని గాజులోయ్ - గాజుల్ - కొంచెం
దూరం నడిచాడు- ఎవరో పిల్చినట్లు ... కళ్ళద్దాలు పైకి
నెట్టి ... చూస్తాడు] గాజులోయ్ ... గాజుల్ - జయశ్రీ
గాజుల్- జయమాలిని గాజుల్ - వాణిశ్రీ గాజుల్ - వం

జాస్తి గాజుల్ ... గాజులోయ్ గాజుల్ - (మళ్ళీ నాలుగడు
గులువేసి - వెనక్కి తిరిగాడు]

తొడిగించుకుంటారు హమా? గుత్తంగా తొడ్గకపోతే గొంతు పట్కొడహమా నాకి? కొత్త కొత్త గాజుల్ - రాజా రాజా గాజుల్ వుండాయి హమా? పెళ్ళికూతురు హెమ్మిగా హాంది! శోధనం రాత్రి) గాజుల్ కూడా - మరా సంచీలో వుండాయి - కావాలిక్యా? అదీ హెమ్మిగా భాత్ హాండి! హరొక్కసారి—నాకి గుత్తంగా తొడ్గిపోతే... బజ్జలో యింకోడి నేను తొడిగించుకుంటారుక్యా? నై నై...నాకి అబద్ధం చెప్పానుహ డి యిాక్కి? ఆ కనకయ్యగారి భార్య లేదూ హాండి... కాంతమ్మ గారు...ఆమెక్కి తెల్సుకోండి - సిన్నప్పట్నుండి నాకి తొడ్గుతుండా - ఇంతపిల్ల అప్పు నాకి యింతవుండిన్యాం - ఈమె వచ్చేతల్కి...నాకి మీసం వచ్చివుండాడి - ఆమెక్కి శాదీ అయ్యేతల్కి... నాకి వొక్కి పిల్లపుట్టి పోయింది - అసల్కి పెళ్ళివాడు... ముందుగా నాక్కి తొడగలేదుహమా గాజుల్ - మోచేతి మట్కు తొడ్గిందాకా నాకా విన్చిపెట్టిన్యారూ? నై నై... కైరోగా జేతా అని నాకి మొదబట్టి... పత్యటింటో కూకొబెట్టిన్యర్ - (ఎవరో రావడం గమనించి - చికిలించాడు]

రంగాయమ్మగారూ! హెమ్మిగా వమా ... చీవురు పుల్లలా ఐపోయిన్యారు? తుంమమ్మక్కలాగ వుండలేదువమా యిాక్కి? హెమ్మిగా... ఆపరేషన్... కై కూహాంది? బిడ్డల్ పుట్టకుండా - చేయించుకున్నారా? అరే అల్లా... అల్లా...గొడ్డురాలు నా కొడుక్కి... బిడ్డల్ కోసం - గడ్డవల్గుల్ పెట్టి వ్వుతుంటే - యిాక్కి హెమిటి ఖర్మ పట్టింది హాండి! ఆపరేషన్

చేయించుకోవాలనికి? కొండలాటి మనిసి...పిండంలాగ అయి పోయినాడ్ర్- కర్మగాపోతే హేమిటిదవ్వుంది? ఇంతమట్టు-లోనే తగ్లేసివాండి-పొద్దునే...యాద్వానారొచ్చు ఎద్రూ వచినాడ్రు- పైగాలోని కాలేను...(అంటూ ఇంకోచోటికి వెళ్ళాడు] గాజులోయ్...గాజుల్—

సాయిబూ! హేమిటీ వయ్యా? మరేద గిరేద లేకండా- అయ్యా నాన్నా పెట్టిన్న పేరు... లేదూ వాండి నాయన దున్నల్ వాండీ! పేరు చెల్వకపోతే..."ఇద్దో బాబూ! అబ్బాయ్- గాజులబ్బి - లేక్పోతే— గాజుల్ మనిసీ" అని పిల్వాలేవూ? మొఖం సూడు... మొఖం... దున్నపోతు మొకం- ఎప్పూ లేసుట్టుంటాడు వాయనా నీకి? కాపరం చేస్తావ్? మునివాళ్ళ మీద నడుస్తావు. ది సూడు... ఎద్దుమూర్కుడు - [మరో చోటికి వెళ్ళాడు] ఇదీపిల్లు- నీ కాక్కి అందంగావు చిన్నారూ? అచ్చాగా పిల్చిన్నారు? మనుషాలిరి:చి- హాల్లా నిలివుంది సూడండి- పర్వతంలాంటి మనిషి-సాయిబూ హాంటాదేమిటి హాండీ? నీకి పిల్వాలేమూ- మరేదగా-

రేటుదేముందివాండి? మాట కల్వాలిగాని... ముందు సూస్కోండి- సైజు సూసుకుండాం - అరే...ఎందూ-లేవు వాండీ- మొత్తగదూవమా - మీ తల్లికితొడి పొయ్యిండి? అమ్మ మర్చేదూన్యా? పొలం ఎల్లినాయనా? మర్చిపోనట్టి లేదన్యా? అట్టా సెప్పండి- అది హేమిటా ఖాతా వాండి - అచ్చం మీ లాన్నటి ఆడపిల్ల లోకలియే... సీసం అంటి గాజుల్— తెచ్చిన్నా - బైటూ...బైటూ... నాన్సున్సివాండి ముందుగా రేటు కై కూవాండి! సైజుదేఖిని - నయాదేఖిని-

కోటి— నచ్చలేదు... బాబాలో లేదో... మాలుంనై— బేరం కుదురుస్తున్నారు బేరం— మామీద తొద్దుకాను హాసూ! హాజారో— హాంక్టి రూపాయికి మూడు హాంది! ముచ్చటగా చెప్పారు— ఎవర్కి— చెయ్యనా... ఆరా గాలిబు చేయదు అడ్డ తొడిగాను హాండీ నై నై... కద్దో హామా! గుత్తంగా తొడ్గిం చుకోం — గుర్తుపెట్టుకుంటూ పైసాలు పట్కొ— తొడిగిన ఉంచాలా— ఇదీ బేరం లాక్కో— క్యా మద్స్నల్ హాండీ! వలి మద్రిక మద్స్నల్— అరేహోమత్నం... హో... మాలావు తొడ్గిం చుకున్నారు— (అంటూ అక్కడినుండి మరో చోటికి కెళ్ళారు) గాజులోయ్ — గాజుల్—

పూరుముందు కొచ్చేటల్కి ఉదాన్నా కొట్కి జోల తగిలించుకుని... యెదురొచ్చి వచ్చినార్... గబ్బిలం మొఖం నాకొప్పు — అసల్ మీ జాతికన్న మాయరోగం ఉండి. హాంక్కి హాండీ! వచ్చినప్పుడు హాంటూర్... పొయ్యేటప్పుడు .. పాలికేకలు పెడతారు — క్యా మద్స్నల్ హాండీ? తొడ్గించు కుంటేనే... నాకి వచ్చిడించుతారు— తెల్చేయి చక్క— హాండీ? గట్టిగా తొడ్గకపోతే... మొఖమొచ్చిన తుప్పావు పుడ్తారూ హాండీ — మీకి! [వెనక్కి వచ్చి సంచిక్రింద పెట్టాను.]

మండీపేరు... హేమిటి అన్నారూ? సిన్నప్పుడు చూసి నాను. అప్పుడు నీకి... లంగాలు కడతన్నారు — హాణీ లెవ్వ యేసిన్నావు? మొన్న మొన్న... అప్పుడు నీకి గురించి మీ అమ్మ సెబుతావుండేది — మా సుబ్బలచ్చిమి... సురుకైన పిల్లదని — దేఖో సుబ్బలచ్చిమిగారూ! అరే... హే దుక వచ్చా... అట్టాగున్నావేమ్కుంటావు? పేరు మార్చుకుంటే...

గదండీ... మగనా కొడుకుల్ — అమ్మతోడు — అస్మంటి జాతకం వుందిహా, డీ మీరాకి ? ఇంకో యేడు గడ్సిపోతే... మద్రి నుంచి యూనివిరాసి కొచ్చిపోతార్ — అప్పుడుహాండీ ... బేగాలు మాదీ ఘర్ ముందు కుక్కల్లా పడోకుండహాండీ? బుక్కు సెయ్యటానికి ? బగా సెయ్యిసావువమా ! ఆరేతూ ... క్యా మద్సిహాండీ మీరాకి ? గజల్ తొడ్గేవాసికి ... కాదుహాండి... జాతకం సూసి సెప్పతాను నాక్కి ? కొంచెం కొంచెం మాలుంహాండీ — అయితే మటుక్కు... జయశీల గారూ ! మద్రాసు నగరంలో మజిలీ వున్న తెల్గుబిడ్డల్ ... అందర్కి జాతకం తెల్సునహాండీ — ఏదీ... హాత్ సూపండి — [ఆమె చేయి పట్టుకొని... ఆనందపరవశుడై ... పిల్లిగడ్డం నవరించుకున్నాడు. కుచ్చు టోపీ... విదిలించి మళ్ళీ పెట్టు కున్నాడు.]

వ్వా ! వ్వారేవ్వా ! ఇస్మంటి మంచి హాత్ ఎవర్కి పుట్టిందీహామా ? ఎంత మంచి సెయ్యి !... వెయ్యి రూపాయాలు ఖర్చు బెడితే... పుట్టుద్దీహామా... యిది సెయ్యి ? ఇక్కడ చూశారూ... ఇది... ఇది హాండీ అసల్ది... అసల్ది హాంటే... క్యావ్ ? రవి స్థానంహాండీ — నీకి హాత్ మే... యింత పౌడ్గావుంది వమా ! ఇంతమటుక్కు ఎవ్రుక్కి సూపించలేదూవమా నీవి ? అల్లా ఇల్లా — ఇస్మంటి రేఖ వున్న సెయ్యి దొర్కితే హామా... వదుల్తారూ ? బేగాలు అదీ తెల్వదువమా ? జోస్యతిమ్మం చెప్పే నాకొడుకుల్ —

అసల్కిమందీ సిత్రమైన బతుక్కుహాండీ — మూడు సమత్సరాలు జక్కుబండి తోలానుహాండీ ! మూనెయ్యక కేమిటి చేయ్యమంటార్కికి ? గుర్రం పరుగుదీస్తే... ఆరే

సాయిబూ... మెల్లంగా పోనీరా... కాళ్ళు పట్కుంటాం - అంటాడు నాకీ - దానా కాశ్కు... గుర్రం గన్కు మెల్లంగా నడిస్తే... క్యారే గలిబూ... బుద్ధి గడ్డిబి... సీదా బండి ఎక్కినాక్యాం - వుకూరుమంటూ నడపుతా వేమిటి గుర్రాన్ని? అంటాడు... వుకూరు మొకం నా కొడుకుల్ - నేయూం మీకి సెప్పండి సాయిబ్గారూ! ఎనక్కి జర్గుమంటే ముందుకి జర్గుతాడ్ - ముందుకి సర్దుకోండి సాబూ అంటే... ఎనక్కి జర్గి కూసుంటాడ్ — కైసా కుదురుద్దిసాండి చేలన్ను అందుకుని ... రోటీబుట్టి ... గుర్రాన్ని బాడినీ... అమ్మిపారేసి... గాజుల్ బేరం చేసుకుంటూ బతుకుతున్నానుసాండీ! క్యా నా ముఖామ్ సాండి? ఇస్సంటి అదృష్టం బతుకు... ఇంకోరికి వుందీసాండి? ఎస్సంటి సేతుల్ పట్టుకుంటాను? గాజుల్ తొడుక్కుదానికి? బవాలత్ కుషి బతుకు కాదూ సాండీ యిది?

కాళ్ళు పైనా తల్పోతే... పట్నంలో పట్కురిస్తారు సాండి? లేకపోడా... ఇదే బిజినెస్ చేసుకున్నాను - హోలుక్కు సాయిటివాడి? జమీందారులకు తొడ్గాను — జమీనుకులకు తొడ్గాను. జమీందార్లకు తొడ్గాను - హొక్కోక్ రెండు మారులు... జమీనుమాలినికూడా తొడ్గాను గాజుల్ — మీరూ... యిప్పుడికి కిసాలేటె...; తొడ్గిపోతాను - దేఖో జమీందారీగారూ! అడ్డేరాముడు సిల్కా చూడలేదూ? సాందులో జమీందారుకు గాజుల్ తొడ్గింది... ఎవ్వారి అని? నాకీ కాదూ సాబూ? రాణిసిలక దేఖినైక్యా? రాణీశ్రీకి తొడ్గిందీ... యీ గాలిబు కాదూ సామా! హొక్కొ సాయిటిల్గా... ఘాసపంతులు-నా వాసగాళ్ళు - అదృష్టవంతుల్ - అందాల

నాక్కీముందుగా సెప్తొద్దూహాంజీ! హేమిటి? బకుళశీలగారా? అచ్చా అచ్చా! మధురమైనపేరు...గవర్నమెంటు వారి మందు లాటిపేరు...దేఖోహాంజీ! నాక్కీ తెల్గుక వద్దుతాను... తమరు యిక్కడ వుంటున్నేదూ క్యా? ఇక్కాసెప్పండి... మద్రాసులో హేముంటారు? సిల్మాలో చేరటానికా? ... మంచి బేరం తగిలిందనమాట! మంచి భాత్ చెప్పినావు - అసల్కి నమ్మకమా క్యా... చేడో గాని... బకుళశీలగారూ... ఈ కద్దె ... "బకుళ" అని రెండక్షరాలు పేకుళము దగ్గించుకుంటే... మొత్తమాగిపోతుంది ఏమిటోంత జాతకం - ఝూం ఝూంన ఎల్లిపోటమే - ఆకాశంలో తారలాగ -

జేసినా అయినా ... స్టాటు వుందాక హోనా! క్యా ఆదేఖోహాంజీ మీకి? ఈ గజల్ గాలిబు గారు... గాడె కొడుక్కు తెలిసిన్నారు క్యా? నై నై... నాక్కీ మద్రాసులోనే బతుకున్నాను... మొన్నటి నుంచి - కైతూ హేమిటి? సిల్మాలో చేరటానికి - అరే అల్లా! నీవురుపుల్లల్ అమ్మ సిల్లరమన్న అని తెలిసినారు నాక్కీ? అరే... అయ్యారే!... రేరేరే... ఎందుక్కహాండి... గుర్తు తిప్పకుండా నొప్పుతారు? అగండి జరా! అల్లా అల్లా! పేణం బేజారై పోతా వుంది శీలాగారూ! జరా ఆపండి అంటేను — ఎందుక్కు హేమిటి నా తల్కాయ్? బముప వచ్చిందీమా యిట్లా? జాతకి వచ్చింది! బయట తివచ్చిందీ! వాణిశ్రీ మటుకు... నచ్చింది క్యా? అల్లా దయసూపమన్నట్టు... జాతకం తిర్గబడింది - జాతిరత్నం మారింది ఎల్లూతూంది

దేఖో బకుళశీలగారూ! బకుళసూలిని వుంది చూశారూ? వచ్చినప్పుడు సూపాలండి - ఎగ్గొట్టి పొటన్ను

రాముడు - తూరుపు వద్వర - సూరె చందమ్రిలు — సంసా రంలో సరిగమలు - ప్రియాణంలో పదనిసలు - సిటీల్లో అందరికీ తొడ్డినాసువాండి... గాజాల్... యీరా గాలిబు గాడు శివరంజని బొమ్మ సూడ్లి మావమా ? అందులో నాకీ అగ వత్తేదూ ? హెక్హాహేమిటి ? పెళ్ళి యింటికి... గాజాల్ సూసుక్కారాటు - తీసుక్కాపోటు - వకో జత్ తూజా సెప్పి నాక్యర్ వాండి...

సాగనాగొడ్డుల్ నేరేదాంకి... తారలు దిగివాలి వాండి... అడవాళ్ళ కేమిటీలోటు ? గాలికి ఎగ్గే సీరల్ కట్టుకుంటే - బస్ - వంటినిండా నగలు పెట్టుకుంటే... బస్- హలోక్కి అందమైన నవ్వు నవ్వితే బస్ - ఒక్కసారి కళ్ళు మూసుక్కుంటే... బస్... పని అయినట్లే - దేఖో దచ్చుస్నా కళ్ళు మూసొస్తుండా ... కాళ్ళు పట్టొస్తుండా... ఆ పైకి ఎల్లి నోళ్ళు నాన్ భీస్నై వాండి ! నికీ - నాకీ - హలోక్కీ తెలు సూడ కొడ్బ్రిస్వ్యాంగన... నిజం చెప్పునా - మంపుతిగల్ మాదిరి మారినే... తారలంతా... పైకి ఎల్లతూంకి... తార్ల రాష్ట్ర కహాణి అంటారు? హరే-తూ-కామసూల్ పాడినాకి?

శీలం - గీలం అంటే ... మాలు నై... తూ జా ! జాక్ బేతా జాక్ ! ఇన్లేమా హామా ? పని ఐపోయాన్ని... కళ్ళు మూసుక్కుంటే... తీవ్రతీసుపాండి ! నాకీ వందసార్లు పక్కల్ తీసిపారేసినాం - ఖాయిదా బత్కేబాన్కి... ఛాన్స్ తీక ... హాలోక్కీ - రెండు... పక్కల్ పరిసిన్నాను - ఇష్టా రాదువమా... ఎకే ఛాన్స్ పోరికింది - పేపర్ మీరాస పెట్ట పడింది — తెరగుడ్డ మీరాస బొమ్మపడింది - అది నాకీ పిపి బతుక్కు -

[illegible] పనుల సెయ్యటం ... నాకీ [illegible] అనుకున్నావా [illegible] ? నైనై – పసి [illegible] [illegible] [illegible] కట్టు [illegible] – [illegible] చద్రశేఖ నీకి – [illegible] [illegible] ... [illegible] ... ముసలితనం వస్తాది [illegible] ము[illegible] – [illegible] ... గీసెం... [illegible] నై – [illegible] సూస్తు వుండే [illegible] ... ముగ్గుమీద నిలబడది – [illegible] [illegible] – పైకి ఎల్తాది – ఎంతసేపుహుండి ? [illegible] [illegible] – [illegible] [illegible] [illegible] – [illegible] హూక్డా – [illegible] [illegible] హూక్డా – [illegible] మే[illegible] [illegible] హూ[illegible] – [illegible] [illegible] హూ[illegible] [illegible] ... [illegible] .. [illegible] హూ[illegible] – [illegible] [illegible] హూ దూ – [illegible] [illegible]

[illegible] [illegible] – [illegible] [illegible] – [illegible] – [illegible] [illegible] – [illegible] ... హూక్డా హూక్డా ... [illegible] [illegible] – [illegible] – [illegible] ... [illegible] లి [illegible] [illegible] నై నై ... [illegible] – [illegible] [illegible] –

[illegible] లోపల [illegible] .. [illegible] – [illegible] వుండదు.. [illegible] తీర్చ వుండదు – అందులో [illegible] [illegible] – అందులో [illegible] [illegible] అందు లోనే... [illegible] ... అందులో [illegible] –

[9]

ఒక్కసారిగన్క పడిపోతే.. మందీపేశం .. జరా! కిందవున్న మనిక... పైకిపోతాం - పైనవున్నవాళ్ళంతా కిందికి పోతారు - కిందికి అంటే తెల్వాదు బాబూ? పుడమిపొరల్ని నుంచుంటే. మీకెందు అల్పు నుంచోవాల - దీపిల్లాబతుక్కి అసల్కి ... మిడ్సుబక్కటాన్కి ... మదార్సుటప్లలా తో ... మాటాయిలాలు వుంటదిహాండీ! గుడ్డలుఇండా.. డబ్బుల్ ఇంపా డించవన్ను. సిమటి నట్కుముందే. సేతికైనా దొంక్కారిద్ది- మారాజాలా బతక్కవచ్చు - మారాజాలా సావచ్చు -

ఎందుక్కి పోసుహాండీ? నాల్గురోజుల్ బేగాలు చూసుక్కటాను హామా.. అనక ఎల్లిపోతాను... హెక్కాడుండే బుద్ది రాటంలేదుహాండీ! ఒక్కబతుక్కే యిది- చచ్చిపోయిన అద్మీ.. సావుకారిలా బతుక్కాతాడుగదూహాండీ అక్కడ అత్కల్లు హాక్కావుండె - మళ్ళీహెక్కా బతక్కలంటే- అల్లావగివచ్చినంత పని అవుతుందినాకీ -

జరాపార్బాటు జరిగిపోంది జమీలేగారూ నాకీ - అందెక్కి తగ్గి గాజుల్ తగ్గించుకుని.. పల్లెటూరువచ్చి పడినాం ఎందుక్కి హేమిటి శీలమ్మగారూ? పాండిబజారులేదూహాండీ? లండాచోరు ముండాకొడ్కుల్ అంతా-డా-దూహామా మజిలీ-రెక్కల్ తెగిన పచ్చుల్లాగ... జెట్టుకింద నిల్చివుండరూ హామా! అదీ పాండీ బజారు... నాక్కిదోసూత్రుండినాదు - వుత్తయాద్యామడ్సిహాండీ - బేకారాద్మీ- సిలకల్ని పట్టుక్కి తమ్మంటాడు - మాటల్సెప్పె సిలకల్ని - ఓకసాదుహామా.. గుంటూరునుంచి.. హాంకీ పంచరంగుల సిల్కు ఎగ్రి.. మదార్సులో వాలిందహాండి - తస్యాదియ్యా... అది మంది సితిక్కెక్కి ... సంతోషేసుకుండినాం... మాటల్ సెప్పకుండి

నాన్నాం - మరేద - బిర్రే గానికి...చాలా చాలా వల్యూల్ పెర్చి వుండినాన్నా - తక్కిడోసుకి అప్పగించినాన్నాం - బస్‌హా హా... బస్...యేసెం పడి పడింది...కాళ్ళముందర - సెంటర్లో కూకుంటే...గంటకోసిరి...ఎగిరి...భుజాలమీద వాల్తాయి గానీ...చిన్నతనం కాదూ మామా? ఎగ్గిపుచ్చువాడు మాస్తే ఏమీ అనుకుంటాను - ఇస్సంటి యవ్వారాలోద్దుల్సి యింటి ముంద్రదక...కానియ్యకూడదనూ అనుకోడుతాండే? అంటిల్లా తిర్గుమొఖం పట్టాను -

కైసాహాండీ? బాక్షీ - జాల్ ఆమ్మాలిబతే యూపారం - పంటేసింకా అందాలు పూసుకుని...ఎండా మొఖం కూడకుండా మూర్ఖపుండే మడ్డినికి - బాకీ యిద్దరు బిడ్డల్ కంద్రిని - నికీ...యింతమట్టు కాధీభీకర్ హైం కైసా బోలోహామా? పేరా వుంటాదిహాండి? పూటరిపూటే వుచ్చగలు అక్కూల బత్కలి చుస్తాడి...ఇప్పటికి లచ్చాపడెయ్యటం [illegible] దూమస్నా! ఎప్పూ [illegible]...మొకం హిక్డా కూసేవాడి...యీరా వుంటాదిన్నా? అల్లా ఇల్లా! బేజాను కాదూవస్నా...బతూక?

ఓయమ్మో [illegible] బ[illegible]మ్మగారూ! తన్నాడు జర్గేది హేమిరా [illegible]? [illegible] లడీసి...ముంజేసినాడు - తేత దీసు [illegible]...[illegible] తీసేసి - నఖెట్కో తోసినాడు.. [illegible] బొగోదూ... [illegible]...కేషుపి[illegible]...[illegible]కిబతూకా హేమిరా వుంటాది? [illegible] - ఖికీద్దె బత్కుల [illegible]... కొరాబ[illegible] [illegible]రేబే [illegible] - [illegible] నవ్వుతాపుంటే - కటకటాల్లో [illegible]...[illegible] ... [illegible]మిగల్తాది హాండీ? గడ్డి పాముల్లోంచి మేతదూసి...గొడ్డముందు వేసి

[illegible] - వచ్చి ఆగిపోయిన మూసి... పై అధికార్లు వడ్డే న్నే...
[illegible] మూసంసెన్స్త్రనా వాండి ? నువ్వు [illegible] పో [illegible]
[illegible] ఇంగ్లండ సెన్యూరో మా [illegible]... పోలీసు [illegible] బుం.

[illegible] ఖాత్ - [illegible] బువమా [illegible] - [illegible] కి - [illegible] కి
[illegible]... [illegible] క్రితమ్యార్ - [illegible] టం అ [illegible] ...
[illegible] - [illegible] డి [illegible] సికి [illegible] డో [illegible] కల్లా ను [illegible]
[illegible] గు వులిమించి - తెరమాద [illegible] బ్బట్టు [illegible]... [illegible]
[illegible] ? [illegible] రే [illegible] లీబ్బ [illegible]... [illegible] నో [illegible] ?

[illegible] సెం పట్టించరూ వాండి [illegible] కి ? ము [illegible] సికి [illegible] సెన్యూ
[illegible] ద్రెత్తు తానూ [illegible] ? సి [illegible] తారను సె [illegible] తే.
[illegible] జాల్ గాలిబు [illegible]... గాడ్డే [illegible] పిల్ర [illegible]...
[illegible] ?

[illegible] అందమైన [illegible] లు వో [illegible] నల్...
వాండీ... డైరెక్టర్ [illegible]... [illegible]
[illegible] ? [illegible] అందం ! [illegible] ! [illegible]
[illegible] - [illegible] లాగ - [illegible]... [illegible]
[illegible] వాళ్ళ క్రిసారి - [illegible] స్తే... వద్దూ [illegible] ? వాళ్ళ క్కి
వాళ్ళకి [illegible] ఎక్కి [illegible]... తిప్పల్ [illegible] -
[illegible] యి [illegible] ండి... [illegible] జాల్ [illegible] - [illegible]
[illegible] ? [illegible]... [illegible]... చేస్కు [illegible] -
[illegible] తే బడి [illegible] తాం -

ఏక్ ఖాత్ వాండి! [illegible] బేరం అయితే... నాకి [illegible]
[illegible] ! ఘుర్ ఘుర్కి తిప్పుతాను... గాజాల్ అమ్ముతాను -
[illegible] బతూ [illegible] తాను — [illegible] కై [illegible]
[illegible]... [illegible] ! ఛాన్స [illegible] రే... [illegible]

కొండి-మంచి మంచి మాటల్ సెప్తా వుంటినాన్కి - ఇష్టాంగా ముద్దు సూస్తా వుంటినాన్కరు - నీకె పాటల్ పాడ్తానమా? - ఆడదీమాట... నీక్కీమాటుం బయాశీలగారూ... ఇచ్చామా ఊం కంఠం సూడబోతె కోయిలకంఠం - సుశీలమట్నాన్క బత్కి పోతాదివామా... నీకిముందు - లతామంగేష్కర్ మాటు... నీక్కిగొంతు వింటే... ఎగ్గ్రిగ తు వెయ్యమూవాంది? బూట్కం సెప్పేదా నిన్ను... నాక్కీ... ఊలాటోలా నవ్వొచ్చిని తల్స్తాన్వ్ తాన్కి? ఈ గజల్ గాలిబు కరాయుమద్ది - కరాయుమాటల్ సెప్తాడు... కరారుగా బత్కుతాడు- తక్లోఫ్... నాక్కియుంపాస్తో సిపాన్యసూక్తేసంస్తై పోనూ వాంది!

ముందునీకె... కిదమంటి పైకిపంతే సాలూమా మా? తర్వాత నాక్కీ ఎల్లిపోతాను - ఎల్గదూవాంది! ఇసల్కీనీకె పైకిఎత్తే... నాక్కీవూరుకుంటాను గొన్క? ఆనృసటోనూ? రెండుచేతులలో పట్టోని... ఇలా అలా... నాక్కిపైకిపోతాను - నీదిపేరు సెపోని... బత్కిపోడువాంది... యీగాలిబుగాడు? నాక్కిమట్కు ఏమిరా తక్క? పాటల్ పాడ్తాను - నాటకాల్ ఆడ్తాను, మొకంసిండా రంగుపులిమి... కెమేరాముందు... నిల్చొబెడితే... ఇచ్చం రాజబాబులాగ వుంటనూ వామా! ఆశకంచేసేదాన్ని... వాళ్ళక్కె గదూ బహుమతులు గెలుచ్చు కుండినాన్యం...

దేఖోజయమ్మా! సిల్లరకొట్టుసిట్టిమ్మ సిల్మాతినే టప్పుడు... నాక్కీ సుక్కయ్యదేశం కట్టమని సెప్పినాన్కర్... సుక్కయ్య తెల్వాదమ్మా? సుక్కయ్య... సద్దెకం ఇడిసి వాంది... అకే... ఇగ్యమస్నవాణా నీకె "సూసు బుల్లెమ్మా. పాడుపిల్లడు... పైనపైన పడతనంటడు" రాగయుక్తంగా

పాడుతూ అభినయించాడు] ఇదీ మామాయేశం - కరాచుకేసి న్యారు - నాక్కీపన్నరాక...వద్నూతుండిన్యాం- తర్వాత్ యా పాటికి మందీపేరు...గాంగాంక్కీ...ఊంటూం అయిపొయ్యాది కాదూహాండీ?

నాదీ గొడ్వయిడ్నిపెట్టండి - మడ్ని అన్నతర్వాత ... మన్కి నీతిఫుండ్యాలహామా - పట్నుపుండ్యాల పర్వతీచాల్యటా నికి...మున్నవుండాలి - ఇద్దునపడి వుండిన్యాం అనుకోండి - అగాధంలో మున్గివుండిన్యాం అనుకోండి- ఎంతసేపు వుంటాం? లేచి కిల్చుకోనా? తేందూడకన్నా స్పీడుగా పరుగుతిన్యా మూతాండీ? పేణంకై కూ పోకాదిహామా? మానంకెట్క్ ముండుపోయితిరవల - ఆదిఖాయం - గుటుచప్పుడు...ండా జర్గిపోదూవమా? మూడోకంటిక్ తెల్చిపోతే... ముగ్గోదెరి పొదూ? త్యాబోలై? కిడి...కేపొద్దున ఎల్లి...ం? అరేఅల్లా... ఇంతజహూర్ ఐతే...కైసాకిలన్యా? మర్నే నాకి...హాంక్టి...హాంక్టి బోతవుంది - రెక్కల్... రె... కుచ్చులున్నాయే-ఖాపనాకేలియే...పైసా కూడకి...లు... బతేక్డాన్కి మేత సూపవల? కైసాహాండీ? ఇం...లుక్ బోణీకాలేదు - సంతెక్కలేదు. గాజుత్తోడ్తలే - ...గిర్దు లాగ...గంతతగ్గించుకుని ఘుక్ ఘుక్ కితిర్గి...సు-...కి గ్గి -యి మాటల్ యాపారంతో...మద్దినేలగడ్చిపోయింది-...రేథూ... త్యాలంద్కి వమానికి? తఖ మాటల్ సెప్పే...జల తిర్పుర్యా పమా...పెద్దపద్నల్? వాక్టి నాలికవుంది ... వాక్టి ...టు వుంది - బస్-

త్యాబోత్తేహాండీ? త్యాబోల్తు? రెంజువా...ల్...దోనే దోనేరూపియా - ఇఫ్సూయిస్తార్? ఖానాపీనా ...యే...

చ్చి రమ్మంటార్? క్యామస్సహాండీమీకి? క్యామస్సు గాదు? అల్లామీకిచ్చినిండా మంచితనంపోసినాడు ? గు డెబ్బండా అమృతజలం నింపినాడు — అమ్మ దగానూ! అల్లాతోడు —
సన్నంగా చూసే మాదీ అల్లా... మీక్కి దోసిలినిండా మంచి కోరికలు పోసినవలె — అచ్చా అచ్చా అక్కి లం తలమీద కుమ్మరించవల — [చేత్తో రెండు వంద లు అందుకుని...కళ్ళ కద్దుకుని ... లాల్చీ జేబులో కున్నాడు] న్యా! వ్యాకరేహ్యా! మంచి గుణం అల్లా ష్ట పుంచినాడు — ఇట్లాంటి దేవత మొకం చూస్తే... ంవద్దిరా?...వరం అడ్గితే...యివ్వదూ హానూ అల్లా? గా? నాక్కి ఎవ్వారు? నాది ఏవ్వారు? నీది ఏవ్వారు? మంచిమాట సెప్పితల్కి...మున్సుది...రెండువందల్ ఇచ్చినార్రు — పట్నం ఎల్లేనాక్కి టయ్యారుగా... గ్గారు — ఇది అంతా క్యాకాంహాండీ? అల్లాదయ కె? అలాకనికరం కాదూ?

వాక్కి దెబ్బక్కి...రెండు పిట్టల్ అని సామెత యిన్నేదో గా! అది జర్గితేనవల — ముందుగోణి సెప్పేకుండా — దుట్లం? అని ... అనుమానం వచ్చింది నాకి — కాని వమా!...మీాక్కి గుండెమట్కు ... హిమాలయాపర్వ అంతలావు వుంటాది హాండీ — అమ్మతోడు — ఇద్దో హామా ...అటూ యిటూ నడ్చి సూపండి నాక్కి! [ఆమె నడు టూ...చుట్టూ తిరుగుతూ...తలఎగరవేస్తూ ... చప్పు ు ఆడిస్తూ...తమాషాగా ఆనందపడిపోయాడు] అచ్చా — ఖత్ అచ్చా — న్యా! న్యా! నాకు కామన్సాల్యం చేసి

ఘుస్సాయించ్చి రమ్మంటూర్? క్యామస్సహాండిమీకి? క్యామస్సు హాందీహూఁ? అల్లామీకి దిల్లునిండా మంచితనంపోసినాడు హాయ్మా? గుండెల్నిండా అమృతజలం నింపినాడు — అమ్మతోడు జరూర్నా! అల్లాతోడు -

సల్లంగా చూసే మాదీ అల్లా...మీక్కి దోసిలినిండా. మంచి మంచి కోరికలు పోసుంవలె - అచ్ఛా, అచ్ఛా అల్లీ ర్యాగా...తలమీద కుమ్మరించవల — [చేత్తో రెండు వంద కాగితాలు అందుకుని...కళ్ళ కద్దుకుని ... లాల్చీ జేబులో దాచుకున్నాడు] వ్వా! వ్వారేవ్వా! మంచి గుణం అల్లా మీక్కి పోష్ట పుంచినాడు - ఇట్లాంటి దేవత మొకం చూస్తే... యేసెంవస్థా?...వరం అడ్గితే...యివ్వదా హాయ్మా అల్లా? నీకీ ఎవ్వార్రె? నాకీ ఎవ్వార్రె? నాదీ ఏవ్వాడు? నీదీ ఏవ్వాడు? వాక్కీ మంచిమాట సెప్పితిల్కె...మున్నూరు దిం...రెండువందల్ నాకీ...యిచ్చినార్రు - పట్నం ఎల్లేనాక్కె తయ్యారుగా... నిల్చినార్రు - ఇది అంతా క్యాకాంహాందీ? అల్లాదయ కాదా? అలాకనికరం కామా?

వాక్కీ దెబ్బకీ...రెండు పిట్టల్ అని సామెత యినేవో హాయ్మా! అది జర్గితీరవల - ముందుజోణే సెయ్యకుండా - కై సాయిబుల్లం? అని ... అనుమానం వచ్చింది నాకి - కాని దేఖో వమా!...మీక్కి గుండెకుట్కె ... హిమాలయా పర్వతం అంతలావు వుంటాది హాందీ- అమ్మతోడు- ఇద్దో హామా జరా...ఇటూ యిటూ వద్ది సూపండి నాకీ! [ఆమె వడుస్తుంటే...చుట్టూ తిరుగుతూ...తలఎగరవేస్తూ ... చప్పట్లోవీ ఆడిస్తూ...తమాషాగా ఆనందపడిపోయాడు] అచ్ఛా- బహుత్ అచ్ఛా - వ్వా! వ్వా! నాకు బొమ్మనాట్యం చేసి

నట్టు గుండాదివమా - నీదీనద్కూ - జడ లేదుహామా...జడ రెండు భుజాలమద్దిన కన్పూతూంటే ... గుండె ఎగ్గిరి ఎగ్గిరి పోయిందిహాంది - పైటచెంగు - లేదు హామా...నీకి వచ్చి నప్పుడు...లేసి - పైకి ఎత్తింటే...మనసు ... ఆకాశంపైన వాలిందిహామా - నీకికట్కూ తారధానన్నప్పుడు హాంది... తపిసీలు వస్తే...తలబాడికింద పెట్టాను - అమ్మతోడు -

- భీబోలో జయమస్యా! నాన్న చెప్పి బోలో - బహాయత్ కుషీ కుషీ ఖాత్ బోలో - ప్రయాణం కెబూబ్? అబ్బా - సుబో...ఎంతే...రేపు! అబ్బా...నా కేతయ్యార్ - ఉర్సన్లో మూడి రాకపోతం...పిల్లిలా గాణిని ... ఎదురు తుస్తూ వుంటాను - అన్నా అబ్బా...కల్ కౌంగ్ - అత్తారాపురాసు కోని...అగరబత్తి వెలించుకొని...ట్లాకి కొబ్బరికాయ ... కొట్టొని...చాదీజోరు లేదూవమా...జోరు...దాక్కే వక్ ముద్దు పెట్టోని...పంచవగా ... యూలవ్రిరాగం ఉర్సన్లో పాల్తాను హాంది - రెక్కల్ గట్టోని రాదూహాంది! మూటతఖరావస్తే ... ఎద్దురాలు సెప్పలేదూహామా ... ఎత్తు...బస్ - వను నే...[అంటూ సంచీతీసుకుని...చరచరా తమాషాగా నడుచుకుంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు - సన్నని ప్రశాస్త్ర సంగీత ధ్వనులతో తెరజారి పడింది.]

బానిసోడు

[ఆ పూరి మధ్యలో అందమైన మేడ. ఆ మేడముందు అస్థిపంజరంలాంటి పుల్లిగాడు నిలబడి వున్నాడు. అతని వయస్సు దాదాపు నలభై నిండాయి. ఎముకల గూటిని కప్పుకున్న శరీరం. ఎప్పుడో ముడతలు పడింది. చిరిగిన అరచేతుల చొక్కా, పైకి ఎగదోసిన పంచె — నెరిసిన వెంట్రుకలలో పెరిగిన గడ్డం, జుట్టు పుల్లిగాడి ఆభరణాలు. అతని మస్తిష్కంలో మెరిసే ఆశ అతన్ని యింకా బ్రతికిస్తుందని చెప్పవచ్చు.]

పుల్లి: పుల్లిగాణ్ణి దొరా! సూడెంలో గురవాయ్ తమ్ముణ్ణి.

మూడ్రోజులున్నండి ముద్దెత్తలేదు బాబూ! ముసురు పట్టి. బిడ్డా పాపల్ని ఆకలి కప్పగించింది. పస్తులతో పిల్లలు వడిపోయారు దొరా! గాదె తెరిసేసరికి - నా పెళ్ళాం పిల్లలూ గాలిమేస్తారు బాబూ! జాలి చూసండి. అట్టంటారేం దొరా! పొద్దున్నేదిండగ్గర్నుంచి ఎద్దులాగ, ఎనుబోతులాగ మీ పొలంలోని చాకిరీ చేశాను గందా! చెమటోడ్చి చవిటి చేన్ని నీళ్ళతో కన్నీళ్ళతో తడిపి రాజనాలు పండించి మీ గదిలో నింపిది నేనగా దొరా!

కూలిచ్చారా? కష్టానికి సరిపడా ఖరీదు కట్టి, కూలి గింజలు అప్పుడే కొలిశారా? అంతేగా దొరా! ఆంతమటుకేనా మీ బాధ్యత? నమ్మి బతుకంతా మీకే అమ్మి రేయీ పగలూ తెలవక, ఎండా వానా ఎరక్క తిండీ తిప్పలూ తినక తమ కొట్టాల్లో పశువుల్లాగ పని చేసే ఈ పుల్లిగాడు మీ యింటి కాపలా కుక్కలాటి వాడు కాదా బాబూ!

అసలు మీ కొట్టాల్లో వుండే గొడ్లుకన్నా విలువ వుంటాది గాని - ఈ రెండు కాళ్ళ గొడ్డుకి విలువే

లేకుండా పండగవాడన్నా ఇంటికాడ వుండకుండా రెక్కలు ముక్కలు చేసుకుంటిని గదండీ !

దొరగారూ ! మీ కాళ్ళకు మొక్కుతాను నేను లెత్తి దణ్ణం పెడతాను శాశ్వతంగా మీ యింటి గుమ్మంలో కాపలా కూకుంటాను ఈ ఒక్కపూట నా బిడ్డల్ని బతికించండి. పోలేను సూకలన్నా గంగులో పొయ్యంకి దొరా ! గంజి కాముకుని తాగుతాం.

మీకాడ కరువొచ్చినప్పుడు పుచ్చుబట్టిన జొన్న గింజలు గూడెంవోళ్ళకిచ్చారు. వాళ్ళంతా మీ పేరు చెప్పుకుంటూ, రొట్టెముక్కలు చేసుకుని బతికి — ఇప్పటిదాకా మీ చేలల్లో పని చేస్తూనే వున్నారుగా దొరా ! అసలు నేను బాకీ పడనేలేదు గదండీ !

ఏమంటారు ? ముఖమెత్తుతుంటారా ? లేకపోతే మురిగి చావమంటారా ? ఏం బాబూ ! పనోడిమీద యికోసం లేదా ? ఈ బానిసోడిమీద అమాత్రం బాధ్యత లేదా ? అర్ధాకలితో, నిద్ర కళ్ళతో ఆలూ పిల్లలూ అయ్యో లచ్చిమిగా అంటూ మా ఆకుతోటల్ని బాగు చేశాంగా దొరా ! తమ వంటికి మురికిపడితే

నీళ్ళు తోడి సబ్బుతో వళ్ళంతా రుద్ది కండువాతో ఒద్ది కరమటింటో కక్కలేసి తమర్ని పందుర్లోబెట్టి కాళ్ళు పట్టి నిద్రపోయేదాకా కాళ్ళ దగ్గరే కాచుకుని కూకున్నానుగా బాబూ !

అవునయ్యా, బానిసోణ్ణి ! మీ పాదాల కాడ బతికే బానిసోణ్ణి ! అడుగులకు మడుగులొత్తి తొత్తులాగ, కుక్కలాగ బతికేవుండే బానిసోణ్ణి దొరా ! ఇవటికి ఆకలై పోద్దని పాసిముఖమున్నా కడక్కుండా అట్లుతోమి, యిల్లు చిమ్మి, కాఫీ పెట్టి మీ నోటికి కందించేదాకా అమార్గాపడ్డ బానిసోణ్ణి బాబూ ! అందుకని ఒంగు చాపితే తొంగిచూట్టం లేదా మీరు! కాదూ ? కాదా బాబూ! మరేమిటి నా మీదకసి ? ఎందుకట్టా మౌనంగా వుండిపోయారు ? నా పెద్ద కొడుకును చదివిస్తున్నాననా ? అదేంటి దొరా ? అచ్చరం ముక్క తెలవని మాలో వాడొక్కడె పదూకున్నాడు. కడుపు నాదుకట్టుకుని, ఆకలి రోగానికి కళ్ళూ చేతులూ ముడేసుకుని కాలీ కాలీ - పేగులు మాడి మాడి న్నుపట్టిన పేగాలతో వాడొక్కణ్ణి సదివించుకున్నాను దొరా! జాతికక్కరకొస్తాడని వాణ్ణి

అక్కరలన్నీ తీర్చి ఆఖరికి వున్న కొంద్ర నేల మీకే అమ్మేసి బిచ్చం దాకా నట్టుకొచ్చాను దొరా! ఈ మెట్టు దాటితే వాడికి వుద్యోగం వస్తుంది. వాడి బతుకేదో వాడే బతుకుతాడు. అదేగా నేను చేసిన తప్పు? అందుకే మీరు అంతు పట్టించుకోటం లేదా?

ఎందుకని దొరా? అదేమంత తప్పు? కూటికి లేపోతే కన్నబిడ్డను చదివించుకోగూడదంటారా! మీ వాళ్ళ దగ్గర పడివుండే బానిసోళ్ళు చదూకోటమే తప్పా?

అర్థమయింది దొరా! బాగా అర్థమయింది. ఇంత కాలం నేను చేసిన చాకిరీకి, సేవకి కన్నీళ్ళే ఖరీదని యిప్పుడే తెలిసింది బాబూ!

ఆ మాటనకండి దొరా! పుట్టిన తర్వాత, బట్ట కట్టిన తర్వాత ఈ చేతులు మీ చాకిరే చేశాయి బాబూ! ఈ పళ్ళంతా మీ ఉప్పు పులుసు తినే బతికింది నేనే కాదు దొరా! నా పెళ్ళాం పిల్లలూ కూడ మీ మాటకే కట్టుబడి, మీ చాకిరికే యిట్టుబడి

యింతకాలం కాలం వెళ్ళబుచ్చాం దొరా! కాదు మీరారన్లేరు!

కాకపోతే నా పెద్దకొడుకు ఒక్కడే మీ గొడ్డు కాయలేదు వాడొక్కడే మీయింటో అంట్లు తోమ లేదు. వాడు ఒక్కడే మీ అడుగులకు మడుగులొత్త లేదు. అ తేగా బాబూ! అంతేగా?

ఏమంటారు? వాడు పెరిగి పెద్దవాడైతే మీ పెద్దరికానికే ఎసరుపెడతాడా? లేదుబాబూ! అటువంటి యధవపనులు వాడెందుకు చేస్తాడు? వాడసలే నోరు లేనివాడు. పదిమందిలోకి వస్తే ఏం మాట్లాడాలో తెలీనివాడు. వాడికి మీరారంటే ఎంతో భక్తి దొరా! ఎంతో ప్రేమ!

ఆదేంటి దొరా! నారిగాణ్ణి! మొగరానికి కట్టేసి పగ్గంతో వళ్ళంతా వాచేలా కొడితే వాడు నోరెత్తాడా? కందిచేలో ఎకిం మాద్దెట్టుకుంటే, దాన్ని నావిట్లోకి పిలిపించి సందేలటవ్వాడే చెరిచి, అవట గించి యీధిలోకి నెట్టేస్తే వాడు నోరెత్తాడా?

అంతదూరం ఎందుకుదొరా! పోలిగాణ్ని ఏం చేశారు? పీణాం తీశారు - ఆ శవాన్ని కాలవలో తోసేశారు. ఆయేల నా కొడుకు నోరెత్తాడా? లేదు బాబూ! వాడు గ్యానం కలిగినోడు — పెద్దంతరం, చిన్నంతరం ఎరిగినోడు. అందుకే దొరా! నోరు మూసుకుని వూరుకున్నాడు. ఏమిటి? వాడు మీకిం గలం పెడుతున్నాడా? వూళ్ళో కుర్రాళ్ళందరినీ కూడగడుతున్నాడా! కూలిజనాన్ని రెచ్చగొట్టి - సంఘాలు పెడుతున్నాడా? దొరగారూ! వాడసలు మీ జోలికి రాడు లేబాబూ! మీ మీదక జోక్యం కలిగించుకోడు.

ఏమిటి! వాణ్ని యిక్కడైనా మీ యింట్లో జీతం పెట్టుకుంటారా? వాడి జీవితాన్ని తాకట్టు పెట్టుకుంటారా? కావాలంటే ఎంతయినా పట్టుకు పొమ్మంటారా? వద్దు బాబు! అంత కోపం మీకొద్దు- అయ్యగోరూ! మీదగ్గరచేసిన బాకీలు కోసం... మయ్యచేసిన చాకిరీ చాల్లేదు - నేనిప్పటిదాకా చేసిన

ఆ బాకీ తీరలేదుగా దొరా! మళ్ళీ పాతబా
బంధానికే కట్టేయమంటారా? వాడి వంటంటి బలి
కను - కొట్టేవామంటారా? లేదు బాబు! అల
జరగటానికి వీల్లేదు.

ఏమిటీ? నన్ను పైకి రమ్మంటారా? ఆదేం
దొరా నేను పైకి రాకముందే - తమరే కిందికొ
మంచిది. అబ్బా! (అంటూ దెంప జేత్తో సట్టు
న్నాడు - బాధగా మూలుగుతూ) కొట్టండి దొరా
ఇంతకాలం కడుపుకొడితేనే మాట్లాడలేక పోయాన
ఇప్పుడు దెంపమీద కొడితే యింకేం మాట్లాడగల
దొరా! అయ్యోగోరా! ఆ మాట మాత్రం అనక
డి. యింకెంతకాలం సయించమంటారు? ఇంకెన్నా
ఈ బానిసబతుకు యీడ్వమంటారు! లేదు దొరా
నాలో సహనం చచ్చిపోయింది, ఓపార్పు లేని జీ
తంలో - ఓర్పు లేనేలేదు బాబు!

ఏమంటారు దొరా! వళ్ళు బలిసిందా నాకు కకళ
నెత్తిమీదికొచ్చాయా? (నవ్వాడు ఏడుస్తూ) ఎం
మాటన్నారు దొరా! నా గుండెలు చీలి

చూడండిదొరా! మీకోసం గుడికట్టి వుంచాను. హృదయాన్ని ముక్కలు చేసిచూడండిబాబు! ఆ ముక్కల్లో మీముక్కా ముఖం వుందో లేదో తెలిసిపోతుంది దొరా! యిప్పటిదాకా యీ శరీరంమీదే- మీ వుప్పూ వులుసూ తిని బతికింది- తమర్ని బతికించింది. కాని దొరా! యికనేనూ ఊడిగంచేయలేను- అబ్బా! (అంటూ మళ్ళీ రెంట చేత్తో పట్టుకున్నాడు. పెద్దగా అరిచి)దొరా! మీరు తొందరపడుతున్నారు! అసలు నేనేం తప్పుచేశానని- చెప్పుతీసుకొని దెబ్బమీద కొట్టారు! నోరెత్తడమే తప్పయితే యిక నాలాటి బక్కచిక్కిన పేదోడు నోరు తెరిచి బతికేదెప్పుడుదొరా? నేను నాయాకణ్ని కావాలని రాలేదుబాబు! నా కొడుక్కి ఆ వుద్దేశ్యం యింతవరకూ లేదు

ఏమిటీ? పగ్గాలు తెచ్చి నన్ను మొగానికి కట్టి కాటవలిచేత్తారా? అయినా నోరెత్తకూడదా? ఎందుకని బాబూ? మీరు మమ్మల్ని బ్రతికించారా యింతకాలం? గిద్దెడుగింజలు అప్పిచ్చారా? ఆలా

దుగ ఎద్దులా చాకిరీ చేశాడు. కాని అప్పు తీరలేదు. ఇంకా పెరిగింది. నేను పెద్దవాణ్ణయి ఆ అప్పు తీర్చడానికి బతుకంతా అర్పణచేశాను. అంతేకాదు దొరా! కాసులూ, బిందెలూ, కావడిపెట్టెలూ, ఇనప్పెట్టెలూ మీ ఇంటికే తోలాను. కనీసం కడ్డీకి చాల్లేదు. మళ్ళీ నా బిడ్డలిద్దర్నీ మీ గొడ్లకాడ పెట్టాను.

అయినా అప్పు తీరలేదు దొరా! అంతంలేని బాకీలకు అసాంతంగా చాకిరీచేసి కూడు లేక కుల సతుల మానాభిమానాలు మార్కెట్‌లో అమ్ముకోవడం నాకిష్టంలేదు. అందుకే పోతున్నా - మీ యింట్లోంచి వెనక్కి పోతున్నా - తరతరాల బానిసత్వంనుండి బయటికి పోతున్నా. అబ్బ! (ప్రాణం సుడిపడినట్లు బొమికలు తిరిగిపోయాయి. ఆయాసంగా మూలుగుతూ మళ్ళీ మౌనంగా నిలబడిపోయాడు) దొరా! కొరడాలతో కొట్టి నవ్వు హాసం చేసినా యిక మీ బానిసగులకు మాడుగులో తే కాలం గతించింది బాబూ! కాలంమారింది. చట్టంమారింది. మీలాంటి భూస్వాముల దౌర్జన్యాలు అరికట్టి, హింసాకాండలు ధ్వంసంచేసి - నిరుపేదల కన్నీళ్ళు

మేము అటే వెళతాం - అక్కడే చేతులు చాపుతాం - వారిచ్చే డబ్బుతో నీతిగా పనిచేసి - కాస్త నిలకడగా డబ్బు కూడబెట్టి - వేళకింత కూడుతిని - బిడ్డల్ని బతికించుకుంటాం - ఏమిటీ? మీ చాకిరీ ఎవరు చేయాలనా? అసలు మేము పుట్టింది ... మీ చాకిరీ చేయడానికేనా? మీ గుడ్డలుతకడానికీ, మీ బిడ్డల్ని ఎత్తుకోడానికీ, మీ అంట్లు తోమడానికేనా?

లేదుదొరా! ఇక ఆలా జరగటానికి వీల్లేదు. మీ గాదికింద బతికే పందికొక్కులే నయం. మా కన్నా యింటిముందు కాపలాగాచే కుక్కలే నయం మా కన్నా మీ సావిట్లో పచ్చగడ్డి మేసే గొడ్లే నయం. మాకన్నా వాటికి వేళకింత కూడుంది- నీడుంది- కాస్త విశ్రాంతివుంది. కాని దొరా! మేమూ మనుసులం- చీమూ నెత్తురూవున్న మనుసులం. మంచీ చెడూ తెలిసిన మనుసులం. సాటిమనిషికి సాయపడి, ఆకలంటేజాలిపడి, కష్టపుగోదయినా కసి యింత పెట్టి కలిగే సహనం, సానుభూతి వున్న మనుసులం దొరా!

అయినా మాకు విశ్రాంతి లేదు. క్షణంతీరిక లేదు. కట్టుకోడానికి బట్ట లేదు. వుండానికి నీడ లేదు- బాబు! కలవారింటి ఆడవాళ్ళు కట్టిపారేసిన పాతచీరల్లో - మానాన్ని, సిగ్గునూ దాచుకొంటున్నాం దొరా! చచ్చిన రోజు కూడా కొత్త గుడ్డకు నోచుకోలేని యీదవ బతుకు బతుకుతున్నాం దొరా! యింతకాలం తమరు తిని, విసిరి, వీధిలో పడేసిన విస్తళ్ళలో మిగిలిన మెతుకుల కోసం కొట్లాడుకుంటున్నాం దొరా! యిప్పటిదాకా.

అందుకే దొరా! మాకీ బతుకొద్దు. బానిసత్వంతో మగ్గిపోయే బతుకు వద్దే వద్దు. కాస్త ప్రభుత్వం విసుగెత్తుతున్న గాలిపీల్చుకుంటాం. అయ్యాగారూ ... ఇంక మీ పని మీరే చేసుకోండి. మీ దారి మీరే చూసుకోండి- మీ చాకిరీ మీరే చేసుకోండి.

ఏమిటీ! ప్రభుత్వం మీకు అండగా వుంటుందా? లేదు బాబు! భూస్వాముల దౌర్జన్యాలకు ప్రభుత్వం ఎప్పుడూ సాయపడదు దొరా! మీ హింసాకాండలను ...రిచే అదను వొచ్చిందిబాబు! మీ అత్యాచారాలను, ...నుమానాలను అంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

దొరా! అదిగో గూడెంలో జనం కట్టుకట్టుకొని వచ్చేశారు దొరా అప్పయ్యా! వాళ్ళకందరికీ నాయకుడు నాగోడుకే! వాళ్ళు తలుచుకుంటే మీ యింటిగుమ్మాలు విరిచేస్తారు. ఈ మేడల్లో పేర్చిన ఇటుకల్లో వీళ్ళందరి చెమట, శక్తి వున్నాయ్ దొరా! కోపంవచ్చి వాళ్ళు పిడికిలి బిగిస్తే పునాదులు కదిలి పోతయ్ దొరా! అవసరమైతే సమాధులు కూడా కడతారు బాబూ!

దొరా! వాళ్ళను ఆపండి మీ మనసు మార్చుకోండి. క్షమాపణ చెప్పుకోండి. లేకపోతే మీ నిరంకుశత్వం నిర్మూలన చేయకుండా తిరిగి వెళ్ళరు దొరా!

ఏమంటారు? పోలీసులకు ఫోన్ చేశారా? చేయండి దొరా! తెగించి యిక్కడిదాకా వచ్చిన గూడెంలో జనం గుండెలయినా అప్పగించి న్యాయానికి ఎదురు నిల్చి పోరాడుతారు బాబూ!

ఇక మీ పెద్దరికాన్ని క్షమించే ఓపిక మా జనానికి లేదు. మీ పెత్తనం పేదల్తో వలు పట్టిస్తుంటే మా ప్రజాప్రభుత్వం కూడా వూరుకోదు దొరా! తగిన

చర్య తీసుకుంటుంది. సమయం దొరకగానే-సందర్భం కలిసి రాగానే మీరూ అంతా చూస్తారు. అంతే బాబూ! అంతే !

ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి !

భారతీయులెప్పుడూ బానిసలు కానేకారుదొరా ! బానిస బంధాలు తెంచుకొని బయట పడిన భారతీయులంతా మీరా బండారం బయటపెడతారు. స్వతంత్ర జీవనం సాగిస్తారు. స్వజాతి గౌరవాన్ని నిల్పుకుంటారు దొరా! నిల్పుకుంటారు. (అంటూ వడివడిగా అడుగులు వేసుకుంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు.)

[తెర జారును]

విప్లవ కారుడు

[మాసిన బట్టలు, పెరిగిన జుట్టు, మస్తిష్కంలో ముసిరే ఆలోచనలు, పరిస్ఫుటంగా ముఖంలో కనిపించే దృఢ నిశ్చయం అతని ఆభరణాలు. ఎవరో అతన్ని నెడితే క్రింద పడిపోయాడు. తిరిగి లేని శక్తిని కూడగట్టుకొని మెల్లగా లేచాడు]

విప్ల : అవునూ.. అవునూ.. అవును ఎన్నిసార్లు చెప్పాలి మీకు ? నేనోగమ్యాన్ని-అదీ తెలీదా? దేశ పురోభి వృద్ధికి పునాదిని. చైతన్య స్రవంతిని. అంటే విప్లవ

కారుణ్ణి. సమైక్యత ఆశించేవాణ్ణి, సమసమాజ స్థాపనకై తపించేవాణ్ణి- మార్పు కావాలి. దేశ ప్రగతికి, ప్రయోజనానికి మార్పు మొదటి మెట్టు అందుకే నన్నిక్కడకు తీసుకొచ్చారా? (నవ్వాడు హాస్యం పెదాలమీద లాస్యం చేసేలా.)

హేయ్! అహంకారం పెదాలకు పూసుకొని- అధికారుల్ని నా అరికాళ్ళకింద పెట్టుకొని నాటి మనుషుల్ని చైతన్య రహితుల్ని చేసే నా దౌర్భాగ్యం యిక ముక్కలైపోతుంది.

అశ్వ: (ఎవరో కొట్టినట్లు చేయి చెంప మీద పెట్టుకున్నాడు నిప్పులుచిందిన కళ్ళతో) కొట్టరా- కొట్టు- మరో చెంప మిగిలేవుంది. కొట్టు- నువ్వుకొట్టే ఒక్కొక్క దెబ్బ భరతమాత పసిగుండెల మీద తగిలి- తగిలి- హృదయంలో ఆరనిజ్వాలలు రగిలీ- రగిలి- ఇప్పటికే నీరశించిన కన్నీళ్ళు కార్చి కార్చి- నా నిరంకుశ పాలన నిర్మూలన చేయాలని ఉడికిపోతుంది చూడరా- చూడు.

అవును నీకు జాలిలేదు, దయలేదు, దాక్షిణ్యం లేదు. ఇక్కడ బాధ అంతకన్నా లేదు.

ఏమిటి? కాల్చేస్తావా? కాల్చరా కాల్చు- తుపాకితూటాలకు భయపడే పిరికగుండె కాదురా నాది. ఈ గుండెల్లో ఆరనిమంటలున్నాయి ఈ కన్నులలో ఎర్రనిజ్వాలలున్నాయి. ఈ హృదయంలో తీరనిపగ, ప్రతీకారం ప్రజ్వరిల్లుతున్నాయి. ఎందుకో తెలీదా నీకు? మాకు జరిగిన అన్యాయం ఏమిటో ఎరగవా నువ్వు?

అవును. కడుపునిండిన వాడికి కన్నీటికథ అర్థంగాదు. ఒకసారి కళ్ళుతెరిచి ఇటు చూడు. తిండిలేని తెలుగుజాతి బిడ్డల్ని చూడు. సిగ్గునీ రొమ్ముల్నీ కప్పుకునేందుకు బెత్తెడుగుడ్డ లేక పసిబిడ్డల్ని అడ్డం పెట్టుకున్న ఆడపడుచుల్ని చూడు. తాగటానికి తల్లి రొమ్ముల్లో పాలుకరువై — ఏడిచీ ఏడిచీ గొంతెండి చంకల్లోనే ప్రాణాలు విడుస్తున్న పసిగుడ్డుల్ని చూడు.

గోడలకి బదులు గోతాలడ్డు కట్టుకొని- కన్నీటి కాపురాలు ఈడుస్తున్న కష్టజీవుల దౌర్భాగ్యం చూడు.

ఏమిటి? అదంతా వాళ్ళకర్మా? వాళ్ళంతా తెలుగువాళ్ళు కారా? కూడూ, గుడ్డా, నీడా సమంగా అనుభవించే అదృష్టం వాళ్ళకు లేదా? [illegible]

రాపిడి- తరతరాల దోపిడి- ఏమిటి అని అడిగే వాక్కు కూడా లేదా? ఎందుకు లేదు?

దేశసంపద ఏ ఒక్కడి స్వంతం కాదు. ప్రజా స్వామ్యపాలనలో, ప్రగతిపథంలో ప్రతి మనిషి సమైక్యతకు, సమసమాజనిర్మాణానికి పూనుకోవడం తప్పకానేకాదు. చరిత్ర చెప్పిన నగ్న సత్యాలను యుగయుగాల నుండి ఉక్కుపాదాలతో తొక్కేస్తున్న మీ నిరంకుశత్వాన్ని నిలువునా పాతెయ్యడమే నా లక్ష్యం. ఆలక్ష్యం చేసి - భారతీయుల్ని బానిసలుగానే బతుకమని శాసించే మీ అమానుషాలు అణచివేయడమే నా సిద్ధాంతం.

రేయీ, పగలూ మరచి, ఆలూ, పిల్లల్ని విడిచి చెమటోడ్చి, చాకిరీచేసి, సువర్ణరాసులు పండించి, మీ గాదెలు నింపించి కూటికోసం రైతుకూలీలు కులసతుల శీలాలు, మాంగల్యాలు తాకట్టు పెట్టుకోవాలా?

ఏమిటీ అన్యాయం? నగలూ, నా జూకలూ, మెట్టెలూ, ఇనప్పెట్టెలూ అటకరకే మార్వాడీ షావులలో తాకట్టుపెట్టి మిగిలివున్న వరువులు కూడా మార్కెట్‌లో అమ్ముకోడానికి సిద్ధమైన శ్రమజీవుల్ని ఆదుకునే అవసరం మీకు లేదా? పరదేశాలకు

న్నా కుదువబెట్టి కలుపుతూ కూర్చున్న
మటి వాళ్ళ బాధలేం తెలుస్తాయి?

శం మాది. ఈ సంపద మాది. ఈ ప్రకృతి
ప్రతివస్తువూ, ప్రతిమనిషీ అనుభవించే
ు. గాలి, నీరూ, నీడా సమంగా
చే అర్హత అందరికీవుండాలి. కాదనే వాళ్ళ
ఏచట్టానికిగానీ లేదు.

ా మనుష్యులమే! మాలోనూ రక్తమే
వుంది. అయినా మేము మునుపటిలా లేము
చేతులూ ముడేసుకొని విచారంతో మూలన
తే మా ముసలివాళ్ళు మా ముంగిటకొచ్చి
ల్లి, ముగ్గులు అల్లి, నీళ్ళు తోడి, కాళ్ళు
ాను ఏపుకోవడానికి తరమటిళ్ళలో బట్టి
మీద పక్కలు పరిచి జోలపాడి జోకొట్టి
తించింది.

ప్రజాస్వామ్యం. ప్రజల ప్రతినిధుం
. అందుకే అధికారం మా చేతిలో పెట్టింది.
అగ్రస్థానాలు మాకిప్పగించింది. అధికార
ాద దొర్లడానికి అవి మా స్వంతాలు కావు.
లం మేము క్షమించాం. సహించాంకూడ.

ప్రభుత్వాన్ని చేతబట్టి కులుకుతూ కూర్చున్న మీకు ఎదుటి వాళ్ళ బాధలేం తెలుస్తాయి?

ఈ దేశం మాది. ఈ సంపద మాది. ఈ ప్రకృతిలో పండే ప్రతివస్తువూ, ప్రతిమనిషీ అనుభవించే హక్కుంది. గాలీ, నీరూ, నీడా సమంగా అనుభవించే అర్హత అందరికీవుండాలి. కాదనే హక్కు నీకుగానీ, ఏచట్టానికిగానీ లేదు.

మేమూ మనుషులమే! మాలోనూ రక్తమే ప్రవహిస్తూవుంది. అయినా మేము మనుషులలా లేము కాళ్ళూ, చేతులూ ముడేసుకొని మీరంతా మూలన కూర్చుంటే మా ముసలివాళ్ళు మీ ముంగిటికొచ్చి కళ్ళాపిచల్లి, ముగ్గులు పెట్టి, నీళ్ళు తోడి, కాళ్ళు పట్టి, మీరు పడుకోవడానికి పడమటిళ్ళలో పట్టె మంచాలమీద పక్కలు పరిచి జోలపాడి జోకొట్టే కాలం గతించింది.

ఇది ప్రజాస్వామ్యం. ప్రజల శ్రేయస్సే ప్రతినిధుల కర్తవ్యం. అందుకే అధికారం మీ చేతిలో పెట్టింది. అందుకే అగ్రస్థానాలు మీకప్పగించింది. అధికార పీఠాలమీద దొర్లడానికి అవి మీ స్వంతాలు కావు. ఇంతకాలం మేము క్షమించాం. సహించాంకూడా.

అంతేకాదు... సేవ, చాకిరీ, బానిసత్వం, వూడిగం చేశాం మీకు. ఇస్త్రీమడతలు చెరగని బొత్తాల్లో యింకా బొంగరలు పెంచుకుంటూవుంటే మీ చిరు నవ్వులకు మా జీవితాలను శాశ్వతంగా అర్పణ చేశాం. అందుకు మీరు మాకు చేసిందేమిటి? మిగిల్చిందేమిటి? బరువు బ్రతుకులు, ఆకలికడుపులు! (నవ్వుతూ హేళనగా. కోపంగా) పిచ్చివాడా! అన్న బాకీల్ని అప్పేసి చంపి! మిమ్మల్ని కుబేరుల్ని చేసిన కూలీలను చులకనగా చూడకు!

"ఏమిటీ? నీ భవిష్యత్తును బంగారంచేసింది కార్మికులూ, ధార్మికులూ కారా? ఒక్క పూట రైతు నాగలి పట్టకపోతే, చెమటతో నేల తడపడకపోతే మీ ఆడంబరాలు బయటపడతాయిరా! ఒక్కరోజు కార్మికుడు తన నిస్సత్తువ ఫ్యాక్టరీల్లో కష్టాన్నిగా చల్లకపోతే దొరసానులు ఏమౌతారో తెలిసిపోతుందిరా! ఒక్క గంట కష్టజీవి చీపురు చేతబట్టి వీధులు బాగు చేయకపోతే మీ జీవితాలకే మురికి పడుతుంది — ముసుగుపడుతుంది.

అబ్బె (అంటూ క్రింద పడి వాళ్ళ తేరుకుని మెల్లగా లేచాడు) మీ నిరంకుశత్వాలన నిర్ణయాలన

కానిదే నాలాంటి నిర్భాగ్యులకు నిలువ నీడ ఉండదు. ఇలా అత్యాచారాలూ, అవమానాలూ సహించి - క్షమించినంతకాలం మాకీ చెంపదెబ్బలూ, చెప్పుదెబ్బలూ తప్పవు.

ఏమిటీ? నేను అసహాయుణ్ణా? అండలేని తిండి లేనివాణ్ణా? ఒరేయ్! నరోత్తారి నీ చేయి పైకెత్తేస్తే వందలాది ప్రజలచేతులు నీ పీకలమీదకు వస్తాయ్! గుర్తుంచుకో - - నవ్వు - యింకా పెద్దగా నవ్వు - ఆకాశం బద్దలయ్యేంత పెద్దగా నవ్వు. దిక్కులు పిక్కటిల్లేలా నవ్వు - నవ్వి నవ్వి పెదాలతకే అవి మూతబడిపోతాయి.

అవును. నాది ప్రేలాపన. ఇది నీవు చేసే ఆరోపణ. అంతేకదా? నేను విసిరే నిప్పుల గోళాలు నీ యిజాలను కాల్చి బూడిద చేస్తాయని భుజాలు తడుముకుంటున్న నీకు నీతి, నిజాయితీ లేదు.

ఆగు అడుగు ముందుకు వేస్తే నీ ఆఖరి క్షణాలు చూస్తావ్! గొంతెత్తి నేను ఒక కేక వేస్తే లక్ష గొంతులు పలుకుతాయి. నీ లక్కమేడల్ని ముక్కలు చేస్తాయి.

ఏమిటి? నీకు లాఠీలూ, లాకప్ లూ, సంకెళ్ళూ జైళ్ళూ అండగా వుంటాయా? అధికారాన్ని అమాయక ప్రజలమీద ప్రయోగించి అంతం చేస్తారా?

అయితే రండి. ముందుకు రండి. ధైర్యముంటే, దమ్ముంటే దగ్గరకు రండి. చేయి చేసుకుంటే మీ దౌష్ట్యాలూ, దౌర్జన్యాలు విరిచేసి - మిమ్మల్ని నడి బజార్లో నిలెయ్యడానికి, నిగ్గదియ్యడానికి నిలువునా కడిగెయ్యడానికి వేలాది కార్మికులూ, కష్టజీవులూ – అదుగో మీ యింటి గుమ్మంలో.

అవును. నేను సత్యాన్ని! సమైక్యతనూ, సమ సమాజ స్థాపనకు నేనో గమ్యాన్ని, విప్లవాన్ని! ఇది నా భావాల భవనం. (తన గుండెలు చూపాడు) ఇక్కడ నిరాశ్రయులకు నీడుంది. ఇది నా ఆలోచనల అరణ్యం. ఇక్కడ మనుషులకే కాదు, మృగాలకూడా చోటుంది. ఇది నా ఆవేదనల అగాధం. పడిపోయే వారికి చేయూత దొరుకుతుందిక్కడ.

అందుకే ప్రజలు నన్ను వెంబడించారు: ఆకలితో నకనకలాడే నవతరం నా లక్ష్యాలకు ఊపిరిపోసింది.

ఇది కన్నీటి కాసారం ఊహల ప్రాయం. ఇక్కడ ప్రజా శ్రేయస్సు మొగ్గలు తొడుక్కుంటుంది. ఆ శాంతి గులాబీలను రేకులు విరగకముందే నా సోదరులకు పంచిపెడతాను. అప్పటిదాకా బ్రతుకనిస్తా నన్ను.

ఒరేయ్! చావుకు భయపడి మీ చాదస్తాన్ని క్షమించి యింకా యీ దేశ ప్రజల్ని అన్యాయం చెయ్యలేను. నా గమ్యంలో ప్రజాస్వామ్యం వుంది. అది విరజాజిలా వికసించి గుబాళిస్తుందికూడ, ఆ పరిమళాలు పీల్చడానికీ, మీ ఆడంబరాలను కాల్చడానికీ, అకృత్యాలను కూల్చడానికీ యువతరం కళ్ళు తెరిచింది మీ కళ్ళు తెరిపిస్తుంది.

ఏమిటీ! గుండెల్లో అధికారపు అంకుశాలు గుచ్చుతారా? నాకు తెలుసు. మీ రెంత నీచానికైనా దిగజారుతారని.

కాకపోతే ఏమిటి? మంచినీ, మానవతనూ, శాంతిని, సౌభాగ్యాన్ని సమాజంలో పండించాలనీ, మీ గొంతుల్లో నిండించాలని కలలుగన్న మహానీయులు ఎందరో యిదివరకే బలై పోయారు. నిక్క

కప్పగించి వాటిమీద మిమ్మల్ని ప్రతిష్ఠింపజేసి ఆయు గులను మానసగాలో త్తుతూ తొత్తుల్లా, కుక్కల్లా మీ గుమ్మాలముందు పడివున్నారే - వాళ్ళు ప్రజలు.

వాళ్ళ దయాభిక్షతోనే యింతకాలం మీరు దర్జాగా బ్రతికారు, దర్పంగా జీవించారు. వాళ్ళ పానభూమి, సహకారాలే మీ కడుపునిండా పూల హారాలై భగవంతుడిచ్చిన వరాలుగా మీ జీవితా లను వెలిగించాయి కూడ.

మధుపాలతో పెదాలు తడుపుకుంటూ మగువ లతో సరదాల పరదాల చాటున సరసాల భాగోతం సాగిస్తున్న మీ ఆటలు యిక సాగవు. కల్లబొల్లి మాటలు యిక చెల్లవు.

రండి - మాలో పిరికి గుండెలు లేవనీ, అహింసీ నియ మాల, శాంతి సహనాల బంధాలు అవి యిదివరకే తెంచేశాం. వాటిని జగుల గొబ్బున్నా ఐ చ్ఛాదనికి, శాసనానికి హక్కు లేదు

అబ్బా! (అంటూ జుట్టుకేత్తో పట్టుకుని - కారు తున్న రక్తంతో తడిసిన చేతులు చూసుకుంటూ - పడిపోయి- తమాయించుకుని బాధగా మూలుగుతూ లేనిపారిపోతాడు వాళ్ళ వంక) తమ్ముని కంఠ్ని

కసాయితనంతో కాల్చివేశారా? మారిన చట్టంతో మారణహోమాలు సాగించే మీలాంటి మానవ మృగాలకు ఈ సంఘంలో యిక మంచిరోజుళ్ళు కూడా పుట్టవురా నీచుడా!

ఓరేయ్! పెత్తందారీ! సత్యాన్ని సజీవంగా దహనం చేసే- మీ పెద్దరికం మా కొద్దని చెప్పడాని! వచ్చిన విప్లవ యోధుల్ని ఒక్కసారి చూడరా! ప్రగతిని పతితను చేసిన మీ అప్రయోజకత్వం ఒక్కటే దని- మీ గుండెల్లో చైతన్య జ్యోతులు వెలిగించ డానికి- నిద్రాహారాలు లేని నినాదాలతో యువతరం వచ్చింది చూడ్రా!

అడుగో యువరక్తం పొంగే భావితరాల పౌరులు భారతీయులు. ఇంతకాలం బానిసలుగానే పడివుండి. ఉడికిపోతున్న ప్రకోపాలను పిడికిళ్ళలో బిగించి కార్యదీక్షను కళ్ళల్లో ఎర్రనిదీపాలు చేసుకొని గుండెల నిండా ప్రతీకార జ్వాల రగిలించుకొని - వచ్చారు. చూడ్రా!

అంతేకాదురా, అంతేకాదు. మీ కసాయి తుపా! తూటాలకు చిందిన రక్తంతో తడిసిన నేల ఎర్రని కిర ణాలను వెదజల్లుతుంది. నా నెత్తురు గడ్డకట్టిన తెలుగు

గడ్డలో ఎంతమంది ఎర్రికూలీలు ఉద్భవిస్తారో చూడు.

ఆ ఉదయ కిరణాలన్నీ ఉజ్వలమై, జ్వలిత జ్వాలలై ఆకాశందాకా ఎగసే మంటలై నీ గుండెలలోతుల్లో పేరుకుపోయిన స్వార్థపు చిట్టెపు కాళ్ళను కసితో కాల్చి మసి చేస్తాయిరా- నీ కళ్ళు తెరిపిస్తాయి.

ఒరేయ్ ! చైతన్య స్రవంతిలో మునిగి సముద్రల కాంతిని ముఖాలకు పులుముకొని నీలో అలము కున్న చీకటిని చీల్చడానికి ముందుకొచ్చే నవతరానికి హద్దులు లేవు అడ్డంకులు లేవు. వాళ్ళకు క్షమాపణ చెప్పుకోండి.

ఏమిటి? వాళ్ళంతా బానిసలుగానే పడివుండాలా వీల్లేదు. ఈ దేశంలో భారతీయులు యింకా బానిసలుగా జీవించడానికి వీల్లేదు. నవశక్తిని పుంజుకొని యువరక్తం పొంగులు వారుతున్న నా సోదరులు నీలా కర్కశత్వాలకూ, కాలుష్యాలకూ బలికావడానికి వీల్లేదు. అభివృద్ధి మార్గంలో పడచేసిన నీ నడమంత్రపు సిరినీ, రాజకీయ యంత్రాంగాన్ని మార్చి మురుమల్లెల మాధుర్యాన్ని చిరుజల్లులుగా చల్లడానికి

సమైక్యంగా వచ్చిన శాంతిబిడ్డల్ని అంతం చేయడానికి వీల్లేదు.

అదుగో! వచ్చేస్తున్నారు. గొడ్డళ్ళతో, కొడవళ్ల తో కత్తులతో కళ్ళనిండా కసుమగట్టిన నెత్తుటితో నా తమ్ముళ్ళంతా వచ్చేస్తున్నారు.

ఏం చేస్తారా? మీ గుమ్మాలముందు కూర్చున్న మృత్యుశక్తుల మీపైకి ఉసిగొలిపి, మీ వృకాదుల మీదే సమాధులు కడతారు.

యువకుల్లారా ఆగండి. నేను చావడంలేదు. సత్యం. దేశసంస్కృతి ఎప్పుడూ చావదు. చావ కూడదు. అందుకే పెద్దరికం పేరుతో ప్రబల్ని పెడ త్రోవ పట్టిస్తున్న ఈ స్వార్థపరుల హృదయాలను శాంతితో జయించండి. శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరిసేలా సహనమూ, చైతన్యమూ నూరి పోయండి. వద్దు బాబూ. వద్దు. కసాయితనం మన కొద్దు. నేనొక్కణ్ణి కన్నుమూస్తే లక్షలమంది మీరు ఉన్నారు. నిర్భయ్యా నా చేతిలో వెలిగిన భవితవ్యం జ్యోతిని మీరు ధరించండి. దాన్ని దేదీప్యమానం చేసి

ఆకాశంబాకా ఎగురవేసి- విశాల విశ్వ వీధులలో చిగురింపజేయండి చీకటినిండిన యీ పెద్దమనుష్యుల స్వార్థపుగుండెల్ని- చైతన్యంతో కదిలించండి. సమైక్యతనూ, శాంతినీ, దేదీప్యమానం చేసి- దేశసంప్రదాయాల మీద వెలిగించండి. చట్టం మారినా యింకా మారని ఈ మనుష్యుల్లో- మంచినీ, మానవతనూ నింపండి- ప్రగతికి, ప్రయోజనానికి పునాదులు వేయండి. పీడితప్రజల కానిన శృంఖలాలు తెంచి, ఆత్మీయతను పెంచే సమసమాజ స్థాపనచేయండి. అదే నా లక్ష్యం. అదే నా ఆశయం. అమ్మా! భరతమాతా! యింకెంతకాలం యీ నిరంకుశాధిపతులకు పవిత్రశిలాన్ని తాకట్టు పడతావు తల్లీ! శరీరం కుళ్ళి, వయసుమళ్ళి దిగుళ్ళ గుండెల్లో గోరీలు కట్టుకున్నా- కన్నీళ్ళుదిగమింగుతావమ్మా? నీ ముద్దు బిడ్డల ప్రాణాలు- యీ మూర్ఖుల దౌర్జన్యాలకు దహించిపోతుంటే- ఇంకా క్షమించి ఊరుకుంటావా తల్లీ? నిన్ను పతితనుచేసి- నిత్యనూతనంగా నీతో సరసాలాడే ఈ దురహంకారుల దౌష్ట్యాలనువిరిచివేయడానికి ముందుకొచ్చిన యీ శాంతిపావుల్ని- చేయి

చాచిదీవించుతల్లీ! స్వాతంత్ర్యాన్ని, సమత్వాన్ని సమాధి చేస్తున్న యీ స్వార్థపరుల్ని విప్లవఖడ్గాలతో తెగనరకడానికి ధయిర్యాన్ని, మనస్థయిర్యాన్ని ప్రసాదించు తల్లీ! విప్లవం వర్ధిల్లాలి, విప్లవం వర్ధిల్లాలి!

(అంటూ క్రిందపడి చనిపోతాడు.)

[తెర జారును]

మరో దేవదాసు

[ఒక అందమైన మేడముందు ఆవరణలో దేవదాసు తాగుతూ వుంటాడు. అక్కడ గ్లాసులుగానీ, తిను పదార్థాలుగానీ ఏమీలేవు, చేతిలో బాటిల్ తప్ప. ఎదురుపక్కన నిషాకళ్ళతో ఒకసారి గోడకమర్చిన శంకరేశ్వరస్వామి పటం వేపు చూశాడు. విసముగ్రుడై దగ్గరకు నడిచాడు తూలుతూ.]

దేవ : నమస్కారం దేవుడుగారూ! ఏమిటి అలా చిక్కి పోయారు? మిమ్మల్ని చీకటిగదిలో బంధించి పాలూ, పంచదార నైవేద్యాలు మెక్కుతున్న పూజార్లు ఎంత దయమాలిన వాళ్ళో మీకు తెలియదుసార్! (నవ్వాడు)

అయ్యో దేవుడుగారూ! మీరు పుచ్చుకున్నారా ఏమిటి? మత్తుగా మాట్లాడుతున్నారు? లేదు సార్! సంగనాపానాలు లేకపోతే పరమాత్మునికీ, పైటకొంగు వేసుకోకపోతే వధువుదానికీ, ఈసంమాత్రం పుచ్చుకోకపోతే మగపురుషుడికీ అందం ఏముంటుందిసార్?

ఏమంటున్నారూ? దీనికిది మీకు తెలీదా? పూజార్లు పుచ్చుకొని పళ్ళు ఊరచి పాకెట్లలోనే నిద్రపోతున్నారా? పళ్ళు, ఫలహారాలు కూడా మీకు వాసనచూపడం లేదా? ఒక్కేం సార్! యింక రాతకరాలు మాన్యం మీపేర వాళ్ళ చేతులలో పెడితే... వచ్చే ఆదాయంతో ఆనంద డోలికల్లో తూలుతూ, తాగుతూ పాపం మీకు పాతపీలికలే మిగిల్చారు. ఏంచేస్తారు మీరు? నోరు లేదుగా.

ఆగండి... నాన్న పెదాలు తడుపుకున్న తర్వాత మాట్లాడుదాం. (అంటూ బాటిల్ మళ్ళీ ఎత్తి పట్టి గటగటా త్రాగేశాడు, పెదాలు తుడుచుకుంటున్నాడు. ఇంతలో ఎవరో వస్తూ అతన్ని తాకితే... చేతిలో వున్న బాటిల్ క్రిందపడింది. (పగిలిపోయి ముక్కలు ముక్కలైపోతుంది) ఈ మధుభాండాన్ని ఎవరు ఇలా పట్టినాలు చేసింది? (అంటూ కూర్చుని ముగ్గు

లు విసిరాడు) ఎందుకిలా మధుభాండాన్ని పట్టిపాలు చేసింది? ఎవర్నెత్తుక్కి? (కంటూ కోపంగా లేచాడు.) మార్పీ ఏమిటం? ఎవర్నెత్తుక్కి? సుధ... మధురమైన పేరు మాధురీ మధుక్షులాంటి పేరు. విష్ణు హృదయాన్ని పగల గొట్టి వచ్చావిక్కడికి? ఏమిటీ! ఒక కాడి విధవ నన్ను తరుముకొస్తున్నాడా? (పెద్దగా నిషాగా నవ్వుతాడు.)

మరి పద్మా తాగుబోతు చాటుకొచ్చావేం? నా మీద నమ్మకం వుందా నీకు! తనను నామీద నాకు నమ్మకం వుండానికా? ఆల్ రైట్! నిన్ను కాపాడు తాను. నా గుండెల్లో పెట్టుకొని కాపాడుతాను. నిన్ను ఒక్క రాత్రికి కంటికి రెప్పలా కాపాడుతాను. మేక మీద నాగటి ఖాళీగా వుంది. వెళ్ళి పడుకో! రేపు నువ్వా మనిషివి నమ్మి, మనసు అనుమానించే మను షులంటే నాకు పరమ అసహ్యం కని. (నవ్వుతు) ఇంట్లో ఎవరూ లేరు- లక్షలు తరగని ఆస్తి- ఈ లక్ష్మీదేవి కోసం ఎక్కడెక్కడి వాళ్ళో- జామ్మ పొమ్మ పోయిన తర్వాత ఏ-వవన్నీ గాలిపిలుకలు పరిగా నవ్వుకుంటూ పరిగెత్తుకు వస్తారు. ఇష్టమైనంత నేస్తా యీ మగవాళ్ళతో వచ్చేవాయి. యిచ్చి నంత పుచ్చుకొని తాగుతుంటాయి.

అవును రసికుణ్ని, శృంగార పురుషుణ్ని, నిలువెల్లా నిషానిండిన వాణ్ని మాత్రమే కాదు మేడమ్! మగువల అధరామృతాన్ని ఆలుపోశ్చేదాకా తాగి. త్రైపక్కి కింద. మీదా తెలియక తలక్రిందులుగా జీవితాన్ని ఆనందసాగరంలో యీదుతున్న మరో దేవదాసుని. తెలిసిందిగా వెళ్ళి వస్తా- (రెండడుగులు నడిచాడు తడబడుతూ. యింతలో ఎవరో ఎదురైనట్లు తటాలున ఆగిపోయాడు.)

ఎవరున్నావ్? ఓ- అబ్బిగాడా! ఏ చెట్టుమీదనా వాలిందిరా పిట్ట యిటు తోలుకొచ్చావు? ఏమిటీ! ఎగిరే పిట్ట ప్రతిచెట్టుమీద వాలుతుందా? అయితే ఎంతిమ్మంటావు? క్రిందనుంచి పైదాకా పరమాసి సరసానికి పనికొచ్చే లక్షణాలేమీ కనిపించడంలేదురా పిట్టకెట్లు పాతరేటు (అంటూ రెండు పచ్చనోట్లు జేబులోంచి లాగిఇవ్వబోయాడు.)

రేయ్ అబ్బిగా! పటికిబెల్లంలాంటి పడుచుదైనా పాతరేటే యిస్తున్నాడని సందేహిస్తున్నావా? ఫర్వాలేదు. తీసుకో. ఒక్క రాత్రికేగా వాడుకునేది. తీసుకో. (యిచ్చేశాడు. కోటుజేబులోనుండి మరో బాటిల్ తీసి సీలు లాగేశాడు నోటితో.) ఏమిటి? అక్కడేమేడ దిగొచ్చావ్? సరసానికి వేళయిందా?

నేను ఏం మాట్లాడుతున్నానో తెలీకూడనంత మత్తులో వున్నావు. నువ్వేం వున్నట్టున్నావు? వలపా? వయ్యారమా? చెప్పావుగా... నేను అందాలను కొనుక్కునే వాణ్నని. ఇప్పుడు నిన్ను కొన్నాను రెండువందలకు, ఈ ఒక్క రాత్రికి నిన్ను వాడుకోవడానికి. రెండు పచ్చకాగితాలు ముందుగానే యిచ్చేశాను. (నవ్వాడు. హేళనగా, నిషాగా)

కమాన్! ఇప్పుడు నా హృదయం ఖాళీగా వుంది. ఒక్కసారి గుండెలకు హత్తుకో. కసి కసిగా ఆనందసాగరంలోకి కలిసి వెళ్దాం. కమాన్. (అంటూ బాటిల్ ఎత్తి పట్టాడు. మళ్ళీ గటగటా తాగేశాడు.)

నేను మధురసం తాగేవాణ్నని ముందుగానే చెప్పాను. మగువలయొవ్వన రసాలుకూడా కడుపారా తాగి కైపెక్కి జీవితాన్ని కసికసిగా అనుభవించే హక్కు ఆ భగవంతుడు నాకు ప్రత్యేకంగా ప్రసాదించాడు. కావాలంటే అడుగు.

దేవుడుగారూ! మీరు చెప్పండి. మీ కళ్ళెదుట ఎంతమంది కన్నెల జీవితాలు గంగలో కలిసిపోయాయో చెప్పండి (నవ్వాడు పరిహాసంగా)

పాపం! మీకసలు నోరే లేదుగ! ఇంకేం మాట్లాడుతారు?

ఏమిటి? నేను చేస్తున్న అవమానపాలకు అంతం లేదా? పాపం పండిందా? (నవ్వాడు) అసలు వీరా పాపం పండే నా యింటికి చేరారు. దేవుడుగారూ! నాలుగు గోడలమధ్య నలతగా పడివున్న వీరాకు నాజూకులూ, సగిలీలు తెలివున్నార్! ఇదిగో సుధా రాణి! ఎంత అందంగావుందో చూడండి.

ఎయ్ నోర్ముయ్యి. డొక్క చీరేస్తాను. నేనెవ్వడు నిన్ను కొన్నవాణ్ని. తెలిసిందిగా! కమాన్! ఇంకా ఆలశ్యం చేస్తే అమృతంలో హాలాహలం కలిసి ఆనందానికి అభ్యంతరం ఏర్పడుతుంది. కమాన్! ఏమిటి? మోటుసరసమా? (నవ్వాడు)

మరి నాచేతిలో నలిగిపోయిన సంపెంగలూ, సన్నజాజులూ, మల్లెలూ, మందారాలూ ఎన్నో చెప్పమంటావా? ఐ యాం సారీ! నేనూ లెక్క మరిచిపోయాను

అయినా మనం యిద్దరం యింతకుముందు జరిగిన అనుభవాలను వదిలేద్దాం. వడివడిగా భవిష్యత్తులోకి పయనిద్దాం. కమాన్!

ఓయ్! బెట్టుచేసే ఆడవాళ్ళంటే నాకు భలేకోపం! ఒకపట్టు పట్టాలని గుండెల్లో కసిరేగుతుంది. అప్పుడు

బలవంతంగా అనుభవించే దౌర్భాగ్యం పడుతుంది.

రా: ఒకసారి హృదయంలోకొచ్చి కనుక్కోదాన్ని!

కమాన్! సిగ్గులతో ఎరుపెక్కిన ఆ లేతబుగ్గల్ని, సిగ్గుల్ని, పనసతొనల్లాంటి పెదాలను నోటికందించు

ఏయ్! ఏమిటి దేవుడిదగ్గరకెళుతున్నావు? ఆయన్ని రక్షించేవాళ్ళు లేక నా యింటి గోడమీద ఒంటికా తపస్సు చేస్తున్నాడు. ఇంకా ఆయన కాళ్ళమీద పడతావేం? రా ఇటురా! (అంటూ పట్టుకోబోయాడు. లైట్లు ఆరిపోయాయి. మళ్ళీ వెలుగులో తృప్తిగా పెదాలు తుడుచుకుంటూ, బట్టలు సర్దుకున్నాడు.

అయిపోయింది మిస్ సుధారాణి! ఇక నువ్వు వెళ్ళొచ్చు. వెళ్ళమనే అధికారాన్ని యిప్పుడే పోగొట్టుకున్నానా? (నవ్వాడు)

ఇంతకుముందు యింటికొచ్చినవాళ్ళంతా యిష్టమైనంత నేను యిచ్చేకముగాక యిచ్చినంత పుచ్చుకుని వచ్చినదారినే వెళ్ళేవారు. నువ్వేమిటి వెళ్ళనంటున్నావు!

నిన్ను నేను ఉడకగొట్టానా? అందుకని నీ మెళ్ళో తాళికట్టి ఆలిని చేసుకోవాలా? (వ్యంగ్యం హేళనగా)

నో...నో...మిస్ రాణి! దటీజ్ ఇంపాజిబుల్! నాకు ఆడవాళ్ళంటేనే నమ్మకం లేదు. అసలు నమ్మ

కాలమీదే నమ్మకం లేదు. (దూరంనుండి నవ్వులు వినిపించాయి. ఆలకించాడు)

ఎవరా నవ్వేది? ఏమిటా నవ్వులు? నామీదనేం? (అంటూ బయటగుమ్మందాకా వెళ్ళాడు) ఎందుకలా వికటంగా నవ్వుతున్నావ్? ఏమిటి? నీ పగ చల్లారిందా? ఎవరా మాటనేది?

ఓ...అబ్బిగాడు! నువ్వా నవ్వింది? ఏంగావాలి నీకు? ఎందుకలా పరిహాసంగా నవ్వుతున్నావ్? ఏమిటీ? నీ పగ చల్లారిందా? నీకసి తీరిందా? ఇకనువ్వు నిశ్చింతగా బ్రతుకుతావా!

అసలు నామీద నీకేమిటిపగ? నా తండ్రిచేశాడా? ఏంచేశాడు? నమ్మను- నేనమ్మను! నా తండ్రి ఎవరికీ అన్యాయం చేయలేడు. చేయడుకూడా. చెప్పలేనంత అకృత్యం ఆయన నీకేం చేశారు?

ఏమిటీ? సుధ నా దెబ్బలా? అబ్బా! (అంటూ పెద్దగా అరిచాడు ఆవేశంగా)

ఎంతపని చేశావురా? ఎంత మోసం చేశావ్? నీకు నేనేం అపకారం చేశానని నాచేత యింత పాపం

చేయించావ్? ఆయన నీ తల్లిని అన్యాయం చేస్తే నువ్వు వస్తూ, నా చెల్లిని అన్యాయం చేస్తావా?

ఒరేయి అబ్బిగా! నిన్ను భగవంతుడు క్షమించడ్రా! క్షమించనే క్షమించడు. వెళ్ళు. నీ కడుపుమంట చల్లారిందిగా! వెళ్ళరా వెళ్ళు. (సుధను చూస్తూ తుల్లిగా ఆమె వేపు నడిచాడు అడుగులు తడబడుతూ)

సుధ నా చెల్లెలు! అవును. నా చెల్లెలే! ఆరోజు... నా తల్లి అప్పటిలో ప్రసవించింది ఆడపిల్లనుకున్నది. కాని ఎవరో దొంగ బిడ్డను ఎత్తుకు వెళ్ళాడని డాక్టర్ చెప్పారు. ఆ దొంగ ఈ అబ్బిగాడన్నమాట! ఎవరో వాడికి ద్రోహం చేస్తే నాతో స్నేహం చేస్తూ నా బలహీనతలు ఆసరాగా తీసుకుని నన్నే వంచించాడు. నా చేత ఘోరమైన పాపం చేయించాడు.

దేవుడుగారూ! నన్ను క్షమించండి. నన్ను దహించి వేస్తున్న యీ పాపాగ్నిలో యింత కరుణారసం కురిపించి చల్లార్చండి! కామాంధకారంతో కళ్ళుమూసుకుపోయి స్వంత చెల్లినే...

ఛీ! ఛీ! చెప్పుకోడానికే సిగ్గుగా వుంది. నా మొఖం చూస్తేనే మహాపాపం. నేను జీవిస్తే యింకెంతమంది కలుషితంలో పడిపోతారో?

ఇప్పుడు... మీరు మాట్లాడలేరు. నాలాంటి నీచులకు మీ ముఖం చూసే భాగ్యం లేదు. పెంచే పెద్దలు లేకుండా పెరిగే బిడ్డలకిలా అధోగతి అవుతుంది దేవుడుగారూ! దారం తెగిన గాలిపటాల్లాగ ఎడారులలో తిరిగే నాలాంటి శృంగార పురుషులకు ఎక్కడా చోటు లేదు. చివరకు కట్టునీడకూడా కరువైపోతుంది.

అందుకే నేను దూరంగా వెళ్ళాలి. నీతికీ, నైచ్యానికీ మధ్యనలిగే నేను దూరంగా వెళ్ళిపోవాలి. మంచికీ చెడుకూ మధ్యరగిలే నేను దూరంగా వెళ్ళిపోవాలి. ఆడంబరాలకూ, అనుమానాలకూ అలవాటు పడిన నేను- దూరంగా వెళ్ళిపోవాలి

అమ్మా! సుధా! ఏమిటిది? ఎందుకిలా అయిపోయావు! విషం తిన్నావా! అయ్యో భగవాన్ ఎంత ఘోరం చేశానమ్మా! సుధా! సుధా! ఒకసారి మాట్లాడు తల్లీ! ఈ పాపాత్ముణ్ణి ఆఖరిసారిగా "అన్నయ్యా" అని పిలూ సుధా! అన్ని ఉన్నా ఏకాకిలా కోల్పోయిన నేను అందరికీ దూరమైపోతానమ్మా!

సుధా! మాట్లాడు! ఒకసారి ఈ నీచుణ్ణి కళ్ళతో చూడు. పాపి ఎరుసలు మరిచి- అక్రమంగా నీ నిండు జీవితంలో నిప్పులుపోసిన ఈ దుర్మార్గుణ్ణి అన్నయ్యా అని పిలూ తల్లీ! అమ్మా! సుధా! (అంటూ పెద్దగా అరిచాడు.)

నువ్వు కన్నుమూశావా చెల్లీ! మరి నేనెవరి కోసం బ్రతకాలి? ఎందుకు బ్రతకాలి? అదిగో! నన్నా మృత్యువు పిలుస్తోంది. నా కోసం యమదూతలు గుమ్మంలో నిలిచే ఉన్నారు.

సుధా! మనం ఈ లోకంలో గాకపోయినా మరో లోకంలోనైనా అన్నా చెల్లెళ్ళుగా ఉందాం చెల్లీ! ఆత్మీయతను పంచుకుని— అనుబంధాలను పెంచుకుని— మమతా మమకారాలతో మనిద్దరం అన్నా చెల్లెళ్ళుగా వుండిపోదాం సుధా! అందుకే వస్తున్నా! నేనూ నీతో బాటే వస్తున్నాను. పూలరథం వచ్చింది. ఎక్కు— నీ దగ్గరకే వస్తాను చెల్లీ! నేను చేసిన పాపాన్ని ఈ తుపాకి తూటాలతో కాల్చి, మసిచేసి మనిషినై వస్తాను చెల్లీ! (అంటూ పిస్టల్ గుండెకు గురిచూపుకుని ట్రిగ్గర్ నొక్కాడు. "అబ్బా" అని పెద్దగా అరిచాడు. పడిపోయాడు. మెల్లగా జరుగుతూ వెళ్ళాడు) సుధా! వచ్చాను చెల్లీ! నేనూ వచ్చేశాను. ఈ మరో దేవదాసు మరో జన్మలో నీకు అన్నయ్యగానే పుడతాడు చెల్లీ! (అంటూ ప్రాణం విడిచాడు.)

[తెర జారును]

ఆకలి దొంగ

[సుమారు రాత్రి పన్నెండుగంటల సమయం. చింపిరి గుడ్డలు కాదుగాని... మాసిన బట్టలు, కొద్దిగా పెరిగిన జుట్టు, గడ్డము అతని అలంకరణాలు. అతన్ని అందరూ "దొంగ" అంటారు. ఇప్పుడూ కొంతమంది అతన్ని తరుముతూ వచ్చారు. కాని, ఈ దొంగ మాత్రం తప్పించుకున్నాడు. అందరూ వెళ్ళిన తరువాత గట్టిగా శ్వాసపీల్చి గుండె నిబ్బరం చేసుకుని దిక్కులు చూశాడు.]

దొంగ: పారిపోయారు! అయినా నన్ను పట్టుకోవాలని ముందుకొచ్చిన వాళ్ళు యింతవరకూ ఎవరూ లేరుగా! దొంగతనం చేయకూడదట! చేయకూడదు. (పళ్ళు కొరుక్కున్నాడు కసిగా, కర్కశంగా) ఈ మాట ప్రభుత్వం పదిసార్లు చెప్పింది. నన్ను పట్టుకొంది-

జైల్లో పెట్టింది. కాని... నన్ను పోషించే దమ్ములేక దాచిపెట్టే ధైర్యంలేక విడిచిపెట్టింది. అందుకే గాలించాను. ఇళ్ళన్నీ గాలించాను. వీధులన్నీ గాలించాను. ఇంతకాలం జైల్లోనే మగ్గిన ఈ శరీరానికి యింత కూడబెట్టే టికానా లేక, టికెట్ లేకుండానే ప్లాట్ ఫారమ్మీదికి వెళ్ళి గుర్రుపెట్టి నిద్రపోతున్న - బుర్ర మీసాల ఆసామి జేబులో చేయిపెట్టాను. ఒకే పర్సు కొట్టాను (అంటూ జేబులోనుండి దాన్ని తీసి ముద్దెట్టుకున్నాడు నవ్వుతూ) ఆ పోలీసు పోలయ్యకూడా ఇందులో భాగం కావాలట! భాగం... (ఒక్కో ఎవరో అడుగులచప్పుడు రావడం గమనించాడు) ఏదెవడు? వో. జేబులుకొట్టే జోగులింగడా? ఏమిటి ఇలా వచ్చావ్! నీకూ పంచిపెట్టాలా? ఎందుకట? నువ్వూ మూకావా! చూస్తే నాకేం! చెప్పవోయ్! నీ నాపట్టిముడిచినవాళ్ళతో చెప్పు! ఏమిటా కూశావు? స్టేషన్లో నిద్రపోయే ప్యాసింజర్ల జేబులు కొట్టడానికి నీ ఒకడికే హక్కుందా? ఎవరిచ్చారు నీకా హక్కు? పోలీసు వారేనా? వాళ్ళకి సగం పంచిపెట్టే అలవాటు కూడా వుందా? అవును... మీలాంటి అప్రయోజకులు అంతకన్నా యింకేం చేయగలరు? ఏమిటీ? డబ్బెంత వుందో లెక్కించమంటావా? మర్యాదగా అందులో సగం పోలీసు పోలయ్యకూ ముట్టచెప్పమంటావా! నెవ్వర్ నెవ్వర్... అలా జరగడానికి వీల్లేదు. రాసి నాకు జైళ్ళూ, సంకెళ్ళూ, కోర్టులూ కొత్తేమీ కాదు

వాటికి నాకూ చాలా దగ్గర చుట్టరికం వుంది. నా బ్రతుకంతా జైల్లోనే గడిచిపోయింది. కావాలంటే జైలు గోడలలో వున్న ఒక్కొక్క యిటుక రాయినీ పలకరించు. నా కథ చెబుతుంది. యింకా నీకు ఓపికవుంటే ఆ జైల్లోని నా కన్నీళ్ళతో తడిసిన నేల నడిగిచూడు. నా గుండెలలో ముల్లు ఎంత విషాదంగా గడ్డ కట్టుకుందో చెబుతుంది. నువ్వెందుకు జేబులు కొడతావో నాకవసరం లేదు. కాని, నేనెందుకు దొంగతనం చేశానో తెలుసా నీకు? ఆకలి... మండిపడుతూండే ఆకలి. పేగుల్ని దహించుకు పోయే ఆకలి. మండే ఆకలి గుండెల్ని పిండే ఆకలి. అందరికీ వుంటుంది. నో... నో... ఐడోంట్ యాక్సెప్టు... నా ఆకలి కేవలం నాలుగు మెతుకులు కడుపులోకి దిగితే చల్లారిపోతుంది. నా బతుకు తెల్లారిపోతుంది. కాని ఈ దేశంలో ఎందరో ఇంకెందరో ఆకలి తీరని మహానుభావులున్నారు. వేలు, లక్షలు, కోట్లు కూడబెట్టినా తీరని ఆకలి వారిది. వారికీ నాకూ ఏమిటి పొత్తు? అప్పుడు వాళ్ళూ, దొంగలే! ఘరానా దొంగలు. ఒకరికి పదవుల ఆకలి. మరొకరికి పెదవుల ఆకలి. ఇంకొకరికి కూడబెట్టే ఆకలి. మామూలు తేపి వారి పెచ్చుని నెత్తుకు తెచ్చే ఆకలి. నాకన్నా వాళ్ళు ఘరానా దొంగలే. ఉద్యోగం... (విట్టూ రాచ్చాడు. నీరసంగా రెండడుగులు వేశాడు) తల్లిదండ్రుల చెమటతో కూడబెట్టిన డబ్బుతో పాటు నాకు

ముత్తాతల నాటి కొండ్రనేల అమ్మితే వచ్చిన బియ్యే డిగ్రీ నాకో చిన్నఉద్యోగం ఇప్పించలేక పోయింది. కూడు లేక చేయడానికి కూలి, నాలి లేక నాతల్లి మంచాన పడితే— ఆమె గొంతులో చిట్టెడు మందునీళ్ళు పోయడానికి తాహతు లేకుండా చేసింది. నేను కష్టపడి చదివి సంపాదించిన డిగ్రీ నన్నూ, నాతల్లినీ, పెళ్ళి కావలసిన నా చెల్లెల్ని బ్రతికించలేక— తెచ్చిన అప్పులు తీర్చలేక వరుసగా నాతండ్రి మెడకో ఉరి వేసుకొని దూలానికి వ్రేలాడుతూ ప్రాణాలు విడిస్తే— కనీసం ఆయన్ని చూసి సానుభూతి చూపడానికూడా శక్తిలేకుండా చేసింది. బియ్యే డిగ్రీ— పెళ్ళి— హు... నా చెల్లికి పెళ్ళిచేయలేని అసమర్థుణ్ణి చేసింది కూడా డిగ్రీయే. అసలు నేనిలా దొంగలా మారడానికి కారణమే ఈ డిగ్రీ. అన్నీపోగా, అందరూ పోగా మిగిలివున్న నా చెల్లెలిని ఒకింటిదాన్ని చేద్దామని— ఒకయ్య చేతిలో బెట్టి గుండెలమీది కుంపటి దించుకుందామని సంబంధం మాట్లాడాను— వెయ్యి రూపాయల కట్నముతో నా చెల్లెలి పెళ్ళి వైభవంగా చేద్దామని కలలుగన్నాను. ముహూర్తం నిశ్చయించుకొన్నాం.

కాని డబ్బు కావాలి. ఆ డబ్బుకోసం కాలికి బలపం కట్టుకొని తిరగని యిల్లులేదు, అడగని మనిషి లేదు! కనీసం కూలి పనైనా చేసి, డబ్బు కూడబెట్టి నా చెల్లి మెళ్ళో ఆమూడు ముళ్ళు వేయిద్దామనుకొన్నా

ను. కాని ఈ దేశంలో నాకు పని దొరకలేదు. నా చెల్లి పెళ్ళి కావడానికి నాకు సహాయంగానీ, నాకు భూమి గానీ దొరకలేదు. తెల్లవారితే పెళ్ళివారొస్తారు. తెల్లవారితే నా చెల్లి ఒకింటిదై నూరేళ్ళు చక్కగా జీవిస్తుంది. పసుపు, కుంకాలతో పది కాలాల పాటు హాయి హాయిగా బ్రతకడానికి ఆమె మెళ్లో తాళి మెడలో పడుతుంది. విసిగి వేసారిన నాకు ఏ దారీ కనిపించలేదు. పదే పదే నన్ను చూసి పకపకా నవ్వే బియ్యే డిగ్రీని చూస్తే నా కడుపు మండింది. నా కళ్ళలో కసీ, కర్తవ్యం బియ్యే డిగ్రీని కాల్చి వేసింది.

అంతే!

ఆ రాత్రి అర్ధరాత్రి నల్లగా చీకటి! భూమినీ, ఆకాశాన్నీ కమ్మిన చీకటి! అంతరాంతరాలలో అంధకారం కమ్మిన రాత్రి. మొదటిసారిగా నన్ను దొంగను చేసిన ఆ కాళరాత్రి నన్ను శాశ్వతంగా దొంగగానే బ్రతుకమని శాసించింది. కాలేదు తమ్ముడూ! నా చెల్లి పెళ్ళి కానే లేదు ఎందుకో తెలీసా? ఆ కాళ రాత్రి నిద్రపోతున్న పెరిశెట్టిని లేపి, కత్తి చూపి కావలసినంత డబ్బు పుచ్చుకొని ఇంటికి చేరాను. నా చెల్లిని పెళ్ళికూతుర్ని చేయడం, నా యింటికి పోలీ

సులు రావడం, నా చేతులకు బేడీలు వేయడం, నా మురిపాల తల్లి బ్రతుకులో నిప్పులు పోయడం ఒక్క నిముషంలో జరిగిపోయిందిరా! ఆమె మెడలో పడుతుందని ఆశించిన పసుపుతాడే - అది - పలుపుతాడై చివరకు ఉరి తాడుతోనే ఆ చిన్నారి తల్లి జీవితం పరిసమాప్తమై పోయింది. అప్పట్నుంచే నేను మారిపోయాను. చదివి సంపాదించిన విద్యే డిగ్రీ పత్రం బికారినే కాదు, దొంగను కూడా చేసింది సంఘంలో నాకింత పరువూ, మర్యాదా లేకుండా చేసింది. అందుకే తెల్లారని చీకట్లోకి పయనిస్తున్నాను. చల్లారని మంటల్లోకి పయనిస్తున్నాను.

ఓ - పోలీసు పోలయ్యగారా? రండి! ఏమిటిచేయి జాపుతున్నారు? వాటా కావాలా? నాలోని మంచినీ, మానవతనూ చంపుకొని, జీవితాన్ని చీకటిచేసుకొని బ్రతికినంత కాలం ఒంటరిగానే తలొంచుకొని తప్పుకు తిరుగుతూ తపస్విమునీషిలా కాలం వెళ్ళబుచ్చుతున్న నన్నూ వాటా అడుగుతున్నావా? ఈ పాపంలో నీకూ భాగం కావాలా? ఏమిటీ? నీ కొడుకు విద్యా పరీక్షలకు వెళ్ళడానికి యింకా జీతం కట్టలేవా? వచ్చే నెల జీతం వడ్డీకే చాల్లేదా? ఫీజు కట్టించకపోతే యిన్నేళ్ళూ చదివిన నీ కొడుకు జీవితం వ్యర్థమై

పోతుంటా? అవును. వ్యర్థమైపోతుంది. అర్థంలేని అగాధంలోపడి అడుగున పడిపోతుంది. అప్పుడు నువ్వూ, నీ కొడుకూ ఏడ్చినా, కన్నీళ్ళన్నీ ధార పోసినా ఏడాది వెళ్ళేదాకా మళ్ళీ పరీక్షలు రావు. నిజమే! ముందు నీ కొడుకుని పరీక్షలకు పంపు. డబ్బు నేనిస్తాను. (అంటూ జేబులోనుండి పర్సుతీశాడు. గబగబా అందులోంచి డబ్బుతీశాడు. అందులోంచి ఒక ఉత్తరం జారి క్రిందపడితే దాన్ని అందుకుని ఆదుర్దాగా చదవడం మొదలెట్టాడు. ఆతని ముఖంలో రంగులు మారాయి. కాగితం మడిచి, ఆ డబ్బుతో కలిపి మళ్ళీ పర్సులో పెట్టి జేబులో పెట్టుకున్నాడు) వీల్లేదు పోలయ్యగారూ! ఈ డబ్బులో ఒక్క చిల్లి గవ్వకూడా ఖర్చుపెట్టడానికి వీల్లేదు. ఏమిటి? నన్ను మళ్ళీ జైలుకే పంపిస్తారా! ఇంతకుముందే జైలు గోడలకూ, ఆ గోడల్లో వున్న ఇటుకలకూ, నాకూ పరిచయం వుంది పోలయ్యగారూ! ఆ రాళ్ళకు మాటలు రావుగానీ... వినారు చితకబాది. ఆ చీకటి కొట్లోకి పడితే పలకరించి, పరామర్శించి కాస్త సానుభూతి చూపి, కారుతున్న కన్నీళ్ళను తుడిచింది ఆ యిటుకరాళ్ళేనయ్యా! వీటికన్నా ఆవేనయం! నా- ఇష్టాను సుఖ్యంచేసినా యివ్వాను ఎందుకో తెలుసా!

ఈ ఫస్ట్‌లో డబ్బుతో మరో జీవితం చిగురించబోతుందయ్యా! ఆ స్టేషన్‌లో నిద్రపోతున్న అతను పెళ్ళయిన తన కుమార్తెకు యిస్తానని యిల్లు అమ్మి తెచ్చిన డబ్బయ్యా యిది. ఈ డబ్బుతో తన కూతురు ఆనందంగా కాపురం చేసుకుంటుందని - ఆ త్రపోనా, అల్లుడి వత్తిడి యిక వుండదని ఆశించి తనకు మిగిలివున్న యిల్లుకూడా అమ్మి తనకూతుర యిల్లు నిలబెట్టాలని కలలుగంటూ తెచ్చాడయ్యా పాపం ఆ ఆసామి! అందుకే తిరిగి యిచ్చేస్తాను. ఈ డబ్బు మళ్ళీ అతనికే యిచ్చేస్తాను. ఆ మాట చెప్పడానికి మీ రెవ్వరు? చూస్తూ చూస్తూ ఒక ఆడపిల్ల నిండు కాపురంలో నిప్పులు పోయడం నాకిష్టం లేదు. నీ కొడుకు పరీక్షలు రాయలేకపోతే నా కేం? నా ఆకలి తీరకపోయినా ఫర్వాలేదు. పస్తులతో, అవస్థలతో అవురావురుమనే వూపిరి ఆకాశంలో కలిసినా నాకు దిగుల్లేదు. ఆకలి ఎప్పుడూ వుండేదే!

కాని...

ఆడపిల్ల నిండుజీవితం - ఈ డబ్బు యివ్వకపోతే కుంపలా బద్దలై పోతుంది. కట్నం యిస్తేనే కాపురం

నేస్తాన్ని వస్తుబట్టి చూస్తున్న ఆమె భర్త [illegible] బిగ్గరగా [illegible] బజారుకి గెంటేస్తాడు. అప్పుడు ఆ ఆహారం [illegible] ఆగిపోతుంది. కన్నీళ్ళతో ఎదు రవుతోంది [illegible] ను చూస్తే రగిలే అగ్ని పుట్టుతోంది! ఆ ఆహారం [illegible] కాల్చేస్తాయ్! పోలయ్య గారూ! నా వల్ల కాదు. ఈ డబ్బుతో చిల్లిగవ్వ ఖర్చు చెయ్యలేను. ఆమె కండంటి సంసారాన్ని సమూలం [illegible] చెయ్యలేను. తిరిగి డబ్బు యిచ్చేస్తాను. ([illegible] ఒక్క పైసా [illegible]. కాని ఎందుకో [illegible]) ఏమిటి? దారిద్ర్యం వచ్చిన్నే నా [illegible]? దివ్యర్! ఏమిటి? [illegible] ఉంటున్నావ్?

[illegible] ?

[illegible] నేనంత పాపం చేస్తున్నాను. పోలయ్యగారూ! ఎంత దురదృష్టవంతుణ్ణి! నన్ను [illegible] అనుమానిస్తున్నారు. నా [illegible] దొంగనే [illegible] ! నేను ఎలాగూ [illegible] దొంగనే [illegible]. [illegible] ఈ డబ్బు తిరిగి ఆ ఆహారం ఇచ్చేస్తే [illegible] ? [illegible] బ్రతుకు [illegible]

నిలువునా బలైపోవాలా? ఒక అమాయకురాలి కన్నీళ్ళలో నేనూ, నా జీవితం కొట్టుకు పోవాలా! వీల్లేదయ్యా! ఇక అలా జరగడానికి వీల్లేదు. నేనూ మనిషినవుతాను. బ్రతుకులో యింత మంచితనం నింపుకుని యిప్పటి దాకా వంచనతో కాలిపోయిన నా జీవితాన్ని మానవత్వంతో మళ్ళీ చిగురింప జేసు కుంటాను. దొంగతనం మానేస్తాను. ఏమిటి? దొంగ- దొంగేనా? అతనికి సంఘంలో ఒక మామూలు మని షిగా చెలామణీ అయ్యే హక్కూ, అవకాశం లేనే లేదా? అయినా సరే... ఈ సంఘం ఏమనుకున్నా సరే...సమాజం నా నెత్తిమీద దుమ్మెత్తిపోసినా సరే... చట్టం నామీద వ్యతిరేకంగా పాత సెక్షన్లు మోపి జైల్లో శాశ్వతంగా బంధించినా సరే! నేను దొంగ తనం చేయను- చేయలేను. నేను చేస్తున్న అమానుష కృత్యాలకు అమాయకుల బ్రతుకులు ఆరిపోవడానికి వీల్లేదు. నా ఆకలి తీర్చుకోవడానికీ, ఈ మంటలు చల్లార్చడానికీ మరో జీవితమ్మీద నిప్పులుపోసి కాల్చివేయడం నాకిష్టంలేదు!

ఓ... ఆసామిని కూడా తీసుకు వచ్చారా పోలయ్యగారూ! చెప్పండి ఆయనతో నేనో పాత నేరస్థుణ్ణని. మళ్ళీ జేబు కొట్టాననీ చెప్పండి అయ్యా ఆసామిగారూ! నిజమే మీ జేబుకొట్టింది నేనే. దహించి వేస్తున్న ఆకలి తీర్చుకుందామని మీ జేబు కొట్టినమాట నిజమే- కాని, మీ డబ్బులో ఒక్క పైసా

కూడా ముట్టుకోలేదు. ఎందుకో తెలుసా? నీకూతురి నూరేళ్ళ జీవితం ఈడబ్బులోవుంది. యింతకాలంనువ్వు తలదాచుకున్న నీడ ఈపర్సులో వుందయ్యా! అందుకే అందుకే బాబూ. నేను ఖర్చుపెట్టలేదు. (జేబులో నుండి తీశాడు) ఇదిగో బాబూ! మీ పర్సు తీసుకోండి. లెక్కచూసుకోండి. తక్కువయితే నా ప్రాణం మిగిలివుంది. దాన్ని యిక్కడే విడిచి ఆ తరుగ పూడ్చి మీ అమ్మాయి బ్రతుకు బంగారం చేయండి తీసుకోండి. (అంటూ పర్సు విసిరేశాడు) నేను దొంగనే బాబూ! ఆకలి దొంగను. అంతేగాని ఘరానా దొంగనుకాను బాబూ! ఈ పోలీసు పోలయ్యలా పెద్ద పెద్ద బురఖాల చాటున తప్పులు దాచుకున్న దొంగను మాత్రం కాదుబాబూ! అక్కర్లేదు - మీరిచ్చే ఆ పదిరూపాయలు నాకక్కర్లేదు. యిప్పుడు నాకు ఆకలిలేదు- తీరిపోయింది. నా మనసు ఒక మంచి పనితో తృప్తిపడింది. మీ అమ్మాయి నిండుగా నూరేళ్ళూ కాపురం చేస్తే - ఇక నాకు యెప్పుడూ ఆకలి కానేకాదు. నేనిప్పుడు మారిపోయాను. దొంగను కాదు. ఒక మనిషిని పోలయ్యగారూ! రండి. ఇవిగో చేతులు. సంకెళ్ళు వేయండి. మీ చేతుల్లో సత్తువవుంటే ఆ లాఠీతో చితక బాదండి - నావళ్ళు సిద్ధంగానే వుంది. కమాన్! కొట్టండి. అంతేగాని యింతకాలం నేను చేసిన పాపాలతో నేరాలతో కుళ్ళిపోయిన ఈశరీరాన్ని పోషించుకోవడానికి

మాలీ. నూరో నేరం చేయను. చేసి మీకు భాగం పంచ
ను తెలుసా – ఏమిటీ ? నన్ను విడిచిపెడుతున్నారా !
క్షమించి వదిలిపెడుతున్నారా ? నేను దొంగనయ్యా!
ఆఖరి దొంగను, పోలయ్యగారూ ! మీలో జాలీ,
దయ వుంటే వాటిని అలానే వుంచుకోండి బాబూ,
మాలాటి నేరస్థుల్ని విడిచిపెట్టి ప్రభుత్వం దృష్టిలో
మీరు నేరస్థులు కావద్దు మీ ఉద్యోగ ధర్మాన్ని
[illegible] అన్యాయం చెయ్యొద్దు. అందుకే రండి.
ఆ రోజు చూసిన నన్ను జైలుకు పంపండి నేను
దొంగను [illegible] ఆఖరి దొంగను. రండి... రాకుంటే నేనే
వచ్చి [illegible] ముందుకొస్తున్నాను. ఒక వేళ మీరు మీద
— జాలితో మీరు విడిచిపెట్టినా నేనే వెళ్ళి
నేనే [illegible] శిక్ష అనుభవిస్తాను. వస్తా!
(దొంగ గబగబా ముందుకు వెళ్ళిపోతాడు)

[తెర జారును]

కోతలరాయుడు

(తెర తీయగానే హేటు, బూటు, సూట్‌లో వున్న ఒక వ్యక్తి ప్రవేశించి నాలుగువైపులా క్షణకాలం పరికించి ఒక సిగరెట్ తీసి వెలిగించి గట్టిగా నాలుగు దమ్ములు లాగి)

లేడీస్ అండ్ జెంటిల్మెన్... బాయస్ అండ్ గరల్స్.. ముందు నేనెవర్నో మీకు తెలుసా? నాన్‌సెన్స్ నేను చెప్పందే నేనెవర్నో మీకెలా తెలుస్తుంది? బై ది బై చెప్పినా గనొక్క మనిషిని అని చెప్తారు. కాని నేను మనిషిని కాను. పశువును అంతకన్నా కాను గుండెలేని బండరాతి దేవుణ్ణి అంతకన్నా కాను. నిజం చెప్పాలంటే మీలాంటి అణాకాని మనిషిని అసలే కాను నేను ఇప్పుడే అమెరికానుంచి దిగబడ్డ అప్-టు-డేట్ మనిషిని నా పేరు **S. R. జా.**

 గోతలరాయుడు

నాన్‌సెన్స్. ఎందుకలా నవ్వుతున్నారు? జూ ఏమిటీ జంతువు ప్రదర్శనశాల్లా అనేనా? అమెరికాలో పేర్లన్నీ యిలాగే వుంటై. నిజం చెప్పాలంటే ఆంధ్రాలో నా అసలు పేరు సన్యాసిరాజు. ఆ పేరునే అమెరికాలో 'S R. జూ' గా కుదించిపారేశారు. అమెరికాలో మనిషి పొట్టిగైనా ఊరు కుంటారుగాని పేరు పొడుగైతే ఊరుకోరు.

ఏమంటున్నారూ? మీ పేర్లను అమెరికాలో ఎలా కుదిస్తారో చెప్పమంటున్నారా? చెప్తాను. నీ పేరు బంగారం కదూ? అదే అమెరికాలో 'B. G. రమ్' అని పిలుస్తారు. అలాగే సుబ్బయ్యను 'సయ్' అనీ రామయ్యను 'రయ్' అనీ, గోపయ్యను 'గొయ్' అనీ కుదిస్తారు.

అమెరికానుంచి నేనిక్కడ కెందుకొచ్చానని అడుగు తున్నారా? ఈ పల్లెసీమల్ని కళ్ళారా చూచిపోదామనే వచ్చాను. అమెరికాలో మన పల్లెల్ని గురించి స్వర్గాలనీ, ప్రకృతి సౌందర్యానికి అసలు సిసలైన ప్రతిరూపాలనీ ఎంతో గొప్పగా పొగుడుతుంటారు. నిజంగా మన ఆంధ్రాపల్లెసీమల కన్న అమెరికాలో వల్లకాడు సీను బాగుంటుందని నేను చెప్తున్నాను.

నిజం చెప్పాలంటే ఏముందీ పల్లెల్లో? ఎటుచూచినా పూరిగుడిసెలూ, మురికికుంటలూ... సుందరమైన దోమలు కని పిస్తున్నాయి గాని ముచ్చటైన అందమైన భామలు కనిపించ డంలేదు. ఏ యింట్లో చూచినా చీకటీ, శోకము విలయ

తాండవం చేస్తున్నవి. ఈ యుగములో ఈ పల్లెలు బాగు పడవు నా వాక్కు నిజంగా వేదవాక్కు.

ఏమంటున్నారూ? నా గురించి పూర్తిగా చెప్పమం టున్నారా? చెప్తాను. మీకోసం కాకపోయినా నా ఆత్మ సంతృప్తి కోసమైనా గొప్పను నేను చెప్పుకోకపోయినా నిజం చెప్పాలంటే నేను పుట్టింది భారత దేశంలో పాలుప ట్టింది పారిస్‌లో. ఒనమాలు నేర్చుకుంది వాషింగ్‌టన్లో. అన్ని విద్యల్లో కరికేరింది అమెరికాలో. అమెరికాలో నేను చదవని చదువంటూ లేదు. పాస్ కాని కోర్సంటూ లేదు. మెడిసిన్లో ఫస్టు, సైన్సులో ఫస్ట్, రన్నింగ్‌లో ఫస్ట్, కన్నిం గ్‌లో ఫస్ట్, ఈటింగ్‌లో ఫస్ట్ చీటింగ్‌లో ఫస్ట్, అన్నిటిలో నా అపారమైన అనుభవాన్ని గురించి అమెరికా ప్రభుత్వ నాకు XYZ అనే స్పెషల్ డిగ్రీ బహూకరించింది. నా సెన్స్! ఎందుకలా నవ్వుతారు? ఈ డిగ్రీ గురించి మీరు చెప్పుడూ వినలేదా? అఫ్‌కోర్స్ మీరెవరు వినకపోవచ్చు నిజం చెప్పాలంటే ఈ XYZ డిగ్రీ చాలా గొప్పది. ఈ డిగ్రీ ఈ ప్రపంచంలో ఇంతవరకు ఎవ్వరికీ రాలేదు. ఆ డిగ్రీవచ్చు కున్న ఘనత ఈ ప్రపంచంలో తొలిసారిగా నాకే దక్కింది. అందుకే అమెరికాలో లక్షాధికారి మొదలుకొని భిక్షాధికా వరకు, కార్మికుడు మొదలుకొని కోటీశ్వరుడి వరకు నేను తెలియనివాడంటూ లేడు. నాకు అమెరికాలో అంత పేరు ప్రతిష్టలున్నయ్.

నిజం చెప్పాలంటే నాలాటి వ్యక్తి ఈ ప్రపంచంలో నూటికి కోటికి ఏ ఒక్కడో వుంటారు. నేను చూడంది లేదు

దేవుణ్ని తప్పు; నేను రాగంది లేదు విషం తప్పు; నేను అనుభ వించంది లేదు మృత్యువు తప్పు; నేను తినంది లేదు గడ్డి తప్పు; నేను చేయంది లేదు హత్యే తప్పు.

ఒకసారి అమెరికా ప్రభుత్వం నా దగ్గరకొచ్చి రోజుకు పాతికవేల డాలర్లిస్తాం మా దగ్గర ఉద్యోగం చెయ్యమన్నారు. అప్పుడు నేను "నో" అన్నాను. అదే అమెరికాలో ఒక ప్రయివేటు కంపెనీ గంటకు లక్ష డాలర్లిస్తాం మా కంపెనీకి డైరెక్టర్‌గా వుండమన్నారు. "డోంట్ కేర్" అన్నాను. అక్కడే మరో ఫరమ్ ఫ్రాంకు కోటిస్తాం. మా కంపెనీలో మేనేజింగ్ పార్టనర్‌గా వుండమన్నారు. "ఇంపాజ్‌బుల్" అన్నాను. అలా ఎందుకన్నాను? నాన్‌సెన్స్! ఆ విషయం మీ కెలా తెలుస్తుంది నేను చెప్పంది? నేను పుట్టింది ఘోర దరిద్ర దేవత ప్రళయతాండవం చేసే, ఈ పవిత్ర భారతదేశంలో. నా మేధస్సు, నా తెలివి, నా చెమటా, రక్తమూ, అన్నీ నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో అమెరికాకు టాటా చెప్పి, గుడ్ బై కొట్టి మన ఆంధ్రదేశానికొచ్చి మకాం పెట్టాను.

వాట్? నాకు పిల్లలెంతమందని అడుగుతున్నారా? నాన్‌సెన్స్ నాకింకా పెళ్ళే కాలేదు. ఎందుకు చేసుకోలేదని అడుగుతున్నారా? పిల్ల దొరక్కమాత్రం కాదు ఇది కలియుగం కాంతల యుగం. కుక్కపిల్లలు దొరకలేదంటే ఆశ్చర్యపడొచ్చుగాని కన్నెపిల్లలకు మాత్రం కొదువలేదు. వందలమంది కన్నెపిల్లలు పెళ్ళీడుకొచ్చి తమ తలిదండ్రుల గుండెలమీద కుంపట్లై కూర్చున్నారు.

ఆ ఆడపిల్లల తల్లిదండ్రులు కట్నాలు తేని పెళ్ళికొడుకుల కోసం, దొంగల కోసం కాచుకున్న పోలీసుల్లా వేచియున్నారు. కాని మనదేశంలో ఈ కట్నానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. తలిదండ్రులు తమ కుమారులను ఇంజనీర్లు చదివించినా, లాయర్లు చదివించినా, డాక్టర్లు చదివించినా ఆ కట్నం కోసమే. తమ బిడ్డల చదువు కోసం ఖర్చుపెట్టిన డబ్బును వడ్డీతో సహా ఆడపిల్లల తండ్రి దగ్గర పుచ్చుకోవడమే ఈ కట్నాల పరమార్థం. కన్నపిల్లల భావిజీవితాలకే ఒక గొడ్డలిపెట్టు లాంటి ఈ కట్నాలను యువతరం కాదన్ననాడే ఆడపిల్లల కన్నవాళ్ళు నిశ్చింతగా ఉండగలుగుతారు. ఇలా కానినాడు వాళ్ళకు ఈ జన్మలో సుఖంగాని, శాంతిగాని ఉండదు. ఇది సత్యం.

ఇంకొందరు నా సంగతే చూడండి. అమెరికాలో ఒక ఉన్నతాధికారి వాళ్ళమ్మాయిని చేసుకుంటే ఏడు మేడలిస్తానన్నాడు... మేడలంటే మామూలు మేడల్లా రెండు మూడంతస్తుల మేడలు కాదు, మేడకు ముప్పైయి అంతస్తులు... అంతస్తుకు ముప్పై గదులు ఐనా వద్దన్నాను. ఎందుకో తెలుసా! అప్పటికే ఆ పిల్ల పుచ్చుటగా ముగ్గురి భర్తలకు విడాకులిచ్చింది. అమెరికాలో భర్తలకు భార్యలు విడాకులివ్వడం చాలా ఈజీ. అది ఆ దేశంలో ఒక పెద్ద ఫ్యాషను కూడా. ఇకపోతే అక్కడే మరో తండ్రి తన కూతుర్ని చేసుకుంటే ఏడు ఇటుకలిస్తానన్నాడు. ఏం ఇటుకలు! బంగారు ఇటుకలు ఐనా తిరస్కరించాను. ఎందుకు! పెళ్ళి కాకముందే ముగ్గురు పిల్లల్ని కన్నందుకు. అక్కడే మరో పెట్టుబడిదారుడు తన కూతుర్ని చేసుకుంటే మూడు విమానాలూ, ఏడు ఓడలు

యిస్తానన్నాడు. నేను సరేమిరా ఒప్పుకోలేదు. ఎందుకు ఒప్పుకోలేదు? అందుక్కారణం నాకున్న దేశాభిమానమే. నేను పుట్టింది అతి సంతాన లక్ష్మి సకలము భరత నాట్యం చేసే భారతదేశంలో నేను పెళ్ళి చేసుకున్నా పిల్లల్ని కన్నా ఆ తర్వాత గిట్టి మట్టిలో కలిసిపోయినా అది నా దేశంలోనే జరగాలనే గట్టి పట్టుదలతో అన్ని అవకాశాలను జారవిడుచుకొని మన ఆంధ్రదేశానికొచ్చాను. నా చేతనయినంత సహాయం నా దేశ ప్రజానీకానికి చేసి నా జన్మ చరితార్థం చేసుకోవాలని నిశ్చయించుకున్నాను కనుక నాకు మీ పూర్తి సహాయ సహకారాలందించాలని మరీమరీ వేడుకుంటున్నాను. నాన్‌సెన్స్! ఏమిటలా ఒకరి మొఖాలొకరు చూసుకుంటూ మీలో మీరు గొణుక్కుంటున్నారు? ఓ, నా ఉపన్యాసాన్ని వింటుంటే మీకు రాజకీయ నాయకులు గుర్తొస్తున్నారా! నిజమే మరి. మీ ఓట్లకోసము, తమ సీట్లకోసము మీ ముందుకొచ్చి ఎన్నో ఉపన్యాసాలిచ్చి అసలు ఉపన్యాసాలంటేనే మీకు విరక్తి కలిగేట్లు చేశారు ఆ ఉపన్యాసాలతో [illegible] చేశారు. తెల్లటోపీతో మెల్లిగా మీ దగ్గరకొచ్చి కల్ల బొల్లి మాటలు చెప్పి, వందలు వందలు చందాలు వసూలు చేసుకొని వెళ్తూ చివరకు తన టోపీ తీసి మీ నెత్తిన పెట్టే రాక్షస రాజకీయ నాయకుణ్ణి కాదు నేను. అసలు నాకు ఓట్లన్నా, సీట్లన్నా నిజముగా చిరాకు. ఈ ఓట్లనుంచి కొందరు బాగుపడతారు వందలమంది చెడిపోతారు. నిజముగా ఓటు మనముందు జీవితానికి బాట అనేకన్నా అది పేదల జీవితాలతో చెలగాటమాడే ఒక వేట అనడము సబబు.

ఇక పదవులంటారా అవి సెంట్ పర్సెంట్ పాపాల పుట్టలు. ఆ పదవులు కాపాడుకోవానికి అవినీతికి దిగజారాలి. అన్నిటినీ అందరినీ దూరం చేసుకోవాలి అబద్ధాలు ఆడాలి. అక్రమాలు చేయాలి. హత్యలు చేపట్టాలి సత్యాన్ని తుద ముట్టించాలి. అధికారమనే అందలమెక్కాలి అందుకే పాప పంకిలమైన ఆ పదవులంటే నాకు ఒళ్ళుమంట, కళ్ళు మంట, గుండెమంట.

యిక అసలు విషయానికొద్దాం. నే నిప్పుడు మినిస్టర్ని కాదు. నే నేమిటంటే నాకు మా వూరిలో ఒక చిన్న కుటీరం కట్టించబడి రోజూ యింట్లో అన్నం పెడుతుండేది. ఇప్పుడు నేనూ మీతో పాటు మీదగ్గరే వుంటూ, మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటాను. నాన్సెన్స్! ఏమిటి మళ్ళీ మీ గుస గుసలు! నాకేం ఆస్తి లేదనుకుంటున్నారా? లే! నేనేం బికారి ననుకుంటున్నారా? ఎన్నటికీ కాదు. నిజం చెప్పాలంటే నేనో కోటీశ్వరుణ్ని మా తాత మాజీ కేంద్రమంత్రి మా తండ్రి మాజీ రాష్ట్రమంత్రి, వాళ్ళిద్దరూ పదవుల్లో వుండగా ప్రజాసేవ పేరుతో వారి పేదల సొమ్ము కొన్ని కోట్లు సంపాదించారు. ఉన్నట్లుండి ఒకసారి హార్టు ఎటాక్ వచ్చి పర లోకానికి విశ్రాంతికోసం వెళ్ళారు. ఒకసారి అంత ఆస్తికీ నేనొక్కణ్నే వారసుణ్నయాను. కాని ఆ డబ్బు ఎవరిది? ఎలా వచ్చింది? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. యిది ముమ్మాటికీ ప్రజల డబ్బేనని నిర్ణయించుకున్నాను. వెంటనే ఖజానా బద్దలుకొట్టాను. చిత్తు కాయితాల్లా కట్టలుకట్టి గది నిండా గుట్టలు గుట్టలుగా పడివున్న ఆ నోట్లను చూచి నాకు

నేనే ముందు ఆశ్చర్యపడ్డాను. ఆ తర్వాత సిగ్గుపడ్డాను. దేశంలో డబ్బు కొందరికెంత కరువొచ్చిందో నాకప్పుడర్థమైంది ప్రతి భాగ్యవంతుడూ ఇలా డబ్బు దాచేస్తే ఈ దేశమేమై పోతుంది? ఈ పేదవాళ్ళేమై పోతారు? అన్న ప్రశ్నలు కందిరీగల్లా నా మెదడును కుట్టడం ప్రారంభించినై. ఆ డబ్బు ఏం చెయ్యాలి? ఎవరికివ్వాలి? అన్న ఆలోచనలు జలగల్లా నా మనసుకు పట్టి పీడించసాగాయి. ఇంకా నా తాత తండ్రులు ఎక్కడ ఏం దాచారోనని ఏడుగంటలు ఏకధాటిగా మేడంతా వెతికాను. ముందు దొడ్డి తవ్వించాను. అందులో బంగారం బైటపడింది. ఆ తర్వాత బాత్‌రూమ్ బద్దలు కొట్టించాను. భూమిలో వజ్రాలు దొరికినై.

ముందు దొరికిందంతా ప్రభుత్వానికప్పగిందామనుకున్నాను. కాని పెద్దసముద్రంలో కలిపిన మంచినీళ్ళు పోయడం నిరర్థకమనిపించింది. ఆ డబ్బంతా బీదలకు పంచి పెట్టడం మంచిదనుకున్నాను. కాని అందుకు నా అంతరాత్మ అడ్డు చెప్పింది. బీదలను బిచ్చగాళ్ళుగా చేయవద్దని నన్ను హెచ్చరించింది. డబ్బుతో పేదలు బాగుపడకపోగా త్వరగా చెడిపోతారని బోధించింది. నిజమే తేరగా వచ్చే డబ్బు మనిషిని త్వరగా చెడగొడుతుంది. నేను ఇచ్చిన డబ్బుతో ఒకడు తాగుబోతు కావచ్చు మరొకడు తిరుగుబోతు కావచ్చు ఇంకొకడు సోమరిపోతై పని మానేసి బజార్లన్నీ బలాదూరుగా చక్కర్కొట్టొచ్చు. అందుకే పేదలకు డబ్బివ్వడం మానుకున్నాను. కష్టం చేసుకునేవాళ్ళ బ్రతుకుల్లా

నా కోర్కెలన్నింటో కలతలు లేకుండా చేసుకున్నాను. ఐతే ఆ డబ్బును ఎలా సద్వినియోగ పరచాలని గంటల తరబడి ఆలోచించాను. చివరకు మానవసేవకన్న పశువుల సేవయే ఉత్తమోత్తమని నిర్ణయించుకొన్నాను వెంటనే పశు మేడలకు ప్లాన్సు సిద్ధము చేయించాను. కొండర్ని ద్వారా కాంట్రాక్టర్లను పిలిపించాను. వాళ్ళకు కోటిరూపాయలు ముందుగానే అడ్వాన్సిచ్చాను. కాని వాళ్ళింతవరకు మేడలకు పునాదులే లేవలేదు. కారణమడిగితే సిమెంటు దొరకలేదని ఒకడు ఇనుము దొరకలేదని మరొకడు కుంటిసాకులు చెప్పారు. అదీ నిజమే మరి, అసలు మనదేశములో మనకు ఏది చాలినంత దొరుకుతుంది? జనానికి కరువు మారుపేరు మనదేశము. నాయకులు చేసే వాగ్దానాల్లాగే ఆ మేడలు కూడా పునాదుల్లోనే ఆగిపోయాయి. కావలసిన డబ్బంతా ముందే పుచ్చుకొని కాంట్రాక్టర్లు మాయమైపోయారు. ఆ క్షణమే ఈ నీతిలేని మానవజాతిమీద విరక్తి కలిగింది. మానవత్వములేని ఈ మనుష్యుల్ని నమ్మేకన్న విశ్వాసానికి మారుపేరయిన పశువుల్ని నమ్మడం నయమనుకున్నాను. అసంపూర్తిగా మిగిలిపోయిన ఆ మేడలన్నిటిని పశువులపేర రాసి పారేశాను. యీ ప్రపంచములో తొలిసారిగా పశువులకు రెస్టుహౌస్ నిర్మించిన ఘనత నాకే దక్కింది. మనుష్యుల్లో అనాథల్లాగే జంతువుల్లోకూడా దిక్కులేనివెన్నో వుంటాయి. అడిగి తమ కోరికలు సాధించుకోడానికి మనుష్యులకు నోరుంది. కాని పశువులకు నోరిచ్చి అడిగే అవకాశము లేకుండా చేశాడు

భగవంతుడు. ఈ విధముగా పశువులకు తీరని ద్రోహము చేశాడా దేవుడు,

రోడ్ల వెంబడి ఎంగిలాకు లేరుకు తినే ఆవుల్ని, ఇల్లూ వాకిలీ లేక బురద గుంటల్లో రెస్ట్ తీసుకొనే వరాహాలను, వానకూ, ఎండకూ తడిసిపోయే గార్దభాలను మునిసిపాలిటీ వాళ్ళ కబంధ హస్తాలకు చిక్కి తమ ప్రాణాలను కోల్పోయే కుక్కల్ని చూచినా మనసెంతగానో పరితపించింది. ఈ దేశములో పశువులు ఎంత వెనుకబడుతున్నాయో నాకిప్పుడర్థమైంది? అలాంటప్పుడు వాటి సుఖశాంతుల కోసం మనం ఎందుకు పరిశ్రమించకూడదు? అసలు సోషలిజానికి అర్థమేమిటి? సమానత్వమని. మనుషులతో సమానంగా పశువుల్ని చూచినప్పుడే ఆ సోషలిజానికొక అర్థము. ఈ విషయము మీదనే ప్రభుత్వానికి పాతిక పేజీల ఉత్తర్రం రాసి పంపాను. ఇంకా అక్కణ్ణుంచి సమాధానము రాలేదు. బహుశా నా ఉత్తర్రాన్ని చిత్తుబుట్ట దాఖలా చేసుంటారు. నాకు తెలుసు ప్రభుత్వం మనుషుల కిచ్చినంత ప్రోత్సాహము మంచి పనుల కివ్వరు. గాంధీ షాపులకు లైసెన్సిస్తుంటారు గాని బియ్యపు కొట్లు కివ్వరు.

ప్రభుత్వం సంగతలా విడిచిపెట్టండి. మీరయినా పశువులు మీ పాలిట కల్పవృక్షాలు. పశువులు ప్రొద్దస్తమానం మీ పొలాలు దున్నుతున్నాయి, సూపనకన్న బలమయిన ఎరువు లిస్తున్నాయి తమ రక్తాన్ని పాలగా మార్చి మీ కందిస్తున్నాయి తమ చర్మాన్ని మీకు చెప్పులు కుట్టిస్తున్నవి. తమ కొమ్ములతో మీకు దువ్వెనలు చేస్తున్నవి. అంతటి

ఉత్తమమైన పశువులకు మీరు గడ్డి పెట్టడం భావ్యంగాదు. మీరు హాయిగా యిళ్ళలో వుంటూ వాటిని రాత్రిం వాకిలి ముందు, ఎండలో, వానలో, చలిలో వుంచడం న్యాయం కాదు. నా మాట విని పశువులక్కూడా మీతో పాటు సమాన హక్కులు, అవకాశాలు కలిగించండి

అసలు ఆ పశువులు పూర్వ జన్మలో మీలాంటి మనుషులేనన్న సంగతి మరిచిపోకండి. మీరు సత్యాన్ని తెలుసుకోకుండా పశువుల్ని హింసిస్తే వచ్చే జన్మలో మీరు కూడా పశువులుగా పుడతారు

(ఒక్కసారి ఉలిక్కిపడి, రాళ్ళు దెబ్బలు తనమీద పడుతున్నట్లు నటిస్తూ) ఏమిటి? ఏమిటీ ఘోరం? మంచి చెప్పినందుకు నామీద రాళ్ళూ, దెబ్బలూ విసురుతున్నారా? నిజమే మరి. మీకు మంచి రుచించదు. చెడులో వుంటూ చెడులో బ్రతుకుతూ, పూర్తిగా చెడిపోయిన మీకు మంచి తనము మహాపరాధముగానే వుంటుంది మంచిని పెంచలేని మీరే మంచిని చంపుతారనడానికి గాంధీజీ మరణమే ఒక ప్రబల నిదర్శనము.

సముద్రములో ఉప్పనీరులా ఈ లోకమంతా చెడు నిండిపోయింది. నిజముగా మిమ్మల్ని బాగుచెయ్యడానికి ఈ యుగము చాలదు. బంగారపు పళ్ళెంలలో భుజిస్తూ వెండిగ్లాసులతో కాఫీ సేవిస్తూ, పట్టు పరుపులమీద పవళించే నేను మీకు సేవచేయాలని వస్తే దెబ్బలతో కొడతారా? అదీ పాత దెబ్బలతో. ఏ పశువులకోసము నేను మాటల దెబ్బ

దెబ్బలు తిన్నానో ఆ పశువులతోనే మీకు బుద్ధి చెప్పిస్తాను. వెంటనే పశువుల సంఘాలు పెట్టి, ఆ పశువులచేత ఏ పనులు చేయకుండా స్ట్రయిక్ చేయించి, మీకు తగిన గుణపాఠము నేర్పకపోతే నా పేరు S. R. కానే కాదు. నాడిగ్రీ XYZ సాక్షిగా ఇదే నా శపథము! మానవత్వము లేని మనుషులు డౌన్ డౌన్! ప్రజాసేవ చేసే పశువులు వర్ధిల్లాలి ... ఈ మనుషులు డౌన్ డౌన్!! పశువులు జిందాబాద్! (అని కేకలేసుకుంటూ లోనికి వెళ్తాడు.)

—: సమాప్తం :—

విచిత్ర దుర్యోధనుడు

[బెల్ బోటమ్ ప్యాంట్‌లో బిగించిన అరచేతుల చొక్కా. వెడల్పాటి బెల్టు, బూట్లు, కళ్ళజోడు, నెత్తిమీద దొరటోపీ, చేతిలో రోకలిబండలాటి ఆయుధం అతని ఆభరణాలు. ఠీవిగా నడుస్తూ ఒక పట్టణంలో ప్రవేశించి అక్కడి వైభవోపేతమైన రంగుల్ని, హంగుల్ని పరీక్షగా చూస్తుంటాడు.]

దుర్యో :- ఆహా! ఏమీ మునిసిపాలిటీ వారి మురికిగుంటల మీద బారులుతీరి ముగ్గులుపెడుతున్న దోమల

భామల సౌందర్యము! అహో! ఇది ఏమి? నట్టనడి రోడ్డుమీద నడిసంద్రములాటి నీటిమడుగు కాబోలు! ఏమిటీ సువాసన? వికసించిన విరజాజులు గుబాళించే పరిమళంబు చందంబున సుగంధ ద్రవ్యముల బోలు వాసనలు నోరూరుటలు గొల్పుచున్నది. ఏమై యుండును? ఓహో! ప్లాటుఫారాలమీద తిండిలేక ఎండి - ఎండి ... కడుపుమండి - మండి ... కృంగి — కృశించి ఎప్పుడో చనిపోయిన బిచ్చగాని శవము కాబోలు!

ఇది ఏమి? ఓహో! శునకరాజముపూదిరే యున్నది. ఇదియునూ కన్నుమూసింది కాబోలు! మురిగి - పురుగులుపడి కంపుకొట్టుచున్ననూ పాపం! మునిసిపాలిటీవారికి తీరికలేక - తీసుకుపోయే దారిలేక - ఎక్కడి శవాల నక్కడే విడిచిపెట్టారు. ముక్కులు పగిలిపోవుచున్నవి. కడుపు రగిలిపోవుచున్నది. ఏమిా చిత్రము? (అంటూ కొంతదూరం నడిచాడు) నడిరోడ్డుమీద కాసారమా? అవును. ఇయ్యది కాసారమే!

ఇందులకు సందియము లేదు. మురికిపట్టిన అధినేతలంతా ఈ మడుగులోనే స్నానముచేసి భగవంతుని ధ్యానము చేయుదురేమో! ఆహా! ఎంతటి అదృష్టము పట్టినది ఈ పట్టణ పరిపాలకులకు? మురుగు కాల్వల్లో మురికిని కడుగుకొనుటకు మునుపటిజన్మలో వారేమి పుణ్యము చేసినారో గదా!

ఆహా! ఏమిా చల్లదనము! ఉల్లముప్పైతము జల్లు వల్లిన ఆకాశమునందాక తేలిపోవుచున్న ఈ ఆకస్మిక చల్లదనమునకు హేతువేమై యుండును? కాళ్ళ క్రింద మెత్తగా - వత్తుగా తగులుచున్నది. స్పాంజీ కాదుగదా! (మరో రెండడుగులు ముందుకు వేశాడు) కాదు కాదు. ఇది మున్సిపాల్టీవారు తోలిన చెత్త! బజార్లన్నీ వూడ్చి వూడ్చి ఆ కసవునంతా యిక్కడ ఉపార్జించినారు కాబోలు! మునురుకట్టిన కతంబున చెత్తంతా మురిగి - నీళ్ళల్లో మురిగి కాళ్ళకు చల్లగా యున్నది (పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ మరో చోటికి వెళ్ళాడు) ఈ నగరము ఎవ్వరూ మంత్రిగారు

దర్శనము చేసుకొనలేదు కాబోలు. వారి సుందర సౌధాల మధ్య అగాధాలవంటి అపురూప రోడ్లు తిలకించి వుంటే పట్టుపరుపులే తెప్పించుకుని నట్టనడి వీధిలో పరిపించుకొని హాయిగా విశ్రాంతితీసుకుంటూ గోళ్ళు గిల్లుకుంటూ ప్రపంచాన్నే మర్చిపోయి యుందురు. (మరి కొంత దూరం ఆశ్చర్యంగా చూశాడు)

ఏమిటీ విచిత్రము! ఇంతటి ప్రతిష్ఠ పేరుకుపోయిన ఈ నగరమ్మున ఒక్క దీపమూ కానవచ్చుటలేదు. కారణము గోచరించుటలేదుగదా! (ఇంకా కొంత దూరం నడిచాడు) మంచములోపడి చావు బ్రతుకుల్లోవున్న రోగిలా మసకమసకగా వెలుగుతున్న దీపము కన్పించుచున్నది. పాపము! దీపమ్ములార్పువారి దివ్యదృష్టికి రాలేదేమో! ఆహా! ఈ నగర సౌందర్యము నయనానందకరముగా నున్న కారణంబున కాబోలు...మనసు ఏలనో వేయి గుర్రాల పరుగులు తీయుచున్నది. దేవతలైననూ దివినుండి దిగివచ్చి-

తన్మయులై - తల్లక్రిందులై మళ్ళీ దేవలోక ప్రస్తా
వన మర్చిపోదురు. ఇది నిశ్చయము - నిస్సందే
హము - నిశ్చల నిశ్చయము. (మళ్ళీ కొంచముదూరం
నడిచాడు)

ఈ కాసారంబున కొంచము దప్పిక తీర్చుకొని కోడ్డుపర్కన ఆకులురాలిన చెట్టునీడన విశ్రమించి అటుపైన ప్రయాణము సాగించిన నన్ను కొట్టువార లెవ్వరు? (చేతిలో వున్న ఆయుధము అవతల పడవేసి మెల్లగా వంగి తేరిపార చూశాడు) ఆహా! ఏమీ ఆనందపారవశ్యము? నీటిమడుగులో సాటి మనిషి సాయము లేకుండానే స్నానమాచరించుచున్న దేవ కన్యలు దిగంబరులై కళ్ళు మిరుమిట్లు గొల్పు చున్నారే! నేనెంతటి అదృష్టముచేసి జనించితిని - ఎంతటి అపురూపవరాలు బడసి భూమిమీద పడితిని! ఎవరు మీరలు? (లేచి కళ్ళకు చేయి అడ్డం పెట్టు కున్నాడు) నట్టనడివీధిలో పట్టపగలే దిగంబరులై - దివ్యలోక సుందరీమణులై - స్నాన మాచరించు

చున్న వీరలెవ్వరు? మాధవులకుటకు నోరురాని వీరు మానవమాత్రులు కారా ఏమి? అహో! నేనెంత పొరపడితిని? ఎంతటి దిగ్భ్రాంతికి లోనయితిని! నిలువులోతు నీళ్ళలో నిదముగా దివ్యకాంతలే దిగివచ్చి దిగంబరులై స్నానము చేయుచున్న వారలే యని భ్రమపడితిని. కాదు కాదు. అవి మత్స్యములు. మత్స్యముల బోలు మత్స్యములు! నిర్వ్యాజులై - నిరాడంబరులై - నిరాధారులై నిత్యనూతనంగా నృత్యములు చేయుచున్నవి! మృత్యువును సైతము లెక్కచేయని పారవశ్యమున పరుగులు తీయుచున్నవి. ఏ జాలరి జాలె వేచియున్నదో వీటిని దాచుకొనుటకు? (మరికొంత దూరం నడిచాడు ఏదో పరికించి చూశాడు.)

ఓయీ నీవు ఎవ్వాడవు? ఏకతంబున ఆ చెట్టుకు వ్రేలాడుచుంటివి? పలుకవేమి? నీలో ప్రాణములు లేవా? మూగ్గాడవేమి? (పరీక్షించాడు) ఓహో! ఉరిత్రాడుకు వ్రేలాడబడి ఆనందముగా ఊయెలలూగు

చున్న నీవెంత ధన్యుడవోయీ? నిజాయితీని నిలువునా వురితీసి- చెట్టుకు ఉయ్యాలవేసి- వూగిస్తూ- నిరంకుశ పాలన సాగిస్తున్న పెత్తందారులెంత త్యాగమూర్తులు! (దూరంగా చూరవరాశాడు) అచ్చట మరో కాసారము కానవచ్చుచున్నది. అచ్చటికరిగి తృప్తిగా స్నానమాచరించి దాహము తీర్చుకొని పోయెదగాక! (అంటూ అటువేపు నడిచాడు. దిగబోయి కాలు జారిపడ్డాడు.) అబ్బా! గుడ్డివాళ్ళను కుంటివాళ్ళను చేయడానికి రోడ్డుమీద మట్టికుప్పలు తోలిన పట్టణ పాభవంబెట్టిదని వర్ణింతును? మోకాళ్ళు పగిలినవేమో! (చూసుకుంటాడు. దిక్కులు చూస్తూ) ఏమిటా కిలకిలా రావములు? ఏమిటా పెదవులపై లాస్యము చేస్తున్న హాస్యములు? ఎవ్వరివై యుందును? ఆహా! గుండెలను కదిపి వేస్తున్న మందహాసములు! ఏ నెచ్చెలి పెదవుల నుండి రాలినవి? ఓహో! నీవా? నీవా నన్ను చూసి నవ్వినది? నీవా పరిహాసాలతో నా ప్రాణములు తీయుచున్నది? ఎవ్వరిదానవు? మాటలాడవేం?

అడుగుచిన్న కొలదీ పగలబడి - విరగబడి నవ్వుచూ నన్నింతా క్రుంగదీస్తూన్న నీవు ఎవ్వరిదానవు? ఏమిటా వాలుచూపులు? వాలుజడను భుజమువీరాదుగా వేల్లాడ వేసుకొని చేతిలో పట్టుకుని ఆడిస్తూ కొంటెగా ఉంటిగా నా మాన ప్రాణములు తోడేస్తున్న నీవు తెలుగుజాతి ఆడపడుచువు కాదా? ఏమనుచుంటివి? హా కార్యకు దెబ్బలుతగిలి - బబ్బలుపగిలి-చిత్తము చిందరవందరై ఏ సందున బోదమా యని ఆలోచనలోపడ్డ నన్ను చూసి పరిహాసము చేయుచుంటివా? వంచకీ! ఏమిటి? అందరిదానవా? అట్లయిన కులసతుల పతులను యింటికి రప్పించి, వగలతో - వయ్యారములతో కొప్పించి వళ్ళమ్ముకునే కులవంచకివా నీవు? పందెమువేసి పరువాలను పదిమందికి పంచియిచ్చే పతితవా నీవు? అవును. ఇది స్వతంత్ర భారతదేశం! వృత్తులు పోయ్యాయి- మేధాసంపత్తులతో వృత్తులు పెంచి - ఉద్యోగ భవిష్యత్తును బంగారము చేసుకునే భాగ్యనగరములో యింకనూ కులవృత్తినే నమ్ముకొని - మానాభిమానాలు అమ్ము

శని - జీవితాన్ని చీకటి చేసుకున్న దౌర్భాగ్యుడా నీవా? ఛీ! ఛీ! [illegible] తెరచి మదాంధుడవై [illegible] నమును చేసి సహింపలేకుంటివా! [illegible] సభ్యురాలిగా [illegible]! (తుళ్ళి వెనక్కి తిరిగి [illegible]) పాండవులారా [illegible] సుఖాన్ని పంచిపెట్టే ఒక పతివ్రత పరిహాసించిన పిదప యిక నాకీ ప్రాణములు ఎందుకు? [illegible] భుజంగమ్ములు నో [illegible] ఎత్తివచ్చినను లెక్కచేయక ఒక్క గదాదండము వంటి రోకలిబండచే [illegible] జేయగల ఉత్తముండ నగు నన్నే చూసి ఒక్క ఆడది నవ్వి అవమానము చేసిన యింక నాకీ [illegible] మొక్కటి ఎన్నికల సంబంధములో రెండువేల రూపాయల నాటుసారా తెప్పించి అలవాటు వున్న ప్రతివాడి నోటికి అందించి నిషాతో వాళ్ళ గుండెల్ని నింపించి [illegible] డుచేత లెక్కకుమించిన ఓట్లు పోలుచేయిం చిన ఈ విచిత్ర దుర్యోధనుండు ఎంతటి ఘనుండో ప్రేక్షకు లెరుగరే! అప్పుడు నవ్వలేదే! అవును. ఒక్క రోకలి బండ నా చేతనుండ ఏ రౌడీమూకయైనను [illegible]

చిత్రమా? ఇంతసేపు కన్నులతో వింతవింతగా చూసి- చటుక్కున నవ్వి నవ్వి- పగలూ హోరాహూలూ దవ్వి దవ్వి-చటుక్కున తలుపు మూసుకుని చటుక్కున వెళ్ళిపోయిన యీ పత్రికను పరామర్శించకుండిన- ఇక సహనందులకు? నా దొంగల పరివారమొందులకు? సారా వ్యాపారమొందులకు? ఏది ఏమైననూ ఈ వలపు కాంత కులపుత్రిక - దాని భోగమంతా దోచి- నేనూ తృప్తి ఉంటనే- మానవధనుండనే- పుత్రుండనే- అని బుజాపు చేసుకోవకుండిన నా ప్రతిష్ఠ అదృష్టకాలగును. (మళ్ళీ తలుపు తీపు నడిచాడు) వోసీ నవ్వులరాణీ! తలుపు తెరూ! ఏమనుకుంటివి? జేబులో కాసులు లేవనుకుంటివా? ఎంత కావలయును నీకు? ఎంత సమర్థించుకున్న - సరసమ్మునకు సిద్ధపడుదువు? తలలు దప్పించుకు- మాటలు మాద్యటలో కందవేసిన వందేమాతరై అఖండ కీర్తి ప్రతిష్ఠల కలితుండనై చక్రాంకిత చరిత్రకూ భయపడి - ఒంటరినై - తుంటరినై — ఎక్కడెక్కడో తిరుగుచున్న నా ప్రజ్ఞా ప్రాభవాలు అర్థముగాక- యింకనూ వ్యర్థముగా పుచ్చుకొనుచుంటిని నెచ్చెలీ! నీ మత్సరము మానవకుండిన

ఇంక నాకీ పగతనమేల? (తలుపు దగ్గరకు వెళ్ళి తట్టాడు) తలుపు, తెరూ! వెయ్యిరూపాయలకే గదా [illegible]. నా ఎడమచెయ్యి ఎవ్వరి జేబులో పెట్టినా అది వెయ్యిరూపాయలకట్ట పట్టుకొనును! నీకు ఇచ్చుకొనను! తలుపు తెరూ! (ఇవతల కొట్టాడు.)

అవమానము ... సహించరాని మహావమానము! దుష్టదుర్యోధన చక్రవర్తి జీవితము దుర్భరము— దుస్సహము! ఒక్క [illegible] ధాటికి తాళలేక [illegible] కరిగే [illegible] యీ విచిత్ర దుర్యోధనుని బ్రతుకు [illegible] నిష్ఫలము! [illegible] పాడు [illegible] వెళ్ళిపోతూ [illegible] తెరూ! తల [illegible] కాల్వల [illegible] కాంచ [illegible] జారి— [illegible] ప్రాణములు [illegible] బ్రతికి [illegible] ముక్కలు [illegible] బిచ్చ

గాళ్ళనూ- కుక్కలీళ్ళ- పందికొక్కులీళ్ళ- వల చూడవలె? చూసితివిపో- నడిరోడ్డుమీద మత్స్యరాజములు నక్క వృక్షాల దృశ్యాలనేల చూడవలె? అక్కడికేల నడకవలె? అరిగితిపో- కాసారముల నందేల దాహము తీర్చుకొన సాహసించవలె? సాహసించితివిపో- కాలుజారి ఆకాసారమున ఏలపడవలె? పడితివిపో- దూరమునుండి ఆ దొరసాని నవ్వుచూ మాగతనంబు లేదని పరిహాస వచనంబుల రువ్వుచూ నన్నేల కించపరచవలె? కేల వంచించవలె? అహో! ఇంతటిఘోర పరాజయము జరిగిన తర్వాత వెధవ ప్రాణములు బొందిలో నిలుపుకొని సారా కొట్టుకు వెళ్ళినచో ఎల్లరకూ లోకువై పోదునుగదా! (ముందుకు విచారంగా- బరువుగా నడిచాడు.) ఓయీ! నీవు ఎవ్వాడవు? నీ పేరు ఎర్రిటోపీయా? ఇట్టియిన ఈ ప్రదేశంబునకు ఏల వచ్చితివి? ఏమనుచుంటివి ఆహా! సాని వాడల సంచారము చేయుచున్న నన పట్టుకొనుటకు వచ్చితివా? ఆహా కాలమెంత మారినది! అనుకూలించక పోతే వసుదేవు వాడే అంత గాడిద కాళ్ళు పట్టుకున్నాడు!! అని శాస్త్ర

ఘోషించుచున్నవిగదా! శాంతలు నివసించు చోటికి ఏకాంతమునకు ప్రవేశించి యిరకాటములో పడితినిగదా! కటకటా! ఎట్టికష్టములు వాటిల్లినవి! ఎంత దైన్యస్థితి ఏర్పడినది! ఓయీ! నీవు నన్ను విడిచిపెట్టవలెనన్న నీకేమిముట్టజెప్పవలె? ఏమీ! లంచమన్ననీకగిట్టదా? అటులనా? నీవు భార్యాబిడ్డలను సుఖముగా పోషించ నిచ్చగలవాడవు కాదా ఏమి? అవును జీతముచాలక-జీవితాలనుచీకటిచేసుకున్న తెలుగువారి తెలివితేటలు-కేటతెల్లముగా నేనెరుగుదును! ఏమీ! యీతని స్వభావము ఎంతకును మారకున్నది. ఓయీ! నేనెవ్వడినో ముందుగా ఎరింగిన నీవు తోసిజాడించవు అట్లున్న ఆలకించుము ఉత్తముండనగు విచిత్ర ధూర్తోద్ధనుండను నామధేయుండను నేను! మొన్నటి ఎన్నికల జాతరలో పాల్గొంటు సభ్యులుగా ఎన్నికయిన సామశాలరాయుడు గారి భార్య తమ్ముడిని. వారి బావమరిదిని ఏమి? ఇలా గుడ్లు తేలవేసి — తెల్లబోయి చూచుచుంటివి? మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మన్నాడో భార్య మేనత్త కొడుకును. వారి సోదరుండను. మనజిల్లా అధికారి పిన్నమ్మకు స్వయాన

మరిచిని- వారికి సారథిని నేను తలచుకున్న నిన్ను ఏడు జిల్లాల అవతల పారేయించగలను! ఏమిరా? ఇంతకు ముందే అన్ని జిల్లాలు తిరిగితివా? అట్లయిన నన్ను పట్టుకొనుట తధ్యము! ఆహా! "బలవంతమైన సర్పము చలిచీమలచేత జిక్కి- చావదె సుమతీ" అని బుధులు చెప్పిన మాత్రము వ్యర్థము కాదన్న మాట! ఓయీ! రమ్ము! ముందుకురమ్ము- నన్ను పట్టియిచ్చిన సాహసానికి మెచ్చి పరిభుత్వం నీకిచ్చే పరిమానవన్ వల్ల నీవుగొప్పవాడివై పోవడం నాకూ సంతసమే. కాని నా దగ్గర అరకోడికూర- నాటు సారా వున్నది రుచి చూసెదవా? ఏమిరా! ఆ రెండూ నీకు ప్రియమైన ఆహారములా? అయితే రమ్ము- ఆర గించుము- కడుపార ఆరగించి కైపెక్కి- కైలాసము తృప్తిగా చూడుము. (అంటూ అందించాడు) ఆహా! బాధ్యత- బాధ్యతఅని వాగి,వాగి... తృటిలో మధు పానీయము సేవించి- మత్తెక్కి- మొత్తబడి- వచ్చిన దారి పట్టిన నీవెంత ఘనుండవోయీ! విజయము... మహావిజయము... ఈ విచిత్ర దుర్యోధనుండు

విజయ గర్వముతో సర్వము మర్చిపోయినా ఎదురు లేదు. మనదే విజయం— మనదే విజయం— (అంటూ పెద్దగా నవ్వుకుంటూ దూరంగా వెళ్ళిపోయాడు.)

—: శుభం :—

ఎలక్షన్ పిచ్చోడు

[అది నాలుగురోడ్లు కలిసిన బజారు. అప్పుడే [illegible] ఎడంచేతిమీదుగా (వేలాడుతున్న ప్లా[illegible] ఆ బజారుకు వచ్చాడు. జరీ[illegible] కట్టుపంచ, తలగుడ్డ అతని ఆభరణాలు. [illegible] ఎవరో పిలిచినట్లు వెనక్కి తిరిగి చూ[illegible] ముసి నవ్వులతో రెండుచేతులూ కలిపి [illegible] దిగా నమస్కరించాడు.]

అప్ప: దండాలుండి? అయ్యబాబోయ్! [illegible] బతికేవోణ్ని. కళ్ళు నెత్తి[illegible]

[28]

మరేను? సిన్నయ్యగోరా! ఈవంర్ని సూళ్ళేదు దొరా దండాలు.

అయ్యబాబోయ్! అలాగనెయ్యమాకండి. అంతా తవరి సలవేగదండి మరి? ఎందుకంటారేటండి? బేగి ముందు కొచ్చేత్తంటేను? ఇదండి - ఇది - మరండి - దండగదండి! వూల్దంస. (అంటూ చేతిమీద దండను ఓసారి తృప్తిగా సూసుకున్నాడు) నా నామిరంగా! బుల్లెబాబయ్యగోరూ! మావోళ్ళంతా నా కుళ్ళో కడేశారు, నా నేవోఁ మా ఆడదానికేద్దావని ఎల్లుకొచ్చేత్తన్నాను. అంతేనండి.

అయ్యబాబోయ్! అక్కడే వుందండి కిటుకు. మరండి! కులపోళ్ళంతా కూడబలుక్కుని నన్ను మా వాడ్డుమీద నిలేశారు. గెలిపించిపడేశారు. అంతా మా ఆడదాని సలవేనండి. అమ్మతోడు!

ఏటండి అలాగనేశారు? తల్లి సిగ్గొయ్యా నా పెళ్లాం ముండ సలవ నేపోతే నాను పడిపోయి వుందునండి! వత్తానండయ్యగోరూ! (రెండడుగులు పడిచాడు వెళ్ళే వుద్దేశ్యంతో. మళ్ళీ ఆగిపోయాడు. కిసకిస నవ్వుకుంటూ.)

అయ్యబాబోయ్! పెద్దయ్యగారు [illegible] దొరగోస్తూ ఉండాలి. నాకండి - అప్పుడ్రాజుగారికి - పాకిలేవుబాపరాజ పాయసంగాలంగా [illegible] యిడిసి పడేసిన బట్టలుతోటే అప్పలాస్వామిగారికి [illegible]

అయ్యబాబోయ్, అంతమాటనమాకండి. (చుట్టూ వచ్చాడు ఆయాసపడుతూ) ఆదేటిబాబో! నాకు [illegible] యిపోటానికి నానేవుచ్చాగారికి కట్టించునా [illegible] యేటి ఆ మాట... అల్లేరండి బాబుగారు [illegible] గారు! ఆదు సెబుతా రండి. ఏవనంటే- "ఓరి పిచ్చి మొగవా! కిలా యిగ్గం కట్టించుకోవాలంటే [illegible] సేవ సెయ్యాలి- కళ్ళు కాళ్ళుమాసవ [illegible]" అని. ఏంసేతంటే అంటేలేవండి.

నానేదచ్చా నామాటెట్టుకొని [illegible] కూడావచ్చానా యేటి? ఎలచ్చను [illegible] గదండి. [illegible] లండి. వెర్రాడయ్యగారు [illegible] వచ్చాడు)

ఒరేయ్ గవరీ! [illegible] సిగ్గులేక [illegible] నీకు [illegible]

వల్లమాలిన సిగ్గొచ్చిపడ్డది? గెల్చానే - మొగోడుగా నిల్చానే! ఓసి నీయమ్మకడుపు కాల! ఏటే బేటి! నవ్వుతే గమ్మున వూరుకుంటావ్? ఏటిసెయ్యమంటావే? గద్దోరంతా ఎదురవుతావుంటే ఆరికో దండం పారేసి కొంప సేరేతలికి గండం గడిచినంత పనయిందే. ఎంచేతంటే - అంచేతే మరి.

ఏటీ? ఆళ్ళంతా ఓట్లేసి గెలిపించటానికి కారణం నువ్వా? (నవ్వుకున్నాడు సిగ్గుగా, బిడియంగా) కాదు లేహే! నీ నవ్వు- అమ్మతోడు! ఎంచేతంటే- అంచేతే మరి! నాసామిరంగా! నీ పెదాలు దొండపాకులతోడా లాగుండాయ్ గదేరి! అందుకేగా మాను నాయాల్ది నువ్వు నగుతావుంటే మొనుసంతా జల్లుంటాది - గుండెలో గుబులవుతాది.

అందుకేనే గదేరి! నాకిన్ని ఓట్లు పడ్డాయ్ మరి - గెలిసాంమరి! అద్గో అదేనే! నీకాడున్న మాలావు పెద్ద సిక్కు. ఎరికేలేహే. నువ్వు మాలావు అందంగా పుట్టావ్. నాను కాదన్నానా యేటి? నువ్వట్టా ముద్దొచ్చేలాగున్నావనే ఆళ్ళంతా నామీనడ్డారు. నా నేమో

అళ్ళ కాళ్ళమీదపడ్డాను. పాడ్డులో నిలబడ్డాను డోకా లేకండా డోలు వాగించి మరీ గెల్చాను.

నాయాల్దాన నాకు వళ్ళు రేగిందంటే కుమ్మేత్తాను మరి. ఆఁ! బేటికి రమ్మంటే పాకిట్లోవుండి వాగుతున్నావు? పట్టునాయేటి ఓ పట్టు? ఒసి నీ తల్లిసిగ తరగా - ఇంతలావు ప్రెజానాయకున్నాట్టుకుని "నీ దిమ్మడూ" అంటున్నావా? శేయ్ గవిరీ! గమ్మున బేటికి రాపోతే నానే లోపలకొచ్చేత్తాను - ఏసేత్తాను యీ దండ! అసి నీ ఎర్రికూల! వద్దంటా వేటహే? మనోళ్ళంతా పొగడి, ఒక రేత్తిరంతా తీర్మానం పాస్సేసి, నా మెళ్ళో ఈ దండేసి, ఒక దండంకూడా కడేసి దీవించారే!

ఏటీ! శేయి గవిరీ! నాకు తెలవకడుగుతాను నాను నీకు మొగుణ్ణా - లేకపోతే పగోణ్ణా? సెప్పే గవిరీ మొగుణ్ణేగందా. ఇప్పుడు నాను ఏటిసేత్తాను సెప్పు? అయినా లోపలచేసే ఎదవపని ఇంతమంచి సూత్తుం డగ జేటిసేత్తానా ఏటి నీ పిచ్చిగాని జాగుసేత్తా

ఏటి మరి జమిందారు బిడ్డలాగ. ప్రెజానాయకుడి పెళ్ళానివా నువ్వు?

ఆయితేమటుకు ఏటికి రాకూడదాయేటి? ఎవుడే ఎకవ సచ్చినోడు నీకు సెప్పిందీమాట! అలాగని మరి రేకల్నుంచి కాళ్ళా, చేతులూ ముడెట్టుకుని- వరండాటో కూకోని ప్రెజా నాయకుడి పెళ్ళాని గందా అనుకుంటే... పూరోళ్ళ గుడ్డలుతికేదెవురే మరి?

నానా? ఏటీనాను? ఓసి నీ తల్లి సిగ్గోయ్యా సెయ్య బలిసిందే నీకు- ఇంతలావు ప్రెజానాయకుణ్ణెట్టుకుని ఆరి గుడ్డలుతకనుంటావేటి? గూబ గుయ్యమంటాది నోర్మూస్కో- ఏటా సిగ్గు? గులాబి మొగ్గలాగ... ముడుసుక పోతుందేటి నీ మొగం.

ఆసి సీసిగ్గు సితకా - నిన్ను బండకేసి వుతకా- ఏటి తలబిరుసు? ఓసి నీయమ్మకడుపుకాల. అయ్యానీక్కట్టి పెట్టెహే- ఎంచేతంటే అంచేతనే మరి. నాను గొంతొప్పిణ్ణయిపోతాను గందా! అంచేత. ఆరిక్కని

నువ్వు, నీపని ఆరూ సెయ్యాక తప్పదు. నానేటి సేత్తా వంటావేటి? బెద్దమడిసి నయ్యానుగంద మరి. ప్రొ ద్దినానబడి సేవశేయాలంమరి. ఇంతమట్టుకు నీపని నాను ఏపీ సెయ్యలేదా!

అదేనే- ఆసియ్యాలలిసిన మాటలకే వళ్ళుమండేది- అసలు నీతల్లి సిగ్గొయ్యా పెళ్ళయినప్పట్నుంచి సూత్తన్నా - నానంటే నీకు యిదినేదే...యిది... ఇదంటే తెలవదా యేటి? ఆదేమరి ఎంచేశంటే- అంచేతనే మరి?

ఒలే గనింరా! ఓమాట నిజం సెప్పే - ఆయాల మన పెళ్ళయ్యాక మూడోరేతిరి- ముత్తయిదలొచ్చి మనిద్దరినీ వోగదిలోకి నడితే- నాయాల్ది ఏంచేశా! సెయ్యి! కందకుండా జేటికెల్లిపోయి- గడేసుకున్నావ్. కోడి కూతేట్టేదాకా నాగోడు యిన్పించుకోనేను. ఎంచేత అంచేతే మరి!

నా సావిరంగా గజ్జల గుర్తింసాగ గంతులేత్తావే గాని వంటియిూన సెయ్యేట్టనిత్తావేటి! పొట్టాపులాగ కొరకొర, సురసుర సూత్తావుగాని. సగుతా నడిరేత్తిరి

తీసితే నాయాల్ది అవులిత్తా అవతలకెళ్ళిపోతావు వళ్ళు నొప్పులంటావు, కళ్ళు మంటలంటావు, వల్లగా దంటావు. ఇంతకీ చేటికి రావన్నమాట! (రెండడు గులు లోపలకేశాడు.)

నాయాల్ది గవిరీ! నాను లోనికొచ్చానంటే వడే త్తాను మరి ఈ దండ. తేయ్ గవిరీ! ఈప్పాటనా కూసింతనవ్వే...కిలుక్కున నవ్వితే నాలు గవిరీ! కిలుక్కుమంటాది మనుసు. ఎంచేతంటే అందుచేతనే మరి. అంచేతంటే ఎందేతంటా వేటొహే-ఎర్రి మొగవా నువ్వు సొప్పినట్టే ఇప్పేసుకుంటాన్లేయే.

ఏటీ? మనయ్యగోరికే ఓటెయ్యమంటావా? అలా గనేమరి! ఓటేత్తానని మాటిచ్చినా చేటికి రావు. వో ముద్దునోటికియ్యవు ఏటే సిటుకు? (బజారు వంక చూశాడు. చెయ్యి అడ్డం పెట్టుకుంటూ.)

ఆయ్యబాబోయ్! దండాలండయ్య గోరూ! దం డాలు. తేయ్ గవిరీ! అయ్యగారొచ్చారు. మంచ వెయ్యాక్కే గవిరీ కూకుంటారు. -బ్బె సేదండి నాయా

ద్ది మా ఆడదానికి మాలావు సెడ్డసిగ్గండి. ఏటండీ ఇలా గనేశారు? దాంతల్లి సిగతరగా- దానెవ్వారం సూక న్నా తపుకో బాగా ఎరిశా? ఎంచేతండీ?

వోహో! అంచేతన్న మాట? కాదంటండి మరి లేపం దగ్గర్నుంది తవకింద బతికేవోళ్ళం. తమ కిడి చేసిన గుడ్డలుతిశే వోళ్ళం. అంచేతనే గదండి నాను గాలిశిండి. ఇంగా కేటుకేటి బాబో- కేటుకు. ముంచేశా నా ఏటది కొంప? ఏటే గవిరి! కేటుకంటారేటి కేటుకు? అని నిల్లి సిగ్గొయ్యా ఏటే ఇలా కేటుక్కున నగుతున్నావు? అయ్యగోర్ని చూసేతలికి ఆనందం పొంగిందా ఏటి? అంచేతేగదటే - మానం ఆరిగాళ్ళ కింద బతుకుతుంది? అని నోర్యాసుకోయే పోసుకోలు దానా!

అయ్యగోరూ! తవరొచ్చింది దాన్నడగ మంటారేటండి మరీనూ? ఆదొట్టి ఎర్రిబాగుల్దయితేను- నాను మొటుకు తవరు సెప్పిందానికి కాదంటానా యేటి? వోటిస్తానంటారా? గవిరా! అయ్యగోరు నాదిమ్మంటన్నారె. ఆరికేసిత్తానని ముందే సెప్పేశావా?

ఆసి నీతల్లిసిగతరగా. వోమాట సెప్పనేలేదేటి ? ఎంచేతంటే అంచేతేనా ! ఆయిటెసర్లే బాబుగోరూ! తవరేపి అనుకోవంటే వోమాట అడుగుతాను. మూకెందుకు బాబు ? మూటియ్యంకినాలు. దీంతల్లి సిగ్గోయ్యా- మూటిత్తే మూడోనాటి కల్లా సాటుగా నారా కోట్టు కెళ్ళిపొద్దిగదండి మరి ? కరక్టుగా నా ఓటు మీాకే యిచ్చేత్తాను. ఆ పెసరట్టు నాకు ఇడెయ్యండ ఏటంటారు ? పెసిరెంటా ? అదేనండి నోరు తిరిగి సావటంలేదు. ఆ పెసిరెంటు నాకిగ్గియ్యండి. యియ్యాల్లేదండా రేటి బాబు. మావోళ్ళంతా నామీాన ఆశెట్టుకుని- అవురా వురుమంటుంటేను.

ఆయ్య బాబోయ్,.. అలాకాదర్రు మరి- ఆవకర మొగమూటాడ్డం వొత్తె మావోళ్ళంతా నీ మొగమీాన్నద వూసేత్తారు. నా వూసె తవు గూడాను- అదేటి బాబో ! తవపాదాలకాడబతికే వోళ్ళం- బాసోళ్ళం- మాకూ సీమూ, నెత్తురూ వుండాయి బాబు ! మాట మీాన నిలబడే అలవాటు వున్నోళ్ళం దొరా ! మొగవాటం అడమోకండి. నేకుంటె త్తి మొక్కుతానుమరి.

ఏటి గిరి ! అరిశె బెమ్యాక హొత్తె నాతో కాపరం సెయ్యాసే సెయ్యావా ? ఎంచేత ? అంచేతనా ? వొసిస్సి

తెల్లి సిగతరగా! ఎంతమాటన్నావే నాయాల్దాన! మా పన్లన్నీ తనరే శేసి పెడతారు బాబు! నిజవేమరి! నావాళ్ళు నన్నేనంటూరో ఎరికేనా మీాకు? ఆళ్ళదే ఫుంది? ఎదప్రలు- ఆరకాయహారా, అరపేటు కోడి కూరా- ఆళ్ళెమొకాన పడేత్తారా? నోరెత్తెవాణ్ని కడ్డి వెంకి్ల తోసేత్తారా!

అలాగయితే వర్లే దొరా. నాది తపరికే యిచ్చకు జాను. జానువుచ్చుకునేదేటి బాబూ- యిద్దూరం గాకపోతేను. జడగుంటే బోల్డువిషయాలున్నయ్ మరి కొరాలేనంటారా! అయితే యిక్కేం- కాయం ఎంపతరంటే బుడతలీధిన జయ్యాగోన్ని ఇనిపెట్టుకు జేత్తె పిందేళ్ళుగాకా అగుపల్లేదటం. అంచేత- అదే సంది- మారండి మాా సిన్నత్త కొడుక్కి- ఓ తమ్ముడున్నాడండి - సదూకుని పట్టా పుచ్చుకున్నాడు గూాడను. ఆడికో వుద్దోగం సూడాల పెంటవుద్ది?

అంతేనేటుండి బాబూ? సెపితే శాలాఫున్నాయ్. మా ఊరసాలి గాడు లేడండి! ఆడికో పెయ్యొటు మడి నుండండి. దానికి సారాపాటు యిప్పించాలి. ఎంత వుద్దీ? ఇంతేనేటుండి! మారజాక సంఘువోళ్ళు గద్ద

బతకటానికి సెద్దయిబ్బందడిపోతున్నారు. దిగుడు బావి కాడ అరేసుకోడానికి పోటుకావాలి. ప్రత్యేకంగా ఒక సెరువుసూడాల. ఎంతవృద్ధి! ముందీవిసయాలు తెల్చండి. వృజ్జోగానికి కెంతవృద్ధి? సారా పాటకెంతవృద్ధి? సెరువు రావటానికెంతవృద్ధి? అరేసుకునేపోటుకెంత వృద్ధి? ఈటి సంగతి తెల్చండి మరి!

ఆయ్యబాబోయ్! అయిపోటం ఏటండి! బోల్డన్ని విసయాలున్నయ్ మరి! తవరుకొప్పుకుంటేసరే మరి! లేపోతె అంతేమరి! సొంత విసయాలయితే అంతులేకండా వున్నయి దొరా!

మరండీ నా ఆడది లేదండీ! అదేనండీ గవిరి! దానికో పెళ్ళయేటుగాడున్నాడండి ఆడెప్పుడూ యీరాది గుమ్మంలో మంచోని దీన్నిమూసి ఇకిలిత్తా వుంటాడు. ఆడి కాళ్ళు ఇరగగొట్టాల ఎంతవృద్ధి?

అంతేనా ఏటండీ! నా గవిరిగాకి సిన్నయ్య వున్నాడండి. నా కొడుకు. ఆడు సత్తె ఒక సుబ్బటనేల నా పొలంతో కలిసిపోద్ది అని యీమతొం అంపాల. ఎంతవృద్ధి?

నా యాల్ది దీంతల్లి సిగ్గో య్యా- మాగవిరిని పెద్దింటి సిన్నబ్బాయిగోరు కన్నా గొట్టాడంటదోరా! అరి రొండుకళ్ళ్యాపీకెయ్యాల- ఎంతవుద్ది? ముండిటియాఖ్యారము తెల్పిండిమరి! కాళ్ళిరగ్గొట్టికె ఎంత? కళ్ళుపీకైతె ఎంత? దాని సిన్నదాన్ని యమలోకం అంపితె ఎంత! ఈ మాటిసంగతి ముందుగా సెప్పండి మరి!

అయ్యబాబోయ్! నేకానని సెబితేనాథం లేదండి బాబో! పాలామంది సెప్పారు- నా కళ్ళుగప్పారు. అంచేత ముందుగా తవరు సెయ్యాల- నా ఓటు వారా కెయ్యాల అదీ పాయింటు.

ఏటే గవిరీ? సిన్నబ్బాయి గోరు కొట్టిండి ఒక్క కన్నేనా? మరయితె ఆ ప్రెయేటుగోడి సంగతేటి? ఓసి సీ కల్లి సిగతరగా! నిన్నరేత్తిరి నువ్వెల్లింది యాడకే మరి? మున్సుబుగోరింటికా? అరి మాడో తమ్ముడు రమ్మన్నాడా? ఎందుకూ అని? పెళ్ళయి నప్పుట్నుంచి రమ్మంటున్నాడా? సాకిట్లోకి రమ్మంటే సిగ్గసిగా లావేటే? సెప్పు- అంటేతెనా?

అయ్యబాబోయ్- అదూ ముండేశాగా నాకొంప వటయ్యోగోరూ తవరనేది? వూళ్ళో ప్రెసిరెంటోరా

ముంచేశావా నాకొంప? వారిమాట ముందుగా నాకు సెబితే- ఆరిగుడ్డలన్నీ ఆట్టుకెళ్ళి నానూ ఆసెరు వులో ముంచేద్దును గందా? నాయాల్ది పొద్దున్నేదినవ్వు ట్నుంచీ వూరిమీన తిరిగీ తిరిగీ- హోటేటి కూడు తిన మరిగి నా వూసేమర్చిపోయిండి దొరా! యెట్టాగండీ దీన్తో కాపరం సెయ్యాటం?

ఏటయ్యాగోరూ? ఇసువంటి పాడుపనికి తెవరూ పాలుపడ లారా? అంచేతనే అందరికీ సెప్పి, ఓట్లునాకే యింటారా? ఇదన్నమాట కిటుకు. అసలు కిటుకు యిదా బాబు? కులపోళ్ళంతా కూడబలుక్కుని నికే శారని నిన్నటి దాకా మురిసిపోయాను బాబో- అసలీ యెవ్వారమే మరిసిపోయాను.

ఏటే గంగీ! నా సిన్న తమ్ముడే యిసువంటి యెదవపనికి దించాడా? "అవును మావాఁ! నీ సిన్న తమ్ముడే సిగ్గుమాలిన పనికిదించాడు - నిలువునా ముంచాడు" అని యింకా సెబుతున్నావా! ఛీ! సిగ్గులేదంటే సీకు?

ఒరేయ్ గంగీ వద్దేరాకే. పెసరట్టూ వద్దు, పెసి రొట్టూ వద్దు- నాకీ నెంబరేవద్దు- నాకీ సంబరవేఁవద్దు

గవిరీ! నాకు పరువు కావాలి. మానం మరేదా కావాలి- ఛీ! ఛీ! వళ్ళు ఫూరోళ్ళ సేతుల్లో బెట్టి- వోట్లట్టుకొచ్చి-నా కాళ్ళమీన పడేత్తే ఆటీసిపోగెట్టు కుని- గొప్పోణ్ణయిపోయ్యాను గందాని- సంకలు కొట్టుకోటం నా కిట్టంలేదే-

నేయ్! కాలుతున్న యీ (స్త్రీ)పెట్టె కిందపడి కాలి పోతున్న సెరిలిను చొక్కా-లా- కాలిపోతందే నా మొఖుసు. నీళ్ళకడ్డ నిప్పల్లా సిటసిట్లాడిపోతుందే నా గుండె సెఖు వళ్ళమ్ముకుంటే వచ్చిన ఓట్లు సూత్తంటే నాకి రేవు బండకేసి వుతకాలనిసిత్తందే గవిరీ!

ఓసి గవిరీ! యీ యీధపబతుకు నాకు వద్దేవద్దు. ఈ మురికిబట్టివ ముండబతుకు- నాకిరేవుకు మోసు కెల్లి- వుడకబెట్టి- వుతికి సలవజేసుకుంటేనేగాని సల్ల బడదే నా వళ్ళు.

అమ్మో... అమ్మో... పెద్దరికం అంటే తెగ మురిసిపోయ్యాను బాబు! నెంబరై పోగానే నానో నాయకుణ్ణయిపోతానని సచ్చేంత ఆశబడ్డాను దొరా! గవిరి నా బతుకునిండా మురికిచల్లింది. ఛీసింగు పౌడ

దులో పడేసి- సెడామడా బాది బాగుచేసుకోపోతే అది సిరిగిపోద్ది- బాభో యీ పెద్దరికాలూ, సుట్టరికాలూ నాకొద్దు. ఎల్లండిబాబు! ఎల్లిపొండి.

సెయ్! కిలాడిదానా! ఎల్లవే- నువ్వూ ఎల్లిపోదే- గమ్మున వుంచుకుంటే నన్నే గంగిరెద్దును చేసి- అడించావు. ఇంకా నువ్విక్కడే వుంటే నిన్ను సాకిరేవు బండకేసి వుతికేత్తాను - వూకేత్తాను - ఎల్లు - ఎల్లిపో - (అంటూ దండతెంపి చిందరవందరగా వూలన్ని చిమ్మి రుసరుసలాడుతూ వెళతాడు.)

మొద్దబ్బాయ్!

[మొద్దబ్బాయ్ ... ముద్దుగా మాట్లాడలేడు — మోకాళ్ళదాకా నిక్కరు ... మోచేతులవరకు బనీను — ముందుకు దువ్విన క్రాఫు ముక్కుకు సరిగా పెదవికిపైన జోకీగలా మీసం — మెడలో కంఠె — చంకకు త్రాడుతో వ్రేలాడే పలక — ? చేతిలో బలపం — చవకబారు దిద్దులు — ఈ మొద్దబ్బాయ్‌కి ... అలంకరణలు — కళ్ళునులుముకుంటూ ... మధ్య మధ్య ఏడుస్తూ — వెనక్కితిరిగి చూసుకుంటూ — వీధిలోకొచ్చాడు — వుల్లముక్కలో పెట్టి — పెద్దగా తుమ్మాడు — చీదేశాడు.]

మొద్దబ్బాయ్:— అసలు నేను పోనేపోను — ఊc... ఒళ్ళంతా చితక్కొడితే ... ఎవరుపోతారేం? అహాఁ నేను పోను

పోనంటే పోను - [పసిపిల్లోడిలా - ఏడుపు మొంకించుకుని ... చిందులు వేశాడు] పోనమ్మా! మయ్యావి గానీ ... మామి టేల నిన్ను కొట్టిస్తాను - నను విరిగించావా కొట్టించక పోతే.. నా పేరు ముద్దబ్బాయే కాదు...ఆం—— అమ్మో! రెండో గళాసులో కొచ్చి వద్దానుకుందే : ఇంకా చదువెందుకు? బాగా చదూకుంటే...పిచ్చెక్కిపోద్దని...బుచ్చిబాబు చెప్పాడుగా! అందుకని చదువు మానేస్తానే - అమ్మోకే అనమాక -

అందరూ పెళ్ళిచేసుకుంటన్నారు- నేనూ చేసుకుంటాను ఏం చేసుకుంటాను? మయ్యా నిన్ను చేసుకోని... ఏం చేస్తాన్నాడేం? ఆడే చేస్కుంటాను - ఓ... తెలుసుగా —— పెళ్ళాం వుంటే...భలే మంచిదంట...నిఖ్ఖతో మద్దంట ... పక్కలేసుద్దంట - తిమలపాకు లిచ్చుద్దంట...పాలిచ్చుద్దంట- అందుకని చేస్కుంటానే - పోమ్మా! నాకసలు చదువు రాటమే లేదు - బళ్ళోకెల్లంగానే ... మాస్టారేమో... ముద్దబ్బాయొచ్చాడంటాడు - పిల్లలేమో... ముద్దబ్బాయ్ వచ్చాడు... ముద్దబ్బాయ్ వచ్చాడని...నా చుట్టూ గంతులేస్తారు- నాకేమో.. బోల్డంత సిగ్గేస్తంది - అందుకని...మానుకుంటాను -

మయ్యా సెప్పలేదెట్టా? అంతా చెప్పేశాడు కూడా - రెండో గళాసు అయిపోగానే...నిన్ను చేసుకున్నాడంటగా — పెళ్ళయిన మానెళ్ళకే...నేను పుట్టానంట - ముందు ముందుగా...తొందరపడి పుట్టినందుకేగా... ముద్దబ్బాయ్ అని పేరు పెట్టింది? మయ్యా చెప్పేశాడు—

పోవమ్మా...నియ్యన్నీ అబద్దాలు - నేనూ యిప్పుడు...
రెండో క్లాసులో పడ్డాను - మూడో క్లాసులో పడాలంటే ..
మూడేళ్ళు పట్టుద్దంట - మొన్న కరణంగోరబ్బాయ్ చెప్పాడు
కరణంగోరబ్బాయికి నా యీడేగా ! పెళ్ళికూడా చేసుకు
న్నాడు - ఐదునెల్లయింది - పెళ్ళాం నీళ్ళుకూడా పోసుకుం
దంట - ఆర్నెల్లు - అట్ట నేను కూడా చేసుకుంటే...ఆర్నెల్లు
కడుపుతో వుండేది పెళ్ళాం - అదేనమ్మా నీతో వచ్చినదిక్కు-
తేసినదగ్గుల్నుంచి - బళ్ళోనే వుండమంటావ్ - బళ్ళోకెల్తే
నేనూ...నా స్నేకుగోరమ్మాయి వూరుకోదు - పెద్దమ్మాయ్
లేదూ...గీత...భలేబావుంటది — భలే అంటే...భలేనే -
ఎంతబావుంటదోమరి - బొమ్మలా గుంటది-

రెండు జళ్ళేసుకుంటది - నేలమీద యీలాడేలంగాలు
తొడుక్కుంటది - ఇంత బొట్టు పెట్టుకుంటది- కళ్ళంతా పొడ
రాసుకుంతది- కిళ్ళీయేసుకుంటది జాకెట్టు బిగ్గిగా కుట్టించు
కుంటది - అమ్మో...గుండీలు ఎనక పెట్టించుకుంటదే - ఎంత
బావుంతదో — అవిల్లెప్పుడూ ఎనకే పెట్టించుకుంతదెంటే...
గుండీలు ? చదూకున్న ఆడపిల్లలంతా ... ఎనకే పెట్టించుకుం
తారా ? మరి నువ్వూ చదూకున్నావుగా ! ఎనక పెట్టించుకో
టం లేదేం ? గుండీలు - అమ్మో అమ్మో ... ఈసారి
చొక్కా కుట్టించేటప్పుడు...నాక్కూడా ఎనకే పెట్టించవే
గుండీలు - చదూకుంతన్నానుగందమ్మా...నేనుగూడ - ఏం
దమ్మా నవ్వుతావ్ ? ఇప్పుడు నేను కూడా పెద్దయ్యానుగా-
చూడు...ఎంతయెత్తు - ఎంతలావు - ఎంత బావున్నానో-

అయ్యొస్కీ...మయ్యో అడగలేదా ? మరి నాకెందుకు? అడగనే అడగను — అమ్మతోడు - అడిగితే...నోటిమీదకొట్టు...ఆఁ.

అమ్మాయ్ ... రోజూ నిన్నడుగుదామనుకుంటానే - మరి...మరి...నేను బడికెళ్ళగానే...మాస్టారుగారు మనింటి కొస్తాడెందుకే? ప్రైవేటుకా? అయితే... నువ్వుకూడా చదూకుంటన్నావన్న మాట కదా - అమ్మా ... మంచి తెలివే - ఎంతమంది మాస్టారులదగ్గఱ చదూకున్నా? ఎప్పట్నుంచీ యిదేపనాసేకు? ఓర్నీ...నీదిచాలా పెద్దదే ... చదువు - ప్రైవేటు అంటే... గడేసుకోటం అన్నమాట - గడేసుకుంటే ... చదువు పూరాగా వచ్చుద్దా? అయితే యింకేం...నేనూ బడికిపోయ్య...మాస్టారుగారమ్మాయ్‌ని యింటోకి పిలిచి - గడేస్తాను - డబ్బునొచ్చుద్దే చదువు - అప్పుడు పెళ్ళిచేసుకోవచ్చు — ఏమ్మా! అంతేనా?

భలేభలే...భలే...మా అమ్మ భలే మంచిది. [పసి పిల్లాడిలా...చేతులతో తాళాలువేస్తూ - గంతులువేస్తూ] ఏమ్మా చెబితే? మాస్టారుగారిదగ్గఱ...నువ్వు...ప్రైవేటు చెప్పించుకోటం...మయ్యాకింతమటుకూ తెలవదా? తెలిస్తే యేం? కొడతాడా? మయ్య నిన్ను కొట్టటం... యింతవరకు చూళ్ళేదు నేను - కొట్టలేకనేగా...యింటిపట్టున వుండకుండా తిరుగుతుంది? అమ్మాయ్... మరిసిపోయ్యానే ... మొన్న మధ్య పండగనాడు...కొట్టాడుగందే...ఎప్పుడంటే ... సంక్రా

రాత్రిపండుగనాడు...నువ్వు తలవిండా పూలు పెట్టుకోలా? అప్పుడు - మద్దరేత్రివస్తాను...మంచం క్రిందనుంటే...మెలకు వొచ్చింది - తెలుపు సందులోంచి చూశా...ముత్యం కొడత న్నాడు - నువ్వే పెద్దగా ఏడుస్తేడుతే...మూలుగుతున్నావ్ ఏడవకుండా కొడతాడే చే అయ్యా? నువ్వంటే భలేబుది-

చెప్పన్నే మరి - చెప్పనంటే చెప్పను - ఇయ్యాలొక్క నాటికే...రేపట్నుంచి...బళ్ళోకెళ్ళనూ- పెళ్ళి చేసుకుంటాను అం...[అంటూ బద్ధంగా...రోడ్డుమీద కొంతదూరం నడి చాడు] మద్దున్నభలే తెలుస్తుందే - [ప్రయేటు చెప్పించుకుం తంది - పదివైపలా : ఇయ్యే ... ఏమకొనుక్కుంటాను ... చీకితే...భలే కావుటిది - పిందమ్మా...మాస్టారును రమ్మ నేదా? చే...రమ్మంటాను...[మళ్ళీ నాలుగడుగులు వేశాడు. ఆగాడు] అయినీదక్కేస్తే...అడనేనే జేసేదే? ప్రయేటు చెడి పోద్దా నేనుంటే? అమ్మా...మరి...చమూసరిగా...రాపోతే మాస్టారుగారు విన్నాకొడతారా? ఈ పుమీదా? వీర) మీదా? ఏంచీ...రెంటిమధ్యా కొడతారా? బుగ్గలు పిండు తాడెందుకే పిల్లల్ని? అట్టనే కొట్టగూడదా? పెదాలు కొరుకుతాడు...మాధవసచ్చినాడు— నేనైతేనేగా ... గంట కొట్టేది? (అంటూ బహువుగా అక్కడనుండి...కదిలి కొంత దూరం నడిచాడు - విప్రముడై నిలబడిపోయాడు.]

నమస్కారం మాస్టారూ! రోజూ...శీవంగానే వస్త

న్నానుగా మాస్టారూ? అమ్మాయ్... మాస్టారు కొడత
న్నారే - (పెద్దగా అరిచి...చిందులు వేశాడు - చేతులు కట్టు
కుని) అమ్మ మిమ్మల్ని రమ్మంది మాస్టారూ! నాకు చెప్ప
లేదుగా? మాస్టారూ! మాస్టారూ...(అంటూ... ఒకటి-
తర్వాత... రెండు...మళ్ళీ నాలుగు వ్రేళ్ళు ఎత్తి చూపాడు)
వద్దంటూ లేంది మాస్టారూ! బళ్ళోకి రాటానికి యాళుందను
కొండి-మరి...నాటికీవుండదా? ఓ...అప్ప చెబుతాను కూడా-
"రకితి లేని ఆట...రాత్రి నిద్దర సేటు - భకితి లేని పూజ పత్రి
సేటు- నీతి లేని చదువు...జీతాల చేటురా...ఎలితి సుగుణజాలి
తెలుగు మాలా- మాల కాదురా - బాల...అరే అగమూకరా
ముద్దూ! ఓరి నిన్ను తగలెయ్యా! ఏంటి మాస్టారూ!
విచారమన్నట్టు అంతన్నానుగా? నాకొచ్చు మాస్టారూ...
జోల్లన్ని పాటలు...పాడమంటారా? భలే బాగా పాడుతానని
మమ్మ రోజూ పాడించుకుంటది- అమ్మ మాస్టారూ నేర్పింది!

"ఆ రేను కోయ్... పారేను కున్నాను ... అరే ...
కొత్తుకెళ్ళింది కొండగాలి" [పాటపదులో అన్నాడు.]
ఇంకోటా! చిలకకొట్టుడు కొడితే...పిన్నదానా! పలకవారి
పోతావే...పడుచు బావా!" చూడండి మాస్టారూ! ఏళ్ళంతా
నవ్వుతున్నారు? మంచిపాటా! "ఎత్తమంటావా? నువ్వెత్తు
కుంటావా" ఇది కూడా మమ్మ నేర్పింది మాస్టారూ! సుమతీ
శతకంలో పద్దెమూ! శ్రీరాముకు దయచేసెను...తారోద్భవమాన

సకలజనులు తారాడంగా...పొంది చూస్నారూ ... నవ్వు
తన్నారు - [పెద్దగా అవ్వలిస్తూ చిటికెలు వేశాడు.]

మమ్మ చెప్పింది మాస్నారూ! [పెయ్యేటు చెబుతున్నా
రంతగా మమ్మకి? గడేసుకుంటే ... భలేతొందరగా వచ్చు
ద్దంటగా చదువు? ఇదీ అమ్మ చెప్పింది? తొందరగా
ఒల్లండి మరి - ఆడుకోమంతారా? ఓల్ రైటు... బేషుగ్గా
ఆడుకుంటాం - తొక్కుడుబిళ్ళాట ఆడుకుంటాం - పుల్లాట
ఆడుకుంటాం - ఎంతసేపయినా ఆడుకుంటాం మాస్నారూ!
ఇంటికొస్తే...అమ్మతన్నుద్ది - ఇక్కడే భలేబావుంటది -
[వెళ్తున్న మాష్టారును...నిశితంగా చూస్తూ నిలబడిపోయాడు.:.
వెనక్కి తిరిగేసరికి - పాకెట్లో పెద్దమ్మాయ్ కనపడింది..
ఆత్రంగా...ఆమె వేపు రెండడుగులు వేశాడు.]

మాస్నారు పొయ్యారుగా! రామరి...ఆడుకుందాం -
ఇయ్యాలగూడా...నీకోసం లడ్డు తెచ్చాను. చూడు...ఎంతలా
వుందో! [జేబులో చేయి పెట్టి చూపాడు] అమ్మా...చెయ్యి
పెట్టనిస్తానూ? నవ్వు చెయ్యి పెడితే - పూపి గాడదు - నలిపే
స్తావుగా? ఛీ! పాడు...లాగంతా చెడిపోద్దమ్మాయ్ - తీసి
పెడతానుండు - జేబులో చేయి పెట్టాడు బలవంతంగా] పెద్ద
పెద్ద జేబులు పెట్టమంటే చిన్న చిన్న జేబులు పెట్టాడు
దీవనోడు కొంప్రపట్టి గాదనమ్మాయ్ -

తీసి నీచేతిలో పెడతాను...తర్వాత నోట్లో పెట్టుకో...
యేం?...అదేనమ్మా...నీతో తంట- సరేపట్టు. చెయ్యెత్తి పెట్టు
మొత్తం నువ్వే తీసుకో - అసలు నేను రోజూ లడ్డు తెచ్చేది
నీకు పెట్టటానికేగా? తీసుకోమరి ... బుజ్జమ్మాయి చాలా
మంచిది - కళ్ళు మూసుకుంటాను...నలపకుండా తీసుకో...
యేం...(అంటూ కళ్ళు మూసుకుని నిల్చున్నాడు)దొరికిందా?
దొరికిందా? చేతికి చిక్కిందా? పట్టుకున్నావా? అబ్బా...
చెయ్యితియ్యి - (చిలికలు తిరిగాడు) ఎందమ్మా నలిపేశావ్!
చూడు...జేబు చిరిగిపోయింది - నీ చెయ్యి పెద్దది - నా జేబు
చిన్నది - బలవంతంగా లోపలకు నెడితే...చిరిగిపోయింది.
మమ్మీ కొట్టుద్ది - [చూస్తున్నాడు జేబు]

పెద్దమ్మాయ్! రోజూ ఎనక పెట్టించుకునేదానివిగా
ఎనక పెట్టవన్నావేం మొగనోడు? అదేనమ్మా గుండీలు..
ఛీ! పాడు...ఇదేం బాపుండలా! మోటు...పెద్దమ్మాయ్.
పెద్దమ్మాయ్...జిలబుడత దిగానీ...గీరవ్వా? [వీపు తిప్పాడు]
అబ్బ — నమ్మగావుందమ్మాయ్ ... నువ్వు గీస్తుంటే -
[మామూలుగా యెదురు బొదురుగా నిల్చున్నాడు] చప్పున
తొందరగా రావాలంటే... ఏం చెయ్యాలి పెద్దమ్మాయ్?
నీకూ తెలవదూ? తెలుసులే...బడాయి — అంతా అబద్ధ -
మమ్మీ చెప్పిందిగా? సరి...సరి...ఇటురా...మరే... ఛీపో

సిగ్గేస్తుంది. ఇంటో కెళ్ళి ... కడేసుకుంటే ... గబగబా వచ్చే సుద్దంటగా... ఆఁ... చెప్పేశాను... చెప్పేశాను ... (అంటూ ఎగిరాడు బాసేపు]

నాకు చెపితే ఏవమ్మా? మాస్సారుకు చెబుతావా? [ఇకిలించాడు... ఎవరికీ వినిపించకుండా] మాస్సారు కూడా.. కడేసి... [పేయేటు చెబుతున్నాడుగా? ఎవ్వరికేటి పెద్దమ్మాయ్? మమ్మాకే... (ఆ మొహరగబడి నవ్వింది బాబోలు — దిగాలుపోయి.. దిక్కులు చూస్తున్నాడు] ఏందమ్మా నవ్వుతున్నావే! ఛీపో.. నీకేదీ చెప్పకూడదు - (వెళ్ళబోయాడు... మళ్ళీ [illegible]న తిరిగాడు] లేకపోతే ఏమిటమ్మా! ఎగతాళి చేస్తున్నావు? మాస్సారు... [పేయేటుకి చెప్తలన్నాడు కూడా... కడేసుకుని నేనుకునేది... చక్కు కాదూ? అబ్బా... మాలావు తెలిసి నట్టు - మాస్సారు... పత్తికోజూ ... మాయింటికొస్తాడు... తలుపు మూస్తాడు... మళ్ళు... లోనికి పిలుస్తాడు... కడేసుకుని ... మొదలుపెడతారు... [పెయేటు- అయిపోగానే... తలుపు తెరుస్తారు- ఏంటమ్మా అంతసిగ్గు? అట్టా చూస్తే... వళ్ళుకంపరం పుట్టుద్ది - ఆఁ దిక్కులగిలి పెట్టినట్టవుంటది పెద్దమ్మాయ్ - ఎందుకని? ఛీ! పో... పాడుపిల్ల - ఆమాటలంటే నాకు... భలేసిగ్గు —

అబ్బ... ఎన్నిసార్లు చెప్పాలేం? అర్థమేకాదు. ముద్దు-మరే... "అమ్మా అమ్మా! తొందరగా పెళ్ళిచేసుకోవా

లంటే...ఏంజెయ్యాల్రో అన్నా - తొందరగా చదూకోరా బుజ్జీ - అంది తొందరగా చదూకోవాలంటే...ఏంజేయ్యాల్ అన్నా - గడేసుకుని చదూకోరా మొహూ అంది - "గడేసుకోని చదూకుంటంటే... ఒక్కోటి ఎక్కిపోతావుండాను... నన్ను చూసైనా నేర్సుకోరా చిన్నినాన్నా" అంది పెద్దమ్మాయ్...అందుకని...మనంకూడా...లోపలకెళ్ళి...గడేసుకుందామా? మాస్సారు తంతారా? మమ్మీ మమ్మను తంతం లేదుగామ్మా? నీదంతా బూటకం ఎంతబాగా చదూకుంతన్నారో లోపల - మాపిటిలదాకా బేటికి రారు - పేరియేటు చెప్పటం...నీకు తెలవనే తెలవదు...రేపు వచ్చింది వంకాయల మాస్సారుగోరి...చిన్నమ్మాయి గాడి కెల్లావమ్మా భలేబాగ చెప్పద్దంట -

ఏంటి పెద్దమ్మాయ్? అది చదూ కాదూ? మరేంటి? సరసమా? ఇదేంటమ్మా - కొత్తమాట - సరసం ... అని నువ్వంతంటే...నాకు సలిసలిగా వుందమ్మాయ్- ఓ కుబ్బో. నీకు శానా ఇవ్యాగాలు తెలుసే-సలికాచుకోటనా? మంటేసుకుంటారా? మరి సెట్లా కాచుకుంటారు? గుండెల్లో మంటలు మండుతాయ్ - అందుకని...ఒకర్ని ఒకరు కప్పుకుంటారా? భలేబావుందే- మరేమరే...పెద్దమ్మాయ్...ఇంకోడ్డు తెచ్చి పెడతానాస్...మనమూ కప్పుకుందామా? కప్పుకోటం అంటే. పేమించుకోటమా! [వింతగా...విశాలంగా నవ్వాడు...

మెడమీద చేతులు బెట్టుకుని... ఆమెమీద ఎగబడినట్లు ముందుకు పోయాడు - కాళ్ళు మూసేసుకున్నాడు... దాదాపు మెలికలు తిరిగాడు]

పెద్దమ్మాయ్... ప్రేమించుకోటం. అంటే... నాకూ చెప్పవూ? తెలీదుగా! అసలు నేనింతవరకు ... ఎవర్నీ ప్రేమించలేదుగా ... అమ్మతోడు... నాకు తెలిసివుంటే ... నను మనిస్నీ ప్రేమించి పడేసేవాణ్ని గద - ఓలమ్మా:. కాని కతుందే ... ఒక్కర్నికరు.. యిడిచేసకోటమా! భలే గా వుంటది పెద్దమ్మాయ్-నాకన్నా ... నీకు బోల్డన్ని ప్రివలు తెలుసే - ఎందుకు తెలవదేం? ప్రేవించుకోటం తెలుసా? కక్కుర్తోటం తెలుసా? సలికాచుకోటం తెలుసా? ఇదిచేసు కోటం తెలుసా? అన్నీ తెలుసు - ఒక్కటన్నా నాకు తెలవదు పెద్దమ్మాయీ... మొద్దబ్బాయిని__

పెద్దమ్మాయి పెద్దమ్మాయి! మొమ్మాయి ఎట్టోవుందా? అబ్బ!... చబితే ఏమన్నా? నేనేం చేస్తాను? కష్టకం గా..ంటే ... నవ్వొద్దనకో లేదుగా? మొమ్మయాద చెప్పిందో చెప్పవూ? అప్పుడప్పుడు.. వూరికెళ్లిందిగా... నాకు మతిమరుపు — ఏదీ గ్యాపకం వుండదు — మట్టిబుర్ర- మమ్మ లేచిపోయ్యిందంటగా? మయ్యాలేపు కెళ్లాడా?

మరి ... నువ్వు నన్ను లేపుకుపోతే ... ఎంత బావుంటదో - (నాలుక కొరుక్కొని చెంపలు వేసుకున్నాడు.) అబ్బ !... తప్పేందమ్మా ? తప్పయితే మయ్యామెమ్మను తీసుకెళతా రేంటి ? అదే పెద్దమ్మాయి - మాస్సారుగోరు మమ్మికి - మయ్యామెమ్మకూ - నేను ... నీకు .. అతుక్కుపోతే .... ప్రయేటుగా పెద్దమ్మాయి !

లేచిపోటం తప్పెలాగాదు - నాకు తెలవదాయేంటి ? ఓల్ రైటుగా తెలుసు - మా పెద్దమ్మ కొడుకు లేడూ... ఎంత బావుంటాడో ... మా మేనత్త కూతురు లేదూ ... మేనక ... దాన్ని ... లేపుకుపోయ్యాడుగా ? వాళ్ళింకా బాగా చదూకున్న వాళ్ళా ? ఎవురన్నారమ్మా ? ఏం కాదు ... మా వోడికి మూడు - ఆ పిల్లకి రెండే గళాసులు - నాకూ బాగా తెలుసు - మూడో గళాసులో పడాలంటే ..
ముదిరిపోతానని... బుజ్జిగాడు చెప్పాడుగా ? నియ్యా రెండూ నాయి మూడూ.. ఐదవటం లేదేట్లా ? సరిగ్గా సరిపోతాయి గూడా — రామ్మా ! కప్పుకుందాం (అంటూ ఆత్రంగా ఆమెను కప్పుకునే ప్రయత్నం చేశాడు - ఆమె తప్పుకుంది .. అక్కడే గుంజేదో వుంటే ,.. దాన్ని కళ్ళు మూసుకుని ... వాటేసుకున్నాడు - కిలకిలా ఆమె నవ్వుతుంటే ... కళ్ళు తెరిచి ... అప్పటికి గ్రహించాడు పరిస్థితి)

పెద్దమ్మాయి .. గుంజ ఎంత బావుందో — కళ్ళె
కున్నానుగా ? పోమ్మా ! నువ్వు చిక్కటంలేదు ... నేను
యింటికి పొయ్యి ... పార్వతిని పిలిచి ఆడుకుంటాను. రోజూ
ఆడుకోటం లేదిట్టా ... పార్వతయితే... రేత్రిరి మా
యింట్లోనే పడుకుంటది - వాళ్ళింట్లో మంచం ఖాళీ లేదని..
మా యింట్లోనే పడుకుంటంది - కానాళ్ళ నుంచి పెద్దమ్మాయి
— ఒసెయి పార్వతి ! కింద పడుకోమాక ... నడుములు నొప్పి
పుడతాయి - మొద్దబ్బాయి ఒక్కడే పడుకుంటన్నాడు -
వాడి దగ్గరే పడుకో" అని మమ్మ చెప్పింది - అందుకని ..
చిన్న మంచమ్మీద - పార్వతి ... నేనూ - పడుకుంటున్నాం
— అబ్బో .. నియ్యంతే వుంటది పెద్దమ్మాయి- నేనేవో..
ఆటు తిరిగి పడుకుంటాను .. పార్వతేవో ... ఇటు తిరిగి పడు
కుంటది - అబ్బ ... కాదమ్మా... నేనవో ... ఇటు —
పార్వతేవో ఆటు (చేతులతో అభినయించాయిడు - కుదర
లేదు... చెప్పవలసింది),

కుదరటంలేదు పెద్దమ్మాయి ! ఇటూ - అటూ...
కాదు కాదు... ఆటూ-ఇటూ — ఇట్టా కాదు పెద్దమ్మాయి
నువ్వు యిటు తిరుగు — నేను ఆటు తిరుగుతా - అప్పుడు

కుదురుద్ది - (అంటూ ఎదురుగా వెళ్ళి ... కడుపు ఆనించాను ఆమెకు) ఆఁ కుదిరింది - కుదిరింది. పెద్దమ్మాయి ... యిట్టనే — కరుసుకోని పడుకుంటాం - భలే బావుంటాది — కవ్వాకోటం అంటే - యిదేనా? ఇట్టా సెప్పు — పార్వతికి యెనక పెట్టించుకునే అలవాటు లేదుగామ్మా గుండీలు! అందుకని ... నువ్వంటే ... ఎంతయినా — మాపిటేల రమ్మంటావా? ఎందుకూ? సెలిగాచుకోటానికా? ఓ . ఎగిరి గంతేసి వచ్చేస్తాను ఆఁ - మరి మా స్వారుగోరో — వూరికి పోతారా? ఎప్పుడొస్తారూ? అట్టయితే ... నువ్వొక్కదానివేగా యింటో? భలే భలే నీకు భయ్యాం అం... మాస్వారు నన్నే వుంచుతాడు - ఏమ్మా నన్నుంచుకుంటే?

మరే.. పెద్దమ్మాయి! మునుపు మాస్వారు తిరుపతి ఎల్లినే- అప్పుడు చేసుకోలా! అది చేసుకుందామా? అదంటే. యిదమ్మా! అంతా తెలవనట్టు? ఇది అదేనా ఇవి అదేనా? [ఏమిటో తెలిసినట్టు...వింతగా — విచిత్రంగా నవ్వాను] మాస్వారుగోరు వూరికి పోతున్నాడుగా! పెద్దాళ్ళమయితే... అదేచేసుకోకూడా — యేంటి సిదంతాయిది - నన్నుచూస్తే సిగ్గేస్తందా? నాకూ...సిగ్గేసింది -

పార్వతిగూడా... యిట్టనే అంది పెద్దమ్మాయ్...నన్ను చూడంగానే...సిగ్గుముంచుకొస్తోందంట — నీకూ అంతేనా మరి? అయితే యింకేం? భలేఛాన్సు కుదిరింది...ఈదెబ్బతో పెళ్ళికాయిపోతదిగూడ - ఇంటికెళ్ళి...నూనెబాగా రాసుకొని.. మాపిటేల వచ్చేస్తాను - అప్పుడు చేసుకుందాం - మరిపో రయ్యేస్తా - ఈ పలక - బలపం...మూలపడేసి... మళ్ళీ పం చెలేదూ...మడతబెట్టి...లుంగీ కట్టుకొనివస్తా ,అబ్బహో మ్మా ఈలావు బిర్రుగావుంటేను - వస్తాను - [అంటూ...పలక - బలపం...చేతికితీసుకుని...కొంతదూరంనడిచాడు... అక్కడ ఆగిపోయాడు...బలపం విసిరి...తలుపుకేసి కొట్టాడు...పలక గూడా...విసిరేశాడు] అమ్మాయ్! ఓసమ్మా! తలుపుతియ్యి ఆకలేస్తుంది- పలకా! పగిలిపోయింది-(స్థాయిపెంచి అన్నాడు) ఓసినీయమ్మ...మళ్ళీ తలుపేసుకున్నావేందే ... పెయ్యేటు కాలేదా? తలుపుతియ్యే...ఆకలేస్తుంది -

అబ్బ...ఇంకెంతసేపమ్మా! పొద్దుట్నుంచి ఏంజేస్తున్నారు? పనికాబోటానికి? పనిలో వుంటే... తలుపుతియ్యగూడదాయేంటి? కడుపుమండిపోతుంటేను - నాకూ పని వుందమ్మా! మాస్నారుగోరి యింటికాడ...దబ్బున రమ్మని చెప్పింది...పెద్దమ్మాయ్...పెయ్యేటు చెప్పుద్దంట - నీకు

మాస్టారుగారు చెప్పేటంతవాడేంటి? అదేచెప్పద్దంట - ఇయ్యాల్టి మొదలు - ఇంకా పెట్టలేదే - పాపిటేల మొదలు పెడతా — బేటికి వాడేంటి యెంతసేపున్నా - (అంటూ తలుపు సందుల్లోంచి తొంగిచూశాడు]

అబ్బో... మాస్టారుగారు యింకా యీడేవున్నాడే - ప్రియేటు చెప్పించుకునేది... మంచబ్బాయా? మరి ... పెద్దమ్మాయి చెప్పదేం? ధరేట్లావుందే - సరిగ్గావుంటే... చెప్పకున్నారా? ఓ సేయ్ అమ్మా! నీకూడా సరేనా? మాస్టారుగారి అమ్మాయ్ కూడా సరేనంట-నమ్మరమ్మంది మాటలు- నమస్కారం మాస్టారూ! పాపం... చెమటపట్టిందే! పంచం పెరట్లో వేసుకుంటే - చల్లగా వేసుద్ది మాస్టారూ! మమ్మల్నేం తెలవదు -

మాస్టారూ! ఇయ్యాలబాను వ్రాసికెళ్ళారంటగా! పెద్దమ్మాయ్ చెప్పింది - రమ్మంది మాస్టారూ! ప్రయేటు కూడా చెబుతానంది - మారు మమ్మల్కి చెప్పండలా! అట్టా చెబుతానని... ఒట్టేసుకుంది - చిన్నమ్మాయ్... తొందరగా

ఎల్లుండి మాస్నారూ వూరికి - పలకాబలపం వద్దంటగా ... కొనియేటుకి - అందుకని పగలగొట్టేశాను -

మరి... మమ్మాకి పలకేది ? ఎప్పుడో పగిలిపోయిందా ! చిన్న పెద్దమ్మాయి పలకకూడా పగిలిపోయిందిమాస్నారూ! ఏంటిమాస్నారూ ! మమ్మను కూడా తీసుకుపోతారా మరి నేనో - పెద్దమ్మాయికాడేనా సరేలే... నాలుగు రోజుల దాకా రామోకండి - వస్తే నామీద ఒట్టే - ఏదీ... చేతిలో చెయ్యెయ్యండి- అమ్మోయ్ ! మాస్నారు భలే మంచివారే! నిన్నుకూడా లేవుకుపోతన్నారు -

అమ్మోయ్ ! నువ్వొచ్చేసరికి... పెద్దమ్మాయిూ నేనూ అది చేసుకుంటామే- ఇద్దరు వీరిద్దరూ చేసుకోలా... ఆ- ఏంటూ స్నారూ ఆ... కలూపారు... తలూపారు... మప్పుట్ట సువ్వనాతిముండ - చూడండి మాస్నారూ ... అప్పుకొట్ట బోతంది- అమ్మోయ్... సుయ్యరాగానే చెబుతాగా! మరి... లేపోతే... తూకి చెయ్యెత్తితే... చెప్పనాయేంటి ఏం పో... పార్వతి బావుండదు ... పెద్దమ్మాయైతే బావుంటది - అమ్మోయ్! బన్నుదాకా నేనూవస్తానే- సంచి మోసుకొస్తాగా మాస్నారు మోస్తారె సంచులు. అర్ధయాపాయిస్తే ...

రాసి ... నట్టి టోపతీసి... కొట్టిస్తాను - నటుడు

దాకా కొట్టిస్తాను - పుత్రవున్నదికే ... పళ్ళ

కొట్టావం మ్రా! నెత్తురు... అమ్మాయ్... నెత్తు

పగిలింది- నెత్తురు... నెత్తురు... నెత్తురు... [అని ప

ఎవరో కొడితే... పడిపోతున్నట్లు... తెరలు తెరలుగా

కళ్ళు చేత్తో నులుముకుంటూ... రోడ్డుమీదపడిపో

విషాదసంగీతం వినిపిస్తుండగా - తెర మున్నితంగా

నాలుగుజీడీలూ - ఒకలడ్డు - కొనుక్కుంటాను. పెద్దమ్మాయికి లడ్డుపెట్టాలమ్మా! పెట్టకపోతే వూరుకోదు ... కొనుక్కుంటానే - ఓ...మమ్మథ లేది - మమ్మథ లేది - [పసివాడిలా గంతులు వేశాడు] ఒరేయ్ బుజ్జీ! మమ్మలేచిపోతుంది. మాస్టారు గోంతో వూరికి...లేచిపోతుందిరా - మనకి బడే వుండదు...శలవుల్ - ఏం మాస్టారూ! శలవుకదూ

ఇకనుంచి మనం ఆడుకోవచ్చు ... పాడుకోవచ్చు - తిన్నంగా తిరగొచ్చు - మళ్ళీ యిప్పుడు రారు ... మాస్టారు గోరు - వచ్చేదాకా ... పెద్దమ్మాయికి లడ్డుపెట్టేదీనేనే - తోడువుండేదినేనే- ఇద్దరం ఒక్క మంచంమీదే పడుకుంటాం గూడ...మాస్టార్ని అడుగు - ఏంమాస్టారూ! పిరా అమ్మాయీ నేనూ...ఒక్కచు చామిర్యాదేగా చమాకునేది!

అమ్మాయ్! మాస్టారు పోతున్నారే- నేనేవన్నాను? ఏరాబుజ్జీ! ఏమన్నాను చెప్పు - నేనేమీ అన్లేదే అమ్మా.. నీతోడు - ఆయనే ముఖంముడుచుకుని ఎల్లాడు - అబ్బా ... అమ్మాయ్...కొట్టమాకే...అమ్మాయ్... కొట్టమాకే ... అమ్మాయ్...నీకుదణ్ణం పెడతానే - మాస్టార్ను నేనేమీ అన్లేదమ్మా! కొట్టమాకే...చెంపపగిలిపోయింది - మమ్మాని